
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
15-11-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 284 పేజీలు: 10+4 వెల: 6.50



**SHOWROOMS: ANDHRA PRADESH:** RENAULT **RAJAHMUNDRY** Ph: 8860294871. RENAULT **BHIMAVARAM** Ph: 8448389650.



శుక్రవారం విశాఖలో సిఎం చంద్రబాబుతో భేటీ అయిన రిలయెన్స్ ప్రతినిధి

# ఎపిలో భారీ పెట్టుబడులకు రిలయెన్స్ గ్రీన్ సిగ్నల్

## సిఎం చంద్రబాబుతో భేటీలో కీలక నిర్ణయం

విశాఖపట్నం, నవంబరు 14 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో భారీ పెట్టుబడులు పెట్టేందుకు రిలయెన్స్ ఇండస్ట్రీస్ ముందుకొచ్చింది. విశాఖ నగరంలో సిఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో రిలయెన్స్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం రాష్ట్రంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) డేటా సెంటర్, సోలార్ పవర్ ప్లాంట్, గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. రిలయెన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ సౌతిండియా మెంటార్ మాధవరావు ముఖ్యమంత్రితో భేటీ అయి రాష్ట్రంలో పెట్టుబడులపై కీలక అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా 1 గిగావాట్ సామర్థ్యంతో ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన జిపియులు, టిపియులు, ఎఐ ప్రాసెసర్‌లతో కూడిన ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్న రిలయెన్స్ ఏఐ డేటా సెంటర్‌కు అనుబంధంగా ఏపీలో ఈ సెంటర్ పనిచేస్తుంది. ఈ రెండు కేంద్రాలతో ఆసియాలోనే అత్యంత బలమైన ఏఐ నెట్‌వర్క్‌లలో ఒకటిగా రిలయెన్స్ అవతరించనుంది. ఈ ఏఐ డేటా సెంటర్ విద్యుత్ అవసరాల కోసం ప్రత్యేకంగా 6 గిగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును కూడా రిలయెన్స్ నిర్మించనుంది. దీంతో పాటు కర్నూలులో 170 ఎకరాల్లో ప్రపంచ స్థాయి ఆటోమేటెడ్ సౌకర్యాలతో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ భారీ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. రాష్ట్రంపై నమ్మకంతో భారీ పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన రిలయెన్స్ అధినేత ముఖేశ్ అంబానీకి ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# ఎపిలో పెట్టుబడులకు ఇదే తరుణం

>> ఉన్నప్పుడు చంద్రబాబు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఎపిని అభివృద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులను ఒప్పిస్తున్నారు. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను. దేశం, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయి. జీఎస్టీ సంస్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి దేశాభివృద్ధి దోహదం చేస్తున్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకనామీ ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏపీలో ఉన్నాయి. వచ్చే రెండు మూడేళ్లలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుంది. అలాగే అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టంగానూ భారత్ ఎదుగుతుంది. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తాం. ప్రతీ దేశంతోనూ భారత్ మైత్రినే కోరుకుంటుంది. అంతా కలిసి ఎదుగుదాం అనే భావన భారతదేశానిది. ఇతరులకు నష్టం కలిగించటం కాదు, ప్రయోజనం కల్పించటం ద్వారా అభివృద్ధి సాధించాలనేది భారత్ నినాదం అని ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ అన్నారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తూ 30వ సిఐఐ భాగస్వామ్య సదస్సుకు 8వ సారి ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యం ఇస్తోంది. ఫ్యూచర్ రెడీ ఇన్నోవేషన్ రాష్ట్రంగా ఏపీని ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్చిదిద్దుతున్నారు. ఈ సదస్సు ద్వారా ప్రతీ ఆలోచనా, ప్రతీ పెట్టుబడి భవిష్యత్ తరాలకు సంపదగా మారాలని కోరుతున్నా అని ఏపీ గవర్నర్ అన్నారు. కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ఈ ప్రారంభోత్సవ సదస్సులో పాల్గొన్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ ఏపీ అభివృద్ధి గురించి మాత్రమే కాదు యావత్ భారత దేశం అభివృద్ధి గురించి సీఎం చంద్రబాబు ఆలోచిస్తారు. విజనరీ సీఎం చంద్రబాబు ఉన్న ఏపీలో పుట్టిన ప్రతీ బిడ్డా అదృష్టవంతుడే... వారి భవిష్యత్ అంతా ఉజ్వలమైందే. గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖ నిలుస్తోంది. 2047 స్వర్ణాంధ్ర విజన్‌తో ఏపీ సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం అవుతుంది. 2047 నాటికి సుసంపన్నమైన దేశంగా భారత్ అవతరిస్తుంది. 30 బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులతో సెమీ కండక్టర్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నాం. 104 శాటిలైట్లను ఒకేసారి అంతరిక్షంలోకి పంపిన దేశంగా సాంకేతికతను ప్రజలకు దగ్గర చేస్తున్నాం. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ఆ దిశగా పనిచేస్తున్నాం. ఇంజినీరింగ్ నైపుణ్యాలు ఉన్న భారత యువత ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తున్నారు. కోవిడ్ సమయంలో 110 దేశాలకు వ్యాక్సిన్ సరఫరా చేసి భారతీయ భావన వసుధైక కుటుంబం అనే విషయాన్ని నిరూపించాం. అత్యంత పారదర్శకమైన విధానంలో వాణిజ్యం ఉండాలని మేం కోరుకుంటున్నాం. బీహార్ ఎన్నికల ఫలితాలు కూడా వచ్చాయి. ప్రధాని మోదీపై ప్రజలు విశ్వాసం ఉంచారు అనడానికి ఈ ఫలితాలే నిదర్శనం. ప్రధాని మోదీపై నమ్మకం ఉంచి, ఎన్డీఏకు పట్టం కడుతున్న బీహార్ ప్రజలకు ధన్యవాదాలు తెలియచేస్తున్నా అని కేంద్ర మంత్రి పీయూష్ అన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ వంటి వారు ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు వంటి విజనరీ లీడర్ల నేతృత్వంలో భారత దేశం, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తున్నాయని అన్నారు. గత కొన్ని నెలలుగా ఎపిలో కీలకమైన మౌలిక సదుపాయాల కల్పన వేగంగా జరుగుతోందని వివరించారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణం అవుతున్నాయని ప్రస్తుతం 7 ఆపరేషన్ ఎయిర్ పోర్టులు ఉంటే కొత్తగా మరో 7 ఎయిర్ పోర్టులు నిర్మాణం చేస్తామని, ఏరోస్పేస్, ఎయిర్ క్రాఫ్ట్ తయారీని కూడా ఎపికి తీసుకువస్తామని రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఇక మరో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటుతో పాటు అతిపెద్ద మార్కెట్‌కు పారిశ్రామికవేత్తలను, కంపెనీలను చేరువ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని చెప్పారు. వివిధ రంగాల్లోని పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ నమ్మకమైన భాగస్వామిగా ఉంటుందన్నారు. అగ్రికల్చర్ నుంచి ఏరో స్పేస్ వరకూ వివిధ రంగాల్లో పెట్టుబడులు, యూనిట్లు ఎపికి వస్తున్నాయని పెమ్మసాని చెప్పారు.

# పరిశ్రమలకు వేగంగా అనుమతులు

>> నగరం. భారత్‌లో పెట్టుబడులకు గేట్ వేగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారధ్యంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించటంలో భారత్ ఇప్పుడు అగ్రగామిగా ఉంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో ఏపీలో పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నాం. రియల్ టైమ్‌లో అనుమతులు ఇవ్వటంతో పాటు వేగంగా పరిశ్రమలు నిర్మించేలా చూస్తున్నాం. పది సూత్రాల ఆధారంగా పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పిస్తున్నాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు. కేవలం 17 నెలల కాలంలో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. 20 లక్ష ఉద్యోగాలు కూడా దక్కుతాయి. ప్రస్తుతం 0.5 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు 50 లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా ఏపీపనిచేస్తుంది. వచ్చే పదేళ్లలో 1 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షిస్తామనే విశ్వాసం మాకుంది. ప్రధాని మోదీపై ప్రజలు పూర్తిస్థాయిలో నమ్మకం ఉంచారు. బీహార్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారు. అందుకే ఎన్డీఏకు మళ్లీ అవకాశం ఇచ్చారు అని ముఖ్యమంత్రి అన్నారు.

# రాష్ట్ర ఆతిథ్యం గర్వకారణం

>>వేస్తుందో, ప్రభుత్వాలు కూడా అంతే వేగంతో స్పందించాలని వారు కోరుకుంటున్నారు. భూమి కేటాయింపులు దగ్గరనుంచి అనుమతులు, ఆమోదాలు, ప్రోత్సహకాలు ఇవన్నీ ప్రాజెక్ట్ ప్రారంభమయ్యేలోగా మంజూరు చేయాలి. మూడో కారణం.. ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. గౌరవనీయులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, గౌరవనీయ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో వ్యాపారాన్ని విజయవంతం చేయడంతో పాటు అవసరమైన సంస్కరణలు, విధాన మార్పులను తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిదుతామని ఈ సందర్భంగా మంత్రి అన్నారు.

# విశాఖలో 21న శాసనసభ కమిటీ సమావేశం

**విజయవాడ, నవంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** సమగ్ర భూసర్వే తదితరంశాలపై వచ్చిన పిటిషన్లపై శాసనసభ కమిటీ సమావేశం ఈ నెల 21వ తేదీ శుక్రవారం ఉదయం 11.00 గంటలకు విశాఖ పట్నంలో నిర్వహించబడుతుందని శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ఈ సమావేశంలో చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ కమిటీకి సమర్పించిన సమగ్ర భూసర్వే పిటిషన్‌పై చర్చ జరుగనుందని ఆయన తెలిపారు. సమగ్ర భూసర్వే గతంలో పలు అక్రమాలు చోటు చేసుకున్నట్లు గత నెలల్లో జరిగిన శాసనసభా సమావేశంలోను ఆరోపించారు. ఆయా అంశాలపై ఫిర్యాదులను శాసనసభా కమిటీకి పిటిషన్ రూపంలో అందించాలని ఏపీ శాసనసభా స్పీకరు అయ్యన్న పాత్రుడు ఆదేశించారు. ఈ దశలో చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్ మోహన్ పిటిషన్ దాఖలు చేసారు. దీంతో పాటు భూసర్వే అంశాలపై శాసనసభా కమిటీ చర్చ జరుపుతుంది. పలు ఇతరంశాలపైన విచారణ నిర్వహిస్తుంది.

**17న హౌస్ కమిటీ సమావేశం:** ఆప్కాబ్, డీసీసీబీ, పీఏసీఎస్ లో 2019-2024 మధ్య చోటు చేసుకున్నట్టుగా ఆరోపించబడుతున్న అవినీతి, అక్రమాలపై దర్యాప్తు చేయడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక హౌస్ కమిటీ సమావేశం ఈ నెల 17 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటలకు వెలగపూడి అసెంబ్లీ భవనాల కమిటీ హాల్-1 లో నిర్వహించబడుతుందని శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర ఒక ప్రకటనలో తెలిపారు.

# కీలక అధికారి అనుమానాస్పద మృతి

>> లకు వివరించారు. పెద్దఎత్తున పోలీ సులు మొహరించి జాగిలాలు, క్లూస్ టీమ్‌లతో సంఘటనా స్థలాన్ని జల్లెడపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించిన పరకామణి చోరీ కేసులో మృతుడు సతీష్ కీలక అధికారి కావడంతో పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి క్షుణ్ణంగా పరిశీలించారు. సతీష్ మృతదేహం కింద పడిన చోట నుంచి 200అడుగుల దూరంలో పడిపోవడం, ప్రయాణీకులు ఎవరూ చైను లాగి రైలు ఆపకపోవడం పట్ల కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రధాన కేసులో కీలక అధికారిగా ఉండటంతో సతీష్‌కుమార్ మృతి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించింది. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిదర్యాప్తుచేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

**ప్రయాణం..మరణం మధ్యలో ఏమి జరిగిందోనని విచారిస్తున్నాం: శ్రీనివాసులు ఆచారి, రైల్వే డీఎస్పీ, గుంతకల్లు:** తిరుపతిలో నేడు జరగనున్న సీఐడీ విచారణకు హాజరవడానికి గుంతకల్లులో టికెట్ తీసుకొని రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేసిన సతీష్‌కుమార్ మధ్యలో మరణించడం వెనుక ఏమి జరిగిందోననే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం. పలువిషయాలు విచారణలోనే ఉన్నాయి. పూర్తి విచారణ తర్వాత అన్ని విషయాలు నిర్ధారించుకొని వెల్లడిస్తాం. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తాం. దర్యాప్తు కొనసాగుతున్నందున కూలంకుషంగా విచారించిన తర్వాతనే పూర్తి వివరాలు వెల్లడిస్తాం.

**ఉద్దేశపూర్వకంగా చేసిన హత్యగానే భావిస్తున్నాం: హరి, ఎస్సై సోదరుడు, ప్యాపిలి:**
ఇలాంటి దారుణమైన పరిస్థితి మా సోదరునికి ఎదురవుతుందని ఊహించలేదు. ఇలాంటి పరిస్థితి నిజాయితీగా పనిచేసే ఏ అధికారికి కూడా రాకూడదు. మా ఏ అధికారి సమాచారం ఇవ్వలేదు. మీడియా ద్వారానే తెలుసుకుని ఇక్కడికి వచ్చాం. ఇది ఉద్దేవపూర్వకంగా చేసిన హత్యగానే మేము భావిస్తున్నాం. ఎవరికి ఎలాంటి హాని చేయని, చాలా వరకు సర్దుబాటు మనస్తత్వం ఉన్న వ్యక్తి మా సోదరుడు. పరకామణి చోరీ కేసుకు సంబంధించి అప్పట్లో అధికారులు ఒత్తిడి తెచ్చి లోక్‌అదాలత్‌లో రాజీచేయించి మా సోదరున్ని బలి తీసుకున్నారు. ఆ తర్వాత ఏ అధికారి కూడా మా సోదరుని పరిస్థితిని పట్టించుకోలేదు. పూర్తి విచారణ చేపట్టి మా సోదరునికి న్యాయం చేయాలి. మా సోదరుడు ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదు. పోలీసులకే రక్షణ కరవైతే ఎలా..?

# సిఐ సతీశ్‌కుమార్ మృతి వెనుక కుట్ర?

**తిరుపతి,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి భక్తులు మొక్కుబడులుగా సమర్పించుకున్న కోట్ల రూపాయలు విలువైన విదేశీకరెన్సీని తిరుమల పరకామణి నుండి చోరీ చేసిన కేసు విచారణ వేగంగా జరుగుతున్న సమయంలో ఫిర్యాదిదారుడు ,మాజీ ఏవిఎస్ఒ వై.సతీశ్‌కుమార్ మృతి వెనుక అన్నీ అనుమానాలే వ్యక్తమవుతున్నాయి. కీలక వ్యక్తిగా వున్న పోలీస్ అధికారి అనుమానాస్పదంగా అనంతపురంజిల్లా తాడిపత్రి సమీపంలోని కోమలి రైల్వేట్రాక్ పక్కన విగతజీవిగా మారడం టిటిడిలో కలకలం రేపుతోంది. సతీశ్‌కుమార్ మృతి పెద్దలపాపపు ఆటలో ఓ ఘట్టంగా అభివర్ణిస్తున్నారు. ఏఆర్ పోలీసువిభాగానికి చెందిన ఆయన ప్రస్తుతం గుత్తి ప్రభుత్వ రైల్వేపోలీస్‌శాఖలో (జిఆర్‌పి)సిఐగా విధులు నిర్వహిస్తున్నారు. పరకామణి చోరీ కేసును హైకోర్టు ఆదేశాల మేరకు సిఐడి బృందం తిరుపతిలో విచారణ సాగిస్తోంది. తొలివిడతగా ఈనెల 6వతేదీ సతీశ్‌కుమార్ విచారణకు హాజరై చోరీ కేసుకు సంబంధించి, తదనంతరం లోక్‌అదాలత్‌లో రాజీకుదుర్చుకున్న పరిణామాలు వరకు విషయాలు వెల్లడించారు. దర్యాప్తు కీలకదశలో భాగంగా శుక్రవారం విచారణకు గుత్తినుండి రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైల్లో ప్రయాణిస్తుండగా ఆయన అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ ఘటనపై ఇప్పటికే ఆయన కుటుంబసభ్యులు, బంధువులు కూడా హత్యచేశారనే ఆరోపణలు అనంతపురం జిల్లా పోలీసుఅధికారులకు వెల్లడించారు. దీనివెనుక కుట్ర ఉందనేది తెలిపారు. ఈ నేపథ్యంలో సతీశ్‌కుమార్ మృతితో పరకామణి చోరీ కేసు ఏ మలుపుతిరుగుతుందోననేది టిటిడిలో మరింత ఉత్కంఠరేపుతోంది.

**కీలక ఫిర్యాదిదారుడు మృతి వెనుక కుట్రేనా!?:** తిరుమల పరకామణిలో 2023 ఏప్రిల్‌లో రవికుమార్ అమెరికన్ డాలర్లను 920చోరీ చేశాడు. ఆ సమయంలో పరకామణి భవనంలో విధుల్లో ఉన్న విజిలెన్స్ విభాగం ఏవిఎస్ఒ వై.సతీశ్‌కుమార్ సిసికెమెరా పుటేజీ ఆధారంగా అక్కడికక్కడే పట్టుకుని తిరుమల వన్‌టౌన్ పోలీసులకు అప్పగించాడు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి 41ఎ నోటీసులతో వదలిపెట్టారు. ఈ కేసు ఆ తరువాత న్యాయస్థానం వరకు చేరింది. రెండునెలలకు అనూహ్యంగా లోక్‌అదాలత్‌లో ఈ కేసును సతీశ్‌కుమార్ రాజీచేసుకున్నాడు. అప్పటి టిటిడి బోర్డు పెద్దలు, కొందరురాజకీయనాయకులు, టిటిడి ఉన్నతాధికారుల నుండి ,అప్పటి సివిఎస్ఒ నుండి వచ్చిన ఒత్తిడితోనే ఆయన రాజీచేసుకున్నారనేది ప్రధాన ఆరోపణలు. రవికుమార్ కూడగట్టిన ఆస్తులను 14కోట్లవిలువైనవి శ్రీవారికి కానుకగా సమర్పించడం వరకు జరిగిపోయింది. బహిరంగ మార్కెట్లో 80కోట్లు రూపాయలు విలువచేసేవని సిఐడి సమాచారం. రాజీ జరగడంతో భక్తుల కానుకలు, దేవుని సొమ్మును వాటాలుగా పంచుకున్నారనే ప్రధాన ఆరోపణపై కొందరు హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణకు రావడంతో సిఐడి డిజి రవిశంకర్‌అయ్యన్నార్ నృత్వంలోని బృందం తిరుపతిలోనే ఉంటూ దర్యాప్తును వేగవంతం చేసింది. విచారణ ప్రస్తుతం కీలక దశకు చేరుకుంటున్న సమయంలో రెండవ విడత విచారణకు కేసులో అత్యంత ముఖ్యమైన వ్యక్తి సతీశ్‌కుమార్ రైల్లో వస్తుండగా రైల్వేట్రాక్ పక్కన మృతదేహంగా మారడం వెనుక కుట్ర కోణం ఉండవచ్చునేది టిటిడి వర్గాల్లోనూ పోలీస్‌శాఖలోనూ, ప్రజాసంఘాలు అనుమానిస్తున్నారు. ఈఘటనతో పరకామణి కేసులో ఇక టిటిడి మాజీ సివిఎస్ఒ, విజిఒ, ఇద్దరు సిఐలు, ఎస్ఐ కీలకంగా మిగిలారు. మరీ పరకామణి చోరీ కేసులో పెద్ద ట్విస్ట్ నెలకోనడంతో ఇప్పుడు నిందితుడు రవికుమార్‌తోబాటు విచారణ ఎదుర్కొంటున్న సిఐలకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉందనేది టిటిడిలో వ్యక్తమవుతోంది. మరీ ఆయన మృతి వెనుక కుట్ర దాగివుందనేది అన్ని వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది.

## వారం - వర్జ్యం

15-11-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
ఏకాదశి రా.2.39
ఉత్తరఫల్గుణి రా.11.36, విశాఖ కార్తె
వర్జ్యం : ఉ.8.59-10.41
దు.ఉ.6.12-7.45
శుభసమయం : ఉ.11.00-11.45
రాహుకాలం – ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** మొహమాటమునకు పోయి అనుకూలించని పనులు చేయవలసి రావడం అయిష్టతను కలిగిస్తుంది.

**వృషభం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. పెట్టుబడులకు తగిన లాభాలు కష్టమే.

**మిథునం:** కోర్టు సమస్యలు పరిష్కార మవుతాయి. భూ వివాదాలు పరిష్కరించు కుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటాయి.

**కర్కాటకం:** కీలక నిర్ణయాలలో సొంత నిర్ణయాలు అన్ని విధాలా శ్రేయస్కరం. జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**సింహం:** నూతన వ్యక్తులతో పరిచయాలు వివాదాలకు దారితీస్తాయి. జాగ్రత్త వహించండి. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కన్య :** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**తుల :** కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. వివాహయత్నాలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** వ్యాపార విస్తరణకు నూతన ఒప్పందాలు సమకూర్చుకుంటారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి.

**ధనుస్సు:** సన్నిహితుల సహాయంతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. అందరిని మాటలతో ఆకట్టు కొని ముందుకు సాగుతారు.

**మకరం:** పాత బాకీలు వసూలవుతాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. ఉద్యోగులు ఆశ్చర్య కరంగా ఇంక్రిమెంట్లు పొందుతారు.

**కుంభం:** వృత్తి, ఉద్యోగాలలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. శత్రువులను సైతం మిత్రులుగా మార్చుకుంటారు.

**మీనం :** సంగీత కళాకారులు సన్మానాలు, సత్కారాలు పొందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బీహార్‌లో ఎన్డీయె ప్రభంజనం

>> విజయావకాశాలను మరింత మెరుగుపరిచింది. చిరాగ్ పాశ్వాన్ పాటించిన సక్సెస్ మంత్ర సత్ఫలితాలినిచ్చింది. 29 స్థానాల్లో పోటీ చేసిన చిరాగ్ పార్టీ ఎల్‌జెపిఆర్‌వి 19 సీట్లు కైవసం చేసుకుంది. 2020లో ఒంటరిగా 137 స్థానాల్లో పోటీ చేసిన చిరాగ్ పార్టీ ఒకే ఒక స్థానంలో గెలుపొందగా, నేడు 19 సీట్లు విజయం సాధించడం విశేషం. అలాగే జెడియు అభ్యర్థులు విజయం సాధించడంలో ఎల్‌జెపి క్రియాశీల పాత్ర పోషించింది. ఇదంతా మోడీ-చిరాగ్ సక్సెస్ మంత్ర అని రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. మొత్తంగా ఎన్‌డిఏ కూటమి 202 స్థానాల్లో విజయం సాధించింది. బిజెపి 90, జెడియు 84, ఎల్‌జెపిఆర్‌వి 19, హెచ్‌ఏఎం(ఎస్) 5, ఆర్‌ఎల్‌ఎం 4 సీట్లు గెలుచుకున్నాయి. ఇక ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ 34 స్థానాలతోనే సరిపెట్టుకుంది. ఆర్‌జెడి 25 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 6 స్థానాలతో సరిపెట్టుకుంది. సిపిఐ(ఎంఎల్) (ఎల్) 2, సిపిఐ(ఎం) 1 సీటు గెలుపొందింది. ఎంఐఎం 5 స్థానాల్లో, బిఎస్‌పి 1, ఐఐపి 1 సీటు విజయం సాధించాయి. పార్టీల వారీగా ఓట్ల శాతం పరిశీలిస్తే, బిజెపి, జెడియు కంటే ఆర్‌జెడికి అత్యధికంగా 22.89 శాతం ఓట్లు పడ్డాయి. ఆ తర్వాత బిజెపికి 20.16శాతం, జెడియు 19.23శాతం, కాంగ్రెస్ 8.76శాతం, ఎల్‌జెపిఆర్‌వి 5.02శాతం ఓట్లు లభించాయి. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సొంతంగా జన్ సురాజ్ పార్టీని పెట్టి 239 స్థానాల్లోనూ అభ్యర్థులను నిలబెట్టివిస్తృతంగా ప్రచారం చేసినా ఎలాంటి ప్రభావం చూపించలేకపోయాడు. ఒక్కచోట కూడా ఆ పార్టీ అభ్యర్థులు డిపాజిట్ సాధించలేకపోయారు. మొత్తంగా 2శాతం ఓట్లను మాత్రమే ఆ పార్టీ పొందగల్గింది.

# త్వరలో ఎన్టీఆర్ 'బేబీ కిట్లు'

>> టవల్స్ (2)నాప్కిన్లు(6),సబ్బులు(2)సబ్బుపెట్టె,ఫౌడర్,ఆయిల్,షాంపూ బొమ్మఉంటాయి. బలింగ ప్రభుత్వ ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యే మయంలో కిట్ ఇస్తారు.టిడిపి ప్రభుత్వం 2016లో ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం కొన్నాళ్ళు అమలు చేసింది,అయితే కోవిడ్ అనంతరం ఈ పథకాన్ని ఆపేసింది. కూటమి ప్రభుత్వంఅధికారం లోకి వచ్చాక 'ఎన్టీఆర్ బేబీకిట్' పేరుతో పథకాన్ని పునఃప్రారంభించాలని నిర్ణయించింది.



శుక్రవారం న్యూఢిల్లీలోని నెహ్రూ సమాధి వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే, సోనియా

# మరో తుఫాన్!

>> మొంథా తుఫాను కోస్తా జిల్లాల్లో 350 మి.మీ. వర్షాలు కురిశాయి. 90-100 కి.మీ. వేగంతో గాలులు వీయడంతో భారీ నష్టం జరిగింది. ఐఎమ్‌డీ హైదరాబాద్, చెన్నై కేంద్రాల నుంచి జారీ చేసిన తాజా అలర్ట్ ప్రకారం, బంగాళాఖాతం మధ్య భాగంలో 19 లేదా 20వ తేదీన అల్పపీడనం ఏర్పడనుంది. ఇది త్వరలో డిప్రెషన్‌గా మారి, తీవ్ర తుఫానుగా బలపడే అవకాశం ఉంది. 25వ తేదీన కోస్తా ఆంధ్రప్రదేశ్ తీరం దాటే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మొదట్లో 4050 కి.మీ. వేగంతో గాలులు, తర్వాత 80100 కి.మీ. వేగానికి పెరిగే అవకాశంని ఉందని చెబుతున్నారు. కోస్తా ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు కోస్తా ప్రాంతాల్లో భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతోంది.

# పోలీసుల అదుపులో లిక్కరు స్కామ్ నిందితుడు చొక్రా

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పోలీసులు ముంబాయిలో లిక్కరు స్కామ్‌లో కీలక నిందితులల్లో ఒకరిగా ఉన్న అనిల్ చొక్రాను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఏపీలో సంచలనం సృష్టించిన లిక్కరు స్కామ్‌లో ఎంపీ మిథున్‌రెడ్డితో సహా పలువురు వైసిపి నేతలు నిందితులుగా ఉన్నారు. వీరిలో కొందరు రిమాండ్‌లో ఉండగా, మరి కొందరు బెయిల్‌పై బయట ఉన్నారు. ఈ కేసుల్లో కీలక నిందితుడిగా ఉన్న అనిల్ చొక్రా కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో చొక్రా ముంబాయిలో ఉన్నట్లు గుర్తించి ఎపి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన విజయవాడకు తీసుకుని వచ్చి. విచారణ అనంతరం రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరిచే అవకాశం ఉందంటున్నారు.

# ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా పిఠాపురం

## రూ.20 కోట్లతో 19 ఆలయాల అభివృద్ధి: డిసిఎం పవన్

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** పిఠాపురం నియోజకవర్గం పరిధిలో శక్తిపీఠం శ్రీ పురుహూతిక అమ్మవారు, శ్రీకుక్కుటేశ్వర స్వామి ఆలయాలు, శ్రీపాద శ్రీ వల్లభ పీఠం కొలువై ఉన్నాయి. ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా పిఠాపురాన్ని అభివృద్ధి చేసే ప్రణాళికను వేగంగా ముందుకు తీసుకువెళ్లాల్లని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. ప్రఖ్యాత ఆలయాలతోపాటు నియోజకవర్గంలో జీర్ణావస్థకు చేరిన ఆలయాలను ఇప్పటికే గుర్తించామనీ, వాటికి పునరుజ్జీవం కల్పించే పనులుకు అవసరమైన నిధులు దేవాదాయ శాఖ సమకూరుస్తుందని తెలిపారు. శుక్రవారం పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులతో పవన్ కళ్యాణ్ సమీక్ష చేశారు. కార్తీక మాసంలో ఆలయాల్లో భక్తులకు కల్పించిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. చివరి కార్తీక సోమవారం సందర్భంగాను, కార్తీక మాసం ముగిసే రోజునా ఆలయాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉండవచ్చనీ, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. దేవాదాయ శాఖ సహకారంతో ఆలయాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి అన్నారు. ప్రధాన ఆలయాలు అయిన శ్రీ పురుహూతిక అమ్మవారు, శ్రీ కుక్కుటేశ్వర స్వామి, శ్రీపాద శ్రీ వల్లభస్వామి ఆలయాలతోపాటు 19 ఆలయాల అభివృద్ధి నిమిత్తం కామన్ గుడ్ ఫండ్ నుంచి రూ.20 కోట్ల నిధులు మంజూరు చేసేందుకు ఇప్పటికే దేవాదాయ శాఖ సూత్రప్రాయంగా అంగీకరించిందనీ, మ్యాచింగ్ గ్రాంట్ తో నిధులు మంజూరు చేస్తారన్నారు. ఇందులో రూ.6 కోట్లు శ్రీ పురుహూతిక అమ్మవారు, శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి కేటాయిస్తున్నారన్నారు. మరో నాలుగు ఆలయాలను ధూప దీప నైవేద్యం పథకం పరిధిలోకి తీసుకునేందుకు ముందుకు వచ్చిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి, పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని తెలిపారు. మహిళా భక్తులకు దర్శనాలు, పూజల దగ్గర ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆలయాల దగ్గర బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పిఠాపురం నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే చర్యల్లో భాగంగా ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. అందులో భాగంగా దేవాలయాల అభివృద్ధి, టెంపుల్ టూరిజంలో భాగంగా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దే దిశగా ప్రణాళికలు రూపుదిద్దుకున్నాయి. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చర్చించి పిఠాపురం పరిధిలోని ఆలయాల అభివృద్ధికి నిధులు కోరాము. ప్రధాన ఆలయాలతో పాటు మొత్తం 19 ఆలయాలను అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేసేందుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని ప్రముఖ శక్తి పీఠం శ్రీ పురుహూతికా అమ్మవారి ఆలయం, శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి ఆలయం, శ్రీపాద శ్రీ వల్లభ స్వామి ఆలయాలకు సంబంధించి డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేస్తున్నాం.

**మండపాల నిర్మాణం... కోనేరు మరమ్మతులు**

శ్రీ కుక్కుటేశ్వర స్వామి ఆలయ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలో భాగంగా సుమారు రూ.6 కోట్లు వెచ్చించి పిండ ప్రదాన మండపం, అన్నదాన మండప నిర్మాణంతోపాటు కోనేరు మరమ్మతులు చేపట్టేందుకు కామన్ గుడ్ ఫండ్ నుంచి ఇప్పటికే నిధులు మంజూరు చేసేందుకు దేవాదాయ శాఖ ఆమోదం లభించింది. శ్రీపాద శ్రీ వల్లభ స్వామి ఆలయం అభివృద్ధికి రూ.2 కోట్లు కామన్ గుడ్ ఫండ్ ద్వారా మ్యాచింగ్ గ్రాంట్ తో మంజూరు అయ్యింది. అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటి అయిన శ్రీ పురుహూతికా అమ్మవారి ఆలయ అభివృద్ధికి డీపీఆర్ సిద్ధం చేయిస్తున్నాం. పిఠాపురం శ్రీ సీతారామాంజనేయ ఆశ్రమం అభివృద్ధికి రూ.60 లక్షలు, శ్రీ జై గణేష్ స్వామి ఆలయ అభివృద్ధికి రూ.65 లక్షలు, చిత్రాడలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.70 లక్షలు కామన్ గుడ్ ఫండ్ నుంచి నిధులు ఇచ్చేందుకు దేవాదాయ శాఖ అంగీకరించింది. వీటితోపాటు జీర్ణావస్థకు చేరిన పలు ఆలయాలను అభివృద్ధి చేసేందుకు దేవాదాయ శాఖ ముందుకు వచ్చింది. పిఠాపురం మండలం నవ ఖండ్రవాడలోని శ్రీ నక్కల్లమ్మ అమ్మవారి ఆలయం, శ్రీ రామాలయం, గొల్లప్రోలు శ్రీ సిరితల్లి ఆలయం, తాటిపర్తిలోని శ్రీ మార్కండేయసహిత భద్రావతి భావనరుషి స్వామి వారి ఆలయాలను పవన్ కళ్యాణ్ చొరవతో ధూప దీప నైవేద్యం పథకం పరిధిలోకి తీసుకునేందుకు దేవాదాయ శాఖ అంగీకారం తెలిపింది. సనాతన ధర్మానికి ప్రతీకలుగా నిలిచే ఆలయాల పరరక్షణ అందరి బాధ్యత. ఆలయాల పరిరక్షణ, భద్రత, అభివృద్ధికి అధికారుల బాధ్యతల నిర్వహణతోపాటు ప్రజల భాగస్వామ్యం కూడా కీలకం" అన్నారు.

# ప్రపంచదేశాల్లో తీవ్రతరం అవుతున్న ఉగ్రవాదం

## గ్లోబల్ గార్డియన్ టెర్రర్ సూచీ నివేదిక

**న్యూఢిల్లీ, నవంబరు 14:** ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదం పెను సవాల్‌గా మారిందని, ముఖ్యంగా ఆఫ్రికా, ఆసియా దేశాలు దీని తీవ్రతతో సతమతమవుతున్నాయని గ్లోబల్ గార్డియన్ టెర్రర్ ఇండెక్స్ 2026 నివేదిక స్పష్టం చేసింది. ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఉగ్రవాదంతో అత్యంత తీవ్రంగా ప్రభావితమైన దేశాల జాబితాలో భారత్‌ను కూడా చేర్చింది. ఈ నివేదికవివరాల్లోకి వెళితే ఆఫ్రికాలోని సుడాన్, మాలి, సోమాలియా, కాంగో వంటి దేశాలతో పాటు ఆసియాలో సిరియా, అఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ వంటి దేశాలు ఉగ్రవాద కోరల్లో చిక్కుకున్నాయి. అత్యంత తీవ్ర కేటగిరిలో నైజీరియా, మయన్మార్, కొలంబియా, మెక్సికోతోపాటు భారత్ ఉండటం గమనార్హం.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం

: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

15-11-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 284 పేజీలు: 10+4 వెల: 6.50



మీ నమ్మకమే మా తరగని సంపద
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం


అభివృద్ధి, సంక్షేమానికి సిఎం చంద్రబాబు రోల్ మోడల్

రాష్ట్ర ప్రగతిపై చంద్రబాబు పూర్తి ఫోకస్

సిఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

ఎపిలో పుట్టిన ప్రతిబిడ్డ అదృష్టవంతుడే: కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్



శుక్రవారం విశాఖలో సిఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవం సందర్భంగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు పియూష్ గోయెల్, రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు

## ఎపిలో పెట్టుబడులకు ఇదే తరుణం

**విశాఖపట్నం, నవంబరు 14 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రకటించారు. భాగస్వామ్య సదస్సు విజయవంతం కావాలని, పెట్టుబడులు రావాలని ఆకాంక్షించారు. విశాఖపట్నంలో శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న 30 సిఐఐ భాగస్వామ్య సదస్సును ఉపరాష్ట్రపతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖకు చేరుకున్న ఉప రాష్ట్రపతికి, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రి నారా లోకేష్ సహా వివిధ మంత్రులు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. అలాగే ఆంధ్రా యూనివర్శిటీ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న ఈ సదస్సు ప్రాంగణానికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి ముఖ్యమంత్రి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఉప రాష్ట్రపతిని అల్పాహార విందుకు ఆహ్వానించారు. ఈవిందులో కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్నాయుడు, పెమ్మ సాని చంద్రశేఖర్ మంత్రులు నారా లోకేష్‌తో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. అనంతరం సభా ప్రాంగణంలోని ప్లీనరీ హాల్లో నిర్వహించిన భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవ సభలో రాష్ట్రపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ మాట్లాడుతూ 'ప్రధాని మోడీ నేతృత్వంలో ఆర్థికంగా సుసం పన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోంది. సంపద సృష్టిస్తేనే ప్రపం చంలో పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుంది. ఎపిలో సుపరి పాలన, అత్యుత్తమ విధానాలనే సిఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరి స్తోంది. అభివృద్ధికి సంక్షేమానికి సిఎం చంద్రబాబు నాయు డు రోల్ మోడల్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా >>2

## పరిశ్రమలకు వేగంగా అనుమతులు

అవసరమైన మేరకు భూములిస్తాం

72 దేశాల నుంచి ప్రతినిధులు, 522 మంది విదేశీ ప్రతినిధులు వచ్చారు

సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు

**విశాఖపట్నం, నవంబరు 14:** రాష్ట్రంలో వివిధ పరిశ్రమలు ఏర్పాటు చేసే సంస్థలకు ప్రభుత్వం ఇచ్చే ప్రొత్సాహకాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతాలు ఓపెన్ చేస్తుందని ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ప్రకటించారు. ఈ ప్రొత్సాహకాలకు సావరీన్ గ్యారెంటీ ఇస్తామని వెల్లడించారు. విశాఖపట్నంలో శుక్రవారం నుంచి జరగనున్న రెండు రోజుల సీఐఐ భాగస్వామ్య సదస్సును భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించారు. ఈ వేదికగా సీఎం చంద్రబాబు ఈ కీలక ప్రకటనలు చేశారు. 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారం భోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ 522 మంది విదేశీ ప్రతినిధులు, 72 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. 2,500 మంది పారిశ్రామికవేత్తలు, వివిధరంగాల ప్రతినిధులు ఈ సద స్సుకు హాజరయ్యారు. భారత్‌లో విశాఖ అత్యంత సుందరమైన >>2

## బీహార్‌లో ఎన్డీయే ప్రభంజనం

202 స్థానాల్లో ఘనవిజయం

35 సీట్లుదాటని మహాగఠ్ బంధన్

డిపాజిట్లు దక్కని పికె పార్టీ

**పాట్నా, నవంబరు 14:** బీహార్‌లో ఎగ్జిట్ పోల్స్‌కు మించిన అధికార ఎన్‌డిఏ ఘన విజయం సాధించింది. క్రికెట్ పరిభాషలో చెప్పాలంటే డబుల్ సెంచరీ దాటేసింది. 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీలో 90 సీట్లు గెలుపొంది బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించింది. బీహార్ రాష్ట్ర చరిత్రలో బిజెపికి ఓట్లు, సీట్ల పరంగా ఇదే రికార్డు విజయం. అధికార జెడియు 84 స్థానాల్లో గెలుపొందింది. 2020 ఎన్నికలతో పోలిస్తే జెడియు రెట్టింపు సీట్లు సాధించింది. ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆయన టీమ్ గట్టి సపోర్ట్ ఇవ్వడం జెడియు >>2


శుక్రవారం న్యూఢిల్లీలోని బిజెపి కార్యాలయం వద్ద ప్రధాని మోడీ విజయోత్సాహం

జూబ్లీహిల్స్‌ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం 6లో

## త్వరలో ఎన్టీఆర్ 'బేబీ కిట్లు'



ప్రభుత్వం నిర్ణయం

జోన్ల వారీగా సరఫరాకు టెండర్లు ఖరారు

**విజయవాడ,నవంబరు 14,పభాతవార్త ప్రతినిధి:** వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా పుట్టిన బిడ్డల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవించే తల్లులకు 'ఎన్టీఆర్ బేబీ కిట్లు'ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు-మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఏపీఎం ఎస్ఐడీసీ) ద్వారా రెండేళ్ళ పాటు 'రేట్ కాంట్రాక్ట్' పద్ధతిలో కిట్లు సరఫరా చేసేలా ఈ ఏడాది జూన్ 25న టెండర్లు పిలిచారు. కిటలో అదనంగా ఫోల్డబుల్ బెడ్,బ్యాగు చేర్చాలని సిఎం చంద్రబాబు ఆదే శించడంతో ఆ టెండరు రద్దుచేసి సెప్టెంబరు 30న రెండోసారి టెండరు పిలిచారు. 3 జోన్లలో వేర్వేరు సంస్థలకు కిట్ల సరఫరా భాధ్యతలు అప్పగించాలని నిర్ణయించారు. టెండరులో 4 బిడ్లు వస్తే జోన్ల వారీగా 13 వస్తువుల కిట్ల సరఫరాకు మూడు బిడ్లు ఖరారు చేశారు. తెలంగాణలో ఒక్కో కిట్‌కు రూ.2,054.60,తమిళనాడులో రూ.2,428.98 చొప్పున ఇస్తుంటే..ఏపీలో ఎల్1గా ఎంపికపైన కేంద్రీయ భాండార్ రూ.1,989.27కు సరఫరా చేసేందుకు అంగీకరించింది. దీంతో ఎల్2గా అనితా టెక్స్టాట్ ప్రైవేట్ లిమిటెడ్,ఎల్3గా శంకర్ ఎంటర్‌ప్రైజెస్ అదే ధరకు అందించేలా టెండరు ఖరారు చేశారు. రాష్ట్రంలో ఏటా సుమారు 3.50లక్షల మందికి కిట్లు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. కిట్‌లోబ్యాగు,దోమతెరతో కూడిన పరుపు,ఫోల్డబుల్ బెడ్,వాటర్ ప్రూఫ్ షీట్, దుస్తులు (2), >>2

## తిరుమల పరకామణి కేసు కీలక అధికారి అనుమానాస్పద మృతి


ఎవిఎస్ఒ సతీష్‌కుమార్(ఫైల్)

తాడిపత్రి సమీపంలో రైలుపట్టాల పక్కన మృతదేహం

కుట్రేనంటున్న కుటుంబసభ్యులు, స్నేహితులు

విచారణ జరుపుతున్న పోలీసులు


సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డీఐజీ షిమోషి, ఎస్పీ జగదీష్

**తాడిపత్రి, నవంబరు 14, ప్రభాతవార్త:** గత ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న పరకామణి కేసులో కీలక అధికారిగా వ్యవహ రిస్తున్న అప్పటి టీటీడీ అసిస్టెంట్ విజిలెన్స్ సెక్యూరిటీ అధికారి ప్రస్తుత ఆర్ఐ సతీష్ కుమార్ మృతి ప్రమాదకరమా, పథకమా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శుక్రవారం తాడిపత్రి సమీపం లోని జూటూరు-కోమలి మధ్య రైలుమార్గంలో పట్టాల పక్కన విగతజీవిగా పడి ఉన్న విషయాన్ని గమనించిన రైల్వే ట్రాక్‌మెన్‌లు సంబంధిత అధికారులకు సమాచారమిచ్చారు. 10.30 గంటలకు సంఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలంలో రక్తపు గాయాలతో చనిపోయిన సతీష్ మృతదేహం వద్ద లభ్యమైన ఐడీకార్డు ద్వారా మృతుడు ఎవరనే విషయాన్ని గుర్తించారు. గతంలో తిరుమల ఏవీఎస్‌వోగా విధులు నిర్వహించి, ప్రస్తుతం గుంతకల్లులో ఆర్ఐ(రిజర్వ్‌ఇన్‌స్పెక్టర్)గా విధులు నిర్వహిస్తున్న ప్యాపిలికి చెంతిన సతీష్ కుమార్‌గా పోలీసులు గుర్తించారు. విషయం తెలుసుకున్న తాడిపత్రి ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం చేరవేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో చోటు చేసుకున్న పరకామణి చోరీ కేసులో ఫిర్యాదు దారునిగా ఉన్న సతీష్ కుమార్, లోక్‌అదాలత్‌లో రాజీ అయిన కేసును ప్రస్తుత కూటమి ప్రభుత్వం సీఐడీ విచారణకు ఆదేశించిన విషయం విదితమే. ఈ కేసుకు సంబంధించి తిరుపతి పద్మావతి అతిథి గృహంలో సీఐడీ ముందు హాజరవడానికి గుంతకల్లు నుంచి రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో తిరుపతికి వెళుతున్నారని తెలిసింది. సతీష్ మృతి సమాచారమందుకున్న డీఐజీ షిమోషి, ఎస్పీ జగదీష్‌లు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. సతీష్‌కుమార్ ఎక్కడ కింద పడ్డాడు, ఆయన మృతదేహం ఎంత దూరం వచ్చిపడింది అనేవిషయాలను అక్కడి సిబ్బంది పోలీసు అధికారు >>2

**సిఐ సతీశ్‌కుమార్ మృతి వెనుక కుట్ర?**
పరకామణి చోరీకేసు దర్యాప్తు చివరలో ఫిర్యాదిదారుడు కనుమరుగు, సిఐడి అధికారులకే షాక్! 2లో

## భాగస్వామ్య సదస్సుకు రాష్ట్ర ఆతిథ్యం గర్వకారణం



వికసిత్ భారత్ లక్ష్యంతో రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దుతాం: మంత్రి లోకేష్

**విశాఖపట్నం, నవంబరు 14, ప్రభాతవార్త:** సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ కు ఏపీ ఆతిథ్యం ఇస్తుండటం ఎంతో గర్వకారణంగా ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి మంత్రి లోకేష్ పేర్కొన్నారు. విశాఖ ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సును ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీని ఎందుకు ఎంచుకోవాలని చాలామంది నన్ను అడుగుతారు. అందుకు మూడు కారణాలు ఉన్నాయి. మొదటిది అనుభవం కలిగిన దార్శనికత కలిగిన నాయకత్వం. ఆయన మరెవరో కాదు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. వారసత్వాన్ని నిర్మించే అవకాశం రాజకీయ నాయకులకు జీవితంలో ఒక్కసారి మాత్రమే అవకాశం వస్తుంది. కానీ రాష్ట్ర ప్రజలు చంద్రబాబునాయుడుకి రెండో వారసత్వాన్ని నిర్మించే అవకాశం ఇచ్చారు.అదే అమరావతి, విశాఖపట్నం. ఒక్కసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు, మా ప్రాజెక్ట్‌పెట్టుబడులకు ఏపీనే ఎందుకు ఎంచుకోవాలనేందుకు రెండో కారణం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. ప్రస్తుతం వేగవంతమైన ప్రపంచంలో మనం ఉన్నాం. మార్కెట్లు, నియంత్రణలు, సాంకేతికత నిరంతరం మారుతున్న ఈ వేగవంతమైన ప్రపంచంలో స్పీడ్ అనేది చాలా ముఖ్యం. నేను వేలాది మంది పెట్టుబడు దారులను, కార్పోరేట్లనుకలిశాను. ఒక్క అంశంపై వారందరిలోనూ ఏకాభిప్రా యం ఉంది. అదే స్పీడ్. కంపెనీ ఎంత వేగంగా అడుగులు >>2

**భారీ పెట్టుబడులకు రిలయెన్స్ గ్రీన్ సిగ్నల్** 2లో



## మరో తుఫాన్!

19 లేదా 20న అల్పపీడనం

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మొంథా తుఫాను విధ్వంసం నుంచి పూర్తిగా కోలుకోకముందే మరో సైక్లోన్ వచ్చే అవకాశాలున్నట్లు భారత వాతావరణశాఖ (ఐఎమ్‌డీ) నిపుణులు ఈ నెల 19 లేదా 20వ తేదీన బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. ఇది త్వరగా తుఫానుగా బలపడి, 25వ తేదీన తీరాన్ని దాటే అవకాశం ఉందని చెబుతున్నారు. దీని ప్రభావంతో కోస్తా ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాలపై భారీ నుంచి అతి భారీ వర్షాలుపడే అవకాశం ఉంది. అంతేకాకుండా, మరో నాలుగు రోజుల్లో అంటే నవంబర్ 13 14తేదీల్లో శ్రీలంక సమీపంలో మరో అల్పపీడనం ఏర్పడి, రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడతాయని ఐఎమ్‌డీ తెలిపింది. అక్టోబర్ చివరిలో తీరాన్ని దాటిన >>2

## ప్రధాని మోడీ నాయకత్వంపై ప్రజల విశ్వాసానికి రుజువు



డిసిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసం మరోసారి రుజువు అయిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిందని పేర్కొన్నారు. శుక్రవారం నాడు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో అమరావతిలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోనే దేశ సమగ్రాభివృద్ధి, సుస్థిర పాలన సాధ్యమని దేశ ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. ఈ విషయం బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయంతో మరోసారి స్పష్టమైందని తెలిపారు. ఆ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి సాధించిన స్థానాలు మోదీ నాయకత్వంపై ప్రజలకు ఉన్న అచంచల విశ్వాసానికి తార్కాణాలని అభివర్ణించారు. ఇంతటి విజయానికి కారకులైన నరేంద్ర మోడీకి పవన్ కల్యాణ్ మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. బిహార్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్న నితీశ్‌కుమార్‌పట్ల ఆ రాష్ట్ర ప్రజలకు ఉన్న అభిమానం చెక్కు చెదరలేదన్నారు. ఆ రాష్ట్రంలో విద్య, వైద్య ప్రమాణాలను మెరుగుపరచి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుకు వెళ్లారని చెప్పారు. బిహార్‌లో ఈ విజయానికి కారకులైన కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, బిహార్ సీఎం నితీశ్ కుమార్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు.జూబ్లీ హిల్స్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు డిప్యూటీ సీఎం పవన్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన అభినందనలు తెలిపారు.

వార్త

నాణ్యతను నిలబెట్టుకోవడం, చెప్పిన సమయానికి ఇవ్వడం, కస్టమరు పట్ల సేవాభావంతో ఉండటం ఈ మూడు గుణాలు ఏ వ్యాపార విజయానికైనా తొలిమెట్లు.

-రోజర్

# ఎన్డీయేకు అదే 'పది వేలు'!


బీహారు అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ అధికార కూటమి గెలిచింది. ఎగ్జిట్ పోల్స్ సర్వేలన్నీ ఓటరుతో మాట్లాడినప్పుడు వారి అభిప్రాయాలన్నీ ఎన్‌డిఏవైపే ఉన్నాయి. ఎన్ని సెఫాలజీ సంస్థలు ఎంత మందిని కలిసి ప్రశ్నించినా ఒకే మాట. అదే ఇప్పుడు ఫలితాలను ప్రతిబింబింప చేస్తోంది. మహాఘట్‌బంధన్‌కు మరోసారి నిరాశే మిగిలింది. నితీష్ పాలన చివరి కాలంలో బీహార్ ఏమంత బాగాలేదనే అభిప్రాయాలు వినవచ్చాయి. కానీ ప్రధాని నరేంద్రమోడీ నితీష్‌ను ఆయన పార్టీ అభ్యర్థులను బాగా సమర్థించారు. గత పాలకుల తప్పులను మరోసారి బీహార్ ప్రజలకు గుర్తుచేశారు. తమవల్ల బీహార్‌కు ఏ విధంగా లాభం జరిగిందీ జరుగబోతోందీ చెప్పడంలో కృతకృత్యులైనారు. బీహార్ నుంచి ఇంకా వలసలు తగ్గలేదు. నిరుద్యోగ సమస్య తీరలేదు. కనీసం ప్రజల స్థితిగతులు మారాయంటే అదీ లేదు. కానీ మోడీ మాటను వాళ్లు విశ్వసించినట్లుంది. ఓట్ల లెక్కింపులో ఆది నుంచీ ఎన్‌డిఎ తరపున బలమైన అభ్యర్థులున్న చోట స్థిరమైన ఆధిక్యత కనబడింది. కమలప్రియులు ఆధిక్యంలో దూసుకుపోయారు. ఈ దేశంలోనే అత్యంత ప్రధానమైన ఎన్నికల వ్యూహకర్తగా పేరొందిన ప్రశాంత్‌కిషోర్ బీహార్ ప్రజలను ఏవిధంగానూ లొంగదీసుకోలేకపోయారు. అనేక రాష్ట్రాలలో వివిధపార్టీల గెలుపు యంత్రాంగాన్ని విజయపథంలోకి నడిపించి తాను నేతృత్వం వహించిన రాష్ట్రాలలో ఆయా పార్టీల గెలుపునకు కారకుడయ్యాడని అభినందనలు సత్కారాలు పొందిన ప్రశాంత్‌కిషోర్ బీహార్ ఎన్నికలలో ఎటువంటి ఎత్తుగడలు వేయలేకపోయారు. జనహృదయాలను గెలుచుకోవాలని తొలుత జనంలోకి వెళ్లారు. కేవలం ఆయన అంతకుముందు జనతాదళ్ అధ్యక్షుడితో కలిసి నడిచినా ఆ తర్వాత ఆయనను వీడి 'జన సురాజ్' పేరిట ప్రత్యేక రాజకీయ పార్టీని స్థాపించారు. అయితే ఎన్నికల ప్రకటన నాటికే జనం తనతో కలిసి రాదనే ఉద్దేశంతో తన మార్కు టక్కుటమార గోకర్ణ విద్యలేమీ ప్రయోగించకుండా తాము, కేవలం ప్రభుత్వం ఏర్పాటుతో నిర్ణయాత్మక శక్తిగా ఉంటామనే సంకేతాల ద్వారా తమ సత్తాను తెలియచేసి ఊరుకున్నారు. ఆయన పార్టీకి ఒక్కసీటు కూడాలేదు. పోటీ చేసిన దాదాపు అన్ని స్థానాల్లోనూ అభ్యర్థులు డిపాజిట్‌లు కోల్పోయారు. ఎవరేమి చెప్పినా ఏ పార్టీ ఎలాంటి ఎన్నికల వాగ్దానాలు చేసినా వాటి కన్నా ప్రభుత్వపరంగా ఎన్నికల ముందు ప్రతి ఒక మహిళ అకౌంట్‌లో జమయిన పదివేల రూపాయలే ఎన్‌డిఏను గట్టెక్కించాయనే చెప్పాలి. అసెంబ్లీలోని 243 సీట్లలో ఎన్డీయే 191 సీట్లలో గెలుపొందింది. మహిళలంతా తమవైపే ఉన్నందున ఎన్డీయే ఇప్పుడు మేజిక్ ఫిగర్‌ను దాటి ఎక్కడికో వెళ్లిపోయింది. మూడింట రెండు వంతుల సీట్ల లో గెలిచింది. ఓటు శాతం పెంచుకోగలిగింది. ఇక్కడ చెప్పుకోదగిన అంశమేమిటంటే బీహార్ ఎన్నికల దృష్ట్యా ఎన్డీయేను, ఎన్నికల కమిషన్‌కు ఓటర్ల జాబితా సవరణ విషయంలో 'ఓటు చోరీ' పేరిట నానాయాగీ చేసిన కాంగ్రెస్ పార్టీ అంతకు మించి ఏ విధమైన ఎన్నికల వ్యూహాలను పాటించలేకపోయింది. మహాఘట్‌బంధన్ పొత్తుల్లో, ఎత్తుల్లో మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు ఆర్జేడి నేత తేజస్వి యాదవ్ పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించి కాంగ్రెస్‌ను అతి తక్కువ స్థానాలకే పరిమితం చేశారు. కాంగ్రెస్ తన సొంత వ్యూహాల విషయంలో చతికిలపడిపోయింది. తేజస్వీ యాదవ్ ఆది నుంచీ కూటమితో ఏకాభిప్రాయానికి రాకుండానే తానే 'ముఖ్యమంత్రి' అభ్యర్థిగా ప్రకటించుకున్నాడు. అదే అతని పార్టీకి కానీ, అతడిని నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీకి ఉరితాళ్లుగా మారాయి. వీరి కూటమి ఎన్నికలకు ముందే ప్రయోగాత్మకంగా కేంద్ర ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితా లో నిర్దిష్ట సవరణల కోసం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కారణంగా మహిళల ఓట్ల సంఖ్య తగ్గి పురుషుల సంఖ్య పెరిగింది. పోలింగ్‌లో పురుషుల కన్నా మహిళలే పోలింగ్ బూత్‌లకొచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ లెక్కలను బట్టి చూస్తే ఎన్‌డిఎకు మహిళల ఆదరణ ఎక్కువగా ఉందని తేలిపోయింది. గతంలో మహారాష్ట్ర ఎన్నికల్లోనూ, తెలంగాణ ఎన్నికల్లోనూ ప్రముఖ పార్టీలు మహిళల కోసం ప్రకటించిన పథకాలే గెలిపించాయని విశ్లేషణలున్నాయి. కానీ ఈసారి బీహార్‌లో అందుకు భిన్నంగా ముందుగానే మహిళలకు తాయిలాలు అందించినట్లయింది. ఈ విషయమై ఎన్నికల సంఘం కూడా అభ్యంతరపెట్టలేదు. జెడియు, బిజెపిలతోపాటు లోక్‌జనశక్తి (చిరాగ్ పాశ్వాన్) హిందూ స్థానీ అవామ్ మోర్చా (జితన్ రామ్ మాంఝికి, రాష్ట్రీయ లోక్ మోర్చా (ఉపేంద్ర కుష్వాహా) ఎన్డీయే కూటమితో తగు భాగస్వామ్యం, గెలుపు కూడా సొంతం చేసుకు న్నాయి. వీరందరికీ భరోసాగా నరేంద్ర మోడీ చరిష్మా నిలిచిందని తాజా ఫలితాలు తెలుపుతున్నాయి. బీహార్ ఎన్నికల ఓటింగ్ విశ్లేషణ చూస్తే ఇక్కడ కుల మతాలు ఏమాత్రం ప్రాధాన్యత వహించలేదు. యాదవులు, ముస్లింలు, తమవెంటే ఉంటారని భావించిన మహాఘట్ బంధన్ అంచనాలు తలకిందులయ్యాయి. అప్పుడు మహారాష్ట్రలో 'లడ్లీ బెహన్' స్కీం, ఇప్పుడు బీహార్‌లో 'జీవికా దీదీ' ఈ రెండూ ఎన్‌డిఎకు విజయమంత్రాలే! ఇదే రకమైన హామీ మహాఘట్‌బంధన్ ఇచ్చినా బీహారీలు నమ్మలేదు. రేపెప్పుడో వచ్చే లబ్ధి కన్న కళ్లెదుట తమ ఖాతాల్లో కన్పిస్తున్న 'నజరానా'లనే మిన్నగా భావించారు. అందుకే కాబోలు ఈసారి ఎన్నడూలేనట్లుగా అత్యధిక ఓటింగ్ నమోదైంది. బీహార్‌లో ప్రభుత్వ వ్యతిరేకతను ఈ వ్యూహామే గెలుచుకోగలిగింది.

ఒక పని అంటే గాని, లేదా దానివల్ల కలిగే ఫలితాలంటే కానీ భయపడి, ఆ పని చేయడాన్ని మానుకోవడం చాలా చిన్నతనం.



మహాత్మా గాంధీ

ఎప్పుడు, ఎలా చనిపోయేదీ నీవు నిర్ణయించలేవు. ఇప్పుడు ఎలా జీవించాలన్నదే నీవు నిర్ణయించగలవు.



రామకృష్ణ పరమహంస

# ఇంకెన్నాళ్లీ రక్తపుటేరులు!

**ఇలాంటి సంఘటనలు జరగకుండా తిప్పికొట్టే స్థాయికి మన పోలీసు యంత్రాంగాన్ని సమయాత్తం పరచాలి. అందుకు అవసరమైన శిక్షణ, అత్యాధునిక సంపత్తిలాంటివి సమకూర్చాలి. ప్రజల్లో అభద్రతా భావానికి ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలి. ఇప్పటికైనా పాలకులు ఉక్కుపాదమంటూ మాటల్లో కాక చేతల్లో చేపాలి. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిర్దాక్షిణ్యంగా అణచివేయాలి. ప్రతి రాజకీయ వాది సంకుచిత స్వార్థప్రయోజనాలు పక్కనబెట్టి దేశ భద్రతకు నడుంకట్టాల్సిన తరుణమిది. ఇందులో ఏమాత్రం ఓట్ల కోసం దోబుచులాడితే జాతి నైతికంగా మనోధైర్యం కోల్పోతుంది. ఎల్లకాలం భయాందోళనలతో కాలం వెల్లబుచ్చడం సమంజసం కాదు. అశాంతి రాజ్యమేలడం అరాచక పరిస్థితులు నెలకొనడం దేశానికి క్షేమం కాదు.**

దామెర్ల సాయిబాబ

ఉగ్రవాద దావానలంలో మరొకసారి ఢిల్లీ చిక్కుకుపోయింది. క్రౌర్యానికి కర్కశత్వానికి మారుపేరైన పాకిస్థాన్ ప్రేరేపిత కసాయి మూక దేశ రాజధాని ఢిల్లీలో అత్యంత భద్రతా, నిఘా వలయంలో ఉన్న ఎర్రకోట సమీపంలో మారణహోమాన్ని సృష్టించింది. వారి పైశాచిక ప్రవర్తనకు జాతి యావత్తు నివ్వెరపోయింది. దేశంలో ఉగ్రవాద కుట్రలు భగ్నం అవుతున్నవేళ సోమవారం రాత్రి జరిగిన పేలుడు ప్రకంపనాలు సృష్టించింది. దేశంలోని ఉగ్రదాడులకు పాల్పడి కుట్రలు చేస్తున్న పలువురిని అరెస్టు చేయడం, వారి కుట్రలను భంగపరిచి కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకుంటున్న తరుణంలో ఈ దారుణ సంఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. హర్యానాలో భారీ మొత్తంలో ఆర్‌డిఎక్స్ పట్టుబడడం దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అది జరిగిన కొన్ని గంటల్లోనే ఢిల్లీలో భారీ పేలుడు చోటుచేసుకోవడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. హస్తిన చరిత్రలోనే మొదటిసారిగా ఎర్రకోట సమీపంలో సంభవించిన భారీ పేలుడు పోలీసులకు సవాలుగా మారింది. ఈ విధ్వంసానికి కారణమైన కారులో ఉన్న ముగ్గురితోసహా మొత్తం పదమూడుమంది చనిపోగా మరో ఇరవై మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. తీవ్ర స్థాయి పేలుడు కారణంగా మృతదేహాలు ఛిద్రమై చెల్లాచెదురుగా పడిపోయాయి. భీతావహ వాతావరణం నెలకొనడంతో మంటలు ఆహాకారాలు, ఆర్తనాదాలతో ఆ ప్రాంతం ఒక్కసారిగా అల్లకల్లోలంగా మారింది. మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ముక్కలు ముక్కలుగా మారి చెల్లాచెదరుగా పడిపోయాయి. ఈ కేసు దర్యాప్తులో వెలుగుచూస్తున్న విషయాలు విస్తుపోయేలా చేస్తున్నాయి. బాబ్రీ మసీదు కూల్చివేత రోజైన డిసెంబరు ఆరవతేదీన భారత్‌లో నాలుగు నగరాల్లో ముప్పైరెండు చోట్ల బాంబులు పేల్చి భారీ విధ్వంసం సృష్టించాలనీ జైషే మహమ్మద్ ఉగ్రవాద సంబంధం ఉన్న ఎనిమిది మందిని దర్యాప్తు అధికారులు విచారించడంతో నిర్ఘాంతపరిచే విషయాలు వెలుగుచూశాయి. ఏకంగా ఇరవైఏడుకు పైగా పాతకార్లు కొనుగోలుచేసినట్లు అధికారుల దృష్టికి వచ్చినట్లు తెలిసింది. అత్యంత శక్తివంతమైనపేలుడు పదార్థాలను ఆ కార్లలో అమర్చి మారణహోమం సృష్టించాలని ఉగ్రవాదులు పన్నిన కుట్ర బయటపడింది. ఏదిఏమైనా పెద్ద ప్రమాదం తప్పిందనే చెప్పచ్చు. ఏ కోణం నుంచి చూసినా ఇందులో పాక్ హస్తం ఉందనే విషయం రూఢీ అవుతున్నది. ఇలా పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు భారత్‌లో బాంబులు పేల్చడం అమాయకుల ప్రాణాలను బలితీసుకోవడం ఇది మొదటిసారి కాదు. భారత గడ్డపై తాము ప్రవహింప చేస్తున్న రక్తపుటేర్లను చూసి వారు విజయగర్వంతో ఊగిసలాడుతుండవచ్చు. కానీ వారు సృష్టిస్తున్న ఈ బీభత్సకాండకు సాధారణ ప్రజలు గగుర్పాటు చెందుతున్నారు. ఇదంతా ఎందుకు చేస్తున్నారు? ఏమి ఆశించి ఈ నరమేధానికి సంకల్పిస్తున్నారు? ఇందులో అన్నెంపున్నెం ఎరుగని అమాయక ప్రజలను ఎందుకు బలి తీసుకుంటున్నారో సామాన్యులకు అర్థంకాని విషయం. ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమవుతూ కూడా అభివృద్ధి పథంలో పయనిస్తున్న భారత్‌ను దొంగదెబ్బతీయాలనే దుష్టపన్నాగాలతో ఈ అమాయకులను బలి తీసుకుంటున్నారనే విషయం సామాన్యులకు అర్థంకాకపోవచ్చు. విప్లవాత్మక సంస్కరణలతో ఆర్థికంగా పుంజుకుంటున్న భారతదేశాన్ని చూసి ఓర్చుకోలేక సహించలేక ఈర్ష్యాద్వేషాలతో అన్నిటికంటే ముఖ్యంగా విదేశాల నుంచి కుప్పలు తెప్పలుగా పడుతున్న పెట్టుబడుల ప్రవాహాన్ని నివారించి నిరోధించడానికి కుత్సితత్వంతో పొరుగునున్న పాక్ చేస్తున్న దుశ్చర్యలేనని సామాన్యులకు తెలియకపోయినాపాలకులకు,

## ఒక్క మాట

మేధావులకు పెద్దల అందరికి తెలిసిందే. ఏఅవకాశం దొరికినా భారత్‌లో బీభత్సం సృష్టించడానికి వెనుకాడరని కూడా తెలుసు. 2008లో ముంబయిలో ఏకంగా దొంగ యుద్ధానికే పాల్పడ్డారు. దాదాపు ఇరవై ఐదుమంది ఉగ్రవాదులు కరాచి నుంచి సముద్రమార్గంద్వారా దేశముఖద్వారం సాక్షిగా ముంబయి నగరానికి ప్రవేశించి దాదాపు యుద్ధమే ప్రకటించారు. రెండు రోజులకుపైగా బీభత్సం సృష్టించారు. నక్షత్రపు హోటళ్లను ముట్టడించారు. వందలాది మందిని బందీలుగా పట్టుకున్నారు. విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో పలువురు విదేశీయులతోపాటు నూటయాభై మందికిపైగా నిహతులైనట్లు మరో మూడువందల యాభై మందికిపైగా క్షతగాత్రులైనట్లు అధికారవర్గాలే అప్పట్లో ప్రకటించాయి. అనధికార లెక్కలెన్నో ఇప్పటికి కూడాతెలియదు. అదేకాదు హైదరాబాద్‌లో గోకుల్‌చాట్, లుంబినీపార్క్, మక్కామసీద్ వద్ద జరిగిన పేలుళ్లలో గాయపడినవారు నేటికీ అంగవైకల్యులై కుటుంబానికి భారమై జీవనం సాగిస్తున్నారు. ఈ దాడులతో పొంచి ఉన్న ప్రమాదాన్ని వెయ్యికళ్లతో నిఘా వేయాల్సిన గూఢచారి సంస్థలు విఫలమవుతున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేం. ఆనాడు ముంబయి దాడి ప్రారంభమైన తర్వాత పోరాటం ఉగ్రవాదులతో స్థానిక పోలీసుల శక్తి సరిపోదని గ్రహించిన పాలకులు వారితోపాటు త్రివిధ దళాల సైన్యాన్ని రంగంలోకిదింపారు. ఆ పోరులో ఆణిముత్యాల్లాంటి అగ్రసేన ఉన్నతాధికారులతో పాటు పదకొండు మంది కిందిస్థాయి పోలీసు ఉద్యోగులను బలిపెట్టాల్సి వచ్చింది. ఈ దాడులు జరిగినప్పుడల్లా ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండాచూసేందుకు జాతీయభద్రతా చట్టాన్ని వినియోగించడంతోపాటు పటిష్టమైన చర్యలు చేపడతామని నిఘా వ్యవస్థను మరింతగా వ్యవస్థీకరిస్తామని పాలకులు పదేపదే చెబుతుంటారు. ఎన్ని చట్టాలుతెచ్చినా, మరెన్ని సంస్థలను ఏర్పాటు చేసినా, ఇంకెన్ని హెచ్చరికలు చేసినా వాటిని అమలు చేయాల్సింది క్షేత్రస్థాయిలో ఉన్న పోలీసులనే విషయాన్ని విస్మరించకూడదు. ప్రాణాలను పణంగా పెట్టి, అరాచకశక్తులతో పోరాటం చేయడానికి పోలీసులకు అంతతెగింపు, సామర్థ్యం ఉందా? అత్యాధునిక ఆయుధాలున్నాయా? ఆస్థాయిలో శిక్షణ ఉందా? ఇవన్నీ జవాబులేని ప్రశ్నలే. పోలీసుల శక్తిసామర్థ్యాలను శంకించడం లేదు. వారిని అవమానించడం అంతకంటే కాదు. శక్తియుక్తులను ప్రదర్శించడానికి ఉత్సాహం ఉన్నా అందుకు రాజకీయనేతలు అంగీకరించి అనుమతి ఇస్తారా? అనేది అనుమానమే. ఓట్ల రాజకీయాల ముందు ఈ సమస్య అంతగా కన్పించకపోవచ్చు. బాధితుల హోరు, ఆక్రందనలు గోడు వినిపించకపోవచ్చు. ఖండనలు, పరామర్శలతో సరిపెంచుకుంటారు. కాలం గడిచేకొద్దీ మరిచిపోతుంటారు. అందుకే ఈ మారణహోమం కొనసాగుతూనే ఉన్నది. పోలీసు యంత్రాంగాన్ని సమయాత్తం చేసే సంకల్పబలం లేదేమోననిపిస్తున్నది. ఒకవేళ పాలకులు చెప్పినా కదలి సమరరంగంలో దూకగల ఆత్మస్థైర్యం తమ వెంటనేతలు ఉంటారనే నమ్మకం పోలీసుల్లో ఏనాడో సన్నగిల్లింది. ఇక ఈపేలుళ్లలో అమాయకులైన తమ ఆప్తులను కోల్పోయిన వారి విషాద గాథలు వింటుంటే హృదయం ద్రవించకతప్పదు. అత్యంత పటిష్టమైన భద్రత నడుమఉన్న దేశరాజధాని ఢిల్లీఎర్రకోట సమీపంలో పేలుడుకు పాల్పడ్డారంటే ఇక దేశంలో ఇతర నగరాలపరిస్థితి ఏమిటనే ప్రశ్న ఉదయిస్తుంది. ముందుగా పసిగట్టే సామర్థ్యం, వ్యూహం రాష్ట్రాల్లో ఉంటుందా అనేది అనుమానమే. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఉగ్రవాదుల అనుచరులు తలదాచుకుంటున్నారనే ప్రచారం ఎన్నోరోజుల నుంచి వినిపిస్తున్నది. ప్రస్తుతం ఢిల్లీ ఎర్రకోటవద్ద పేలుళ్లకు సంబంధించిన ఒక ఉగ్రవాది మూలాలు ఇక్కడే ఉన్నట్లు చెప్తున్నారు. వాస్తవంగా 1993 లో ముంబయి వరుస పేలుళ్లలతో మారుమ్రోగితే అదే యేడాది ఐపిఎస్ అధికారి కృష్ణప్రసాద్ హత్యతో ఆ మూలాలు నగరంలో బయటపడ్డాయి. అప్పటి నుంచి చాపకింద నీరులా అదివిస్తరిస్తూనే ఉంది. అందుకోసం ఉగ్రవాద కదలికను ఎప్పటిప్పుడు కనిపెట్టి విధ్వంసక చర్యలను నివారించేందుకు ప్రత్యేకంగా పోలీసు వ్యవస్థను ఏర్పాటుచేశారు. నిధులను కేటాయించారు. అయినా ఆశించిన ఫలితాలుచేకూరడం లేదు. ఇలాంటి సంఘటనలు జరగకుండా తిప్పికొట్టే స్థాయికి మన పోలీసుయంత్రాంగాన్ని సమయాత్తపరచాలి. అందుకు అవసరమైన ఆయుధ శిక్షణ, అత్యాధునిక సంపత్తిలాంటివి సమకూర్చాలి. ప్రజల్లో అభద్రతాభావానికి ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలి. ఇప్పటికైనా పాలకులు ఉక్కుపాదమంటూ మాటల్లో కాకచేతల్లో చూపాలి. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతంకాకుండా నిర్దాక్షిణ్యంగా అణచివేయాలి. ప్రతి రాజకీయవాది సంకుచిత స్వార్థ ప్రయోజనాలుపక్కనబెట్టి దేశభద్రతకు నడుంకట్టాల్సినతరుణమిది. ఇందులో ఏమాత్రం ఓట్లకోసం దోబూచులాడితే జాతినైతికంగా మనోధైర్యం కోల్పోతుంది. ఎల్లకాలం భయాందోళనలతో కాలంవెల్లబుచ్చడం సమంజసంకాదు. అశాంతి రాజ్యమేలడం అరాచకపరిస్థితులు నెలకొనడం దేశానికి క్షేమంకాదు. ●

# రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్!

ఇస్కా రాజేష్ బాబు

భారత ఆర్థిక వ్యవస్థ గురించి కీలక సమాచారంవెలుగులోకి వచ్చింది. 2038 నాటికి మన భారత్‌కొనుగోలు శక్తి సమానత్వం పరంగా ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగనుంది. ఇప్పటివరకు అభివృద్ధి చెందుతున్న దేశంగా ఉన్న ఇండియా, త్వరలోనే ప్రపంచంలో టాప్ ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలవబోతోంది. ఈ విషయం ఏదో ఊహ కాదు. ప్రముఖ అంతర్జాతీయ కాంపెనీ ఈవై తాజా నివేదిక ప్రకారం 2038 నాటికి భారతదేశం కొనుగోలు శక్తి సమతుల్యత ప్రకారం ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగబోతుంది. కొంతమందికి పీపీపీ అన్న పదం కొత్తగా అనిపించవచ్చు. సింపుల్‌గా చెప్పాలంటే ఒక్కో దేశంలో ఒకే తరహా వస్తువులకు ఉన్న ధరల తేడా ఆధారంగా ఆ దేశం ఆర్థిక శక్తిని అంచనా వేస్తారు. దీనివల్ల వాస్తవానికి ప్రజలు ఎంత కొనగలుగుతున్నారన్న దాని మీదస్పష్టమైన అవగాహన వస్తుంది. ఈ ఈవై నివేదిక ఐఎంఎఫ్ (ఇంటర్నేషనల్ మోనిటరీ ఫండ్ ) అంచనాల ఆధారంగా రూపొందించబడింది. 2030 నాటికి భారత్ ఆర్థిక వ్యవస్థ (పీపీపీప్రకారం) 20.7 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేరుకుంటుందని అంచనా. ఇది అమెరికా, జర్మనీ, జపాన్ లాంటి పెద్ద దేశాల కంటే ఎక్కువ కావడం విశేషం. భారత్ ఎదుగుదలకు యువ జనాభా కారణంగాచెప్పవచ్చు. 2025 నాటికి భారత జనాభా మాధ్య వయస్సు 28.8 సంవత్సరాలు మాత్రమే. ఇది పని చేయగల శక్తివంతమైన వయస్సు. ఉన్నత ఆదాయం, పొదుపు రేటు కూడా మరో కారణంగా చెప్పవచ్చు. భారత్‌లో పొదుపు చేయడానికి పెట్టుబడులకు మంచి ఆదరణ ఉంది. కరెంట్ అకౌంట్ స్థిరత్వం కూడా మరో కారణం. ప్రభుత్వరుణం జీడీపీతో పోల్చినప్పుడు 2024లో 81.3 శాతం ఉండగా 2030 నాటికి అది 75.8శాతానికి తగ్గే అవకాశం ఉంది. చైనా ఇప్పటికీ ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. అయితే వారిలో వృద్ధాప్య జనాభా పెరగడం, ప్రభుత్వ రుణం పెరగడం వంటి సవాళ్లు ఉన్నాయి. అమెరికా మంచి స్థితిలో ఉన్నా, వారి రుణం జీడీపీ కంటే 120 శాతం ఎక్కువగా ఉంది. జర్మనీ, జపాన్ వంటి దేశాలు వృద్ధజనాభా, గ్లోబల్ ట్రేడ్‌పై ఎక్కువ ఆధారపడటం వల్ల కొంత పరిమితుల మధ్య కొనసాగుతున్నాయి. ఈవై నివేదిక ప్రకారం, మనం టెక్నాలజీ, మానవ వనరులు, పెట్టుబడుల పరంగా ముందుకు సాగుతున్నాం. మార్పులవల్ల దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా మారుతోంది. భారత్‌కు ఉన్న యువశక్తి, పెట్టుబడులఅవకాశాలు, స్థిరమైన అప్పు పరిమితి ఇవన్నీ గ్లోబల్ అస్థిరత ఉన్నా మనకు మంచి వృద్ధిని కలిగిస్తాయని నివేదిక అంచనా వేస్తోంది. 2028 నాటికి మార్కెట్ ఎక్స్ఛేంజ్ రేట్ ప్రకారం జర్మనీని దాటి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ మారనుంది. ఐఎంఎఫ్‌భారత జీడీపీ వృద్ధి అంచనాను 6.4 శాతానికి పెంచింది. బలమైన దేశీయ వృద్ధిని హైలైట్ చేసింది. అమెరికా సుంకాల ప్రభావాన్ని అధిగమించి, బ్రిక్స్ దేశాలలో భారత్ అత్యంత వేగవంతమైన వృద్ధి రేటును నమోదు చేస్తుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది. ఇంటర్నేషనల్ మానిటరింగ్ ఫండ్ ఇటీవల ప్రస్తుత ఆర్థికసంవత్సరానికి భారత జీడీపీ వృద్ధి అంచనాను 6.4 శాతంగా అంచనా వేసింది. ఇది బలమైన వృద్ధి నేపథ్యంలో అమెరికా సుంకాల ప్రభావాన్ని అధిగమించింది. ఐఎంఎఫ్ అంచనా ప్రకారం ప్రపంచజనాభాలో సగంమంది ప్రాతినిధ్యం వహిస్తున్న బ్రిక్స్‌దేశాలలో భారత్ అత్యంత వేగవంతమైన వృద్ధి రేటును చూస్తుందని అంచనా. అయితే బ్రిక్స్‌దేశాలలో ఇథియోపియా అత్యధికంగా 7.2శాతం వృద్ధి అంచనాను కలిగి ఉంది. బ్రిక్స్ దేశాలలో సగటు వృద్ధి 3.8 శాతం. జీ 7 దేశాలతో పోలిస్తే బ్రిక్స్‌దేశాలలో సగటు వృద్ధి 3.8 శాతంగా ఉంటుందని అంచనా, ఇది చాలా ఎక్కువ. సగటున బ్రిక్స్ వృద్ధి జీ 7రేటును మూడు రెట్లు మించి ఉంటుందని అంచనా. ఐఎంఎఫ్ అంచనా ప్రకారం జీ 7 సగటు వృద్ధి1శాతం ఉంటుందని అంచనా. వృద్ధాప్యజనాభా, తగ్గిన కార్మిక సరఫరా, పెరిగిన ఆర్థిక ఒత్తిడి ఈ దేశాలు ఎదురుగాలులను ఎదుర్కొంటున్న ప్రధాన కారకాల్లో ఉన్నాయి. మరీ ముఖ్యంగా 2025 లో జర్మనీ ప్రపంచంలోనే అత్యంత నెమ్మదిగా జీడీపీ వృద్ధి రేటును నమోదు చేసే దేశాలలో ఒకటిగా ఉంటుందని భావిస్తున్నారు. ఐ ఎం ఎఫ్ ప్రకారం ఆ దేశ జీడీపీ కేవలం 0.2శాతం మాత్రమే పెరుగుతుందని అంచనా. మరోవైపు భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఏప్రిల్ జూన్ కాలంలో ఐదు త్రైమాసికాల గరిష్ట వృద్ధిరేటు 7.8 శాతం సాధించింది. ఏప్రిల్ 2025 వరల్డ్ ఎకనామిక్ అవుట్‌లుక్‌లో దేశ ఆర్థిక వృద్ధిని 2025కి 6.2 శాతం, 2026 కి 6.3 శాతంగా అంచనా వేసింది. ●

# ప్రజావాక్కు



### కొండెక్కిన కూరగాయల ధరలు

తెలుగురాష్ట్రాల్లో కూరగాయల ధరలుప్రస్తుతం వినియోగదారులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. సాధారణంగా సీజన్ మారినప్పుడు కొంతమేరధరల్లో మార్పులు ఉంటాయికానీ, ఈసారి పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. హైదరాబాద్, విజయవాడ, విశాఖ, గుంటూరు, వరంగల్ వంటి నగరాల్లోనే కాకుండా గ్రామీణ మార్కెట్లలో కూడా కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. చాలా రకాల కూరగాయలు పావుకేజీకి రూ.25-35 కంటే తక్కువకు దొరకడంలేదు. ముఖ్యంగా టమాటా, దోసకాయ, బీరకాయ, పొట్లకాయ మిరపకాయ, వంకాయ క్యారట్, ఆకు కూరలు వంటి సాధారణ కూరగాయలు కూడా మధ్యతరగతి ప్రజలకు అందనంత పెరిగాయి. ధరలు తగ్గించేలా ఆయా ప్రభుత్వాలు చొరవ చూపాలి.

**- కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా**

### గ్లోబల్ డిజిటల్ విప్లవం

గూగుల్ విశాఖపట్నంలో 15 బిలియన్ల డాలర్ల అర్బన డేటా సెంటర్ పెట్టుబడి భారతదేశం డిజిటల్ ఆర్థిక ప్రగతిలో ఒక మహత్తర మలుపు. ఈనిర్ణయం ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ టెక్నాలజీ కేంద్రంగా నిలిపే అవకాశం కల్పిస్తుంది. భారతదేశం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా మౌలిక సదుపాయాల రంగంలో పెరుగుతున్న ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది. గూగుల్, భర్తీ ఎయిర్‌టెల్, అదానికానెక్స్‌తో సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్ టెక్నాలజీ సామర్థ్యాలను పెంపొందించడం, ఉద్యోగ అవకాశాలు సృష్టించడం, కొత్త ఆవిష్కరణలను ప్రేరేపించడం, దేశీయ డిజిటల్ పర్యావరణాన్ని బలోపేతం చేయడం వంటి లక్ష్యాలను సాధిస్తుంది.

**- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం**

### ఉగ్రవాదుల హస్తం

రోడ్డు, రైలు, విమాన, నీటి మీద ప్రయాణాలలో ప్రతిక్షణం అప్రమత్తంగాలేకపోతే జరిగే పరిణామాలు చాలా బాధకరంగా ఉంటాయి. ఈకోణంలోచూస్తే ఢిల్లీలో సంభవించిన కారు బాంబు పేలుళ్లలో చుట్టుపక్కల ఉన్న వాహనాలు కూడా దగ్ధమై పోయాయంటే ఆ విస్ఫోటనం ఎంత తీవ్రమైనదోఅర్థమవుతున్నది. ఎనిమిదిమంది ప్రాణాలు హరించుకుపోయాయి. ఇదిఉగ్రవాదచర్యా లేక మరొకటా అన్నది ఇంకా పరిశోధనలో ఉన్నదట.

**- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్**

### అసంఘటిత కార్మికులకు రక్షణ కవచం

ప్రస్తుతం డిజిటల్ యుగంలో గిగ్ వర్కర్లు అనగా స్వతంత్రంగా పనిచేసే కార్మికులు సమాజంలో ఒక ప్రధాన శక్తిగా మారుతున్నారు. ఫుడ్‌డెలివరీ బాయ్స్, క్యాబ్ డ్రైవర్లు, ఆన్‌లైన్ సర్వీస్ ప్రొవైడర్లు వంటి వేలాది మంది యువకులు ఈ వర్గానికి చెందుతారు. వీరు ఉద్యోగసంబంధ భద్రత, ఆరోగ్య బీమా, పింఛన్ వంటి సామాజిక రక్షణలకతీతంగా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం 'గిగ్ వర్కర్స్ బిల్లు'ను తీసుకురావడానికి ప్రయత్నించడం ఒక చారిత్రాత్మక నిర్ణయం అని చెప్పాలి. ఈ బిల్లుతో గిగ్‌వర్కర్లకు కనీస వేతనం, బీమా సదుపాయాలు, ప్రమాద భద్రత, పింఛన్ లాంటి హక్కులు అందించే దిశగా చర్యలు చేపట్టబోతున్నది. ఈచట్టం అమలులోకివస్తే, గిగ్ వర్కర్లు తమ సేవలకు సరైన గుర్తింపు పొందడమేకాక, వారి జీవన భద్రత కూడా బలపడుతుంది. ప్రస్తుతానికి ఈవర్గం కార్మికులు రోజుకు ఎన్నోగంటలు పనిచేసినా, ఆదాయం స్థిరంగా ఉండదు.

**-తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి**

### సరస్వతి నిలయాలా.. వ్యాపార కేంద్రాలా?

అమలు కాని విద్య హక్కుచట్టం. ఒక్కొక సెక్షన్‌లో 50 మంది విద్యార్థులు, సరిపడలేని టీచర్లు. ప్రతియేటా 2సార్లు నిర్వహించని పేరెంట్ మీటింగ్స్, అసలు తెలంగాణలో విద్య కమిషన్ వున్నదా? ప్రైవేట్ స్కూల్ ఫీజునియంత్రణ చట్టం అమలు ఏది? తెలంగాణ విద్య కమిషన్ బిల్లు పాస్ కావాలంటే ఇంకెన్ని సంవత్సరాలు పడుతుంది? ఇవ్వన్నీ సగటు పేద, మధ్య తరగతి తల్లిదండ్రులు అడుగుతున్న ప్రశ్నలు. ట్యూషన్ ఫీజు, ఇతరత్రా ఫీజులను ముందే తప్పనిసరిగా మొత్తం ఒకేసారి యాభై వేల కట్టిన తర్వాతే తెలంగాణ ఎస్‌ఎస్సి బోర్డు పరీక్షల ఫీజు 125 రూపాయలు కట్టాలని నియమాలు పెట్టడంతో తల్లిదండ్రులు దిక్కుతోచని పరిస్థితిలో వున్నారు.

**- పొద్దుటూరి జగదీశ్వర్, కరీంనగర్ జిల్లా**

### మౌలిక సదుపాయాలు కల్పించాలి

నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో మురికి కాలువలు శుభ్రం చేయడం లేదు. రోడ్లపై గుంతలు ఉన్నాయి. మిషన్ భగీరథ పైప్ లైన్లు పగిలిపోయాయి. వీధి దీపాలు వెలగడం లేదు. గ్రామ కార్యదర్శులు, అధికారులు కార్యాలయాలకు పరిమితం అవుతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి..

**-పుట్నూరి రాం నర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా**

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఈ సమాజం మత్తు వదిలేదెప్పుడు?

సీపతి వినయ్

చైతన్యమే మార్పుకు మార్గం, దేశం అభివృద్ధి చెందాలంటే యువత జాగ్రత్తగా, సృజనాత్మకంగా ముందుకు సాగాలి. కానీ నేటి కాలంలో ఆ యువశక్తిలో ఒక ముఖ్యమైన భాగం మత్తు పదార్థాల బారినపడుతోంది. ఇది శరీరాన్ని మాత్రమే కాదు, మనసును, కుటుంబాన్ని, భవిష్యత్తును సైతం నశింపజేస్తున్న నిశ్శబ్ద వ్యాధిగా మారింది. అందుకే మత్తు పదార్థాల నిర్మూలన ఇప్పుడు సామాజిక బాధ్యతగా, ప్రభుత్వ ప్రాధాన్యంగా నిలవాలి. మత్తు పదార్థాల ముప్పు పెరుగుతోంది. ప్రతీ రోజు వార్త పత్రికలో డ్రగ్ కేస్, గంజాయి స్వాధీనం, మద్యం మాఫియా వంటి శీర్షికలు కనబడటం సర్వసాధారణమవుతోంది. ఇది కేవలం చట్టవిరుద్ధ చట్రంలో జరిగే వ్యాపారం మాత్రమే కాదు, ఇది మన సమాజపు నాడిని నశింపజేస్తున్న మెత్తని విపత్తు. అసలు ప్రమాదం ఎక్కడంటే, ఈ వ్యసనం మొదట వినోదంగా, తర్వాత అలవాటుగా, చివరికి జీవన విధానంగా మారిపోతుంది. పాఠశాలల పిల్లల నుండి కళాశాల యువత వరకు, పట్టణ కార్మికుల నుండి గ్రామ కూలీల వరకు ఎవరూ దీనికి పూర్తిగా దూరంగా లేరు. మొదట పొగాకు, సిగరెట్, బీడీతో మొదలు పెట్టిన వారు క్రమంగా మద్యం, గంజాయి, డ్రగ్‌లు వంటి ఘోర మత్తు పదార్థాల వైపు వాలుతున్నారు. ఈ వ్యసనం కేవలం వ్యక్తి ఆరోగ్యానికే కాదు, కుటుంబాల ఆర్థిక స్థితికి విపత్తుగా మారింది. ఆరోగ్య నాశనం, ఆర్థిక పతనం మత్తు పదార్థాలు మన ఆరోగ్యవ్యవస్థలో ప్రమాదకరమైన మార్పులను కలిగిస్తాయి. కాలేయం దెబ్బతినటం, ఊపిరితిత్తుల పనితీరు తగ్గిపోవటం, రక్తపోటు, హృద్రోగాలు, మానసిక క్షోభలు ఇవన్నీ మత్తు వ్యసనంతో వచ్చే దుష్పరిణామాలు. శారీరకంగా బలహీనత మాత్రమే కాదు, బుద్ధి, నిర్ణయం, ఆలోచనలను మత్తు నాశనం చేస్తుంది. మత్తులో నేరాలు, హింస, రోడ్డు ప్రమాదాలు పెరుగుతాయి. ఈ మత్తు సామాజిక భద్రతకే సవాలుగా నిలుస్తోంది. ఆర్థికంగా కూడా మత్తు పదార్థాల వినియోగం హానికారకం. దినసరి కూలీ సంపాదనలో పెద్ద భాగం మత్తుకే వెళ్తుంది. కుటుంబాలు అప్పుల్లో పడతాయి. పిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు అన్నీ బలిపీఠంపై వేయబడతాయి. దేశ సంపదను సృష్టించాల్సిన యువతే తాను సృష్టించిన విష బంధంలో చిక్కుకుంటుంది. భారతదేశంలో ఎన్‌డిపిఎస్ చట్టం (1985) మత్తు పదార్థాల ఉత్పత్తి,



సరఫరా, దాచివేత, వినియోగంపై కఠిన చర్యలను నిర్దేశిస్తుంది. కానీ వాస్తవంలో ఈ చట్టం ఒక్కటే సరిపోదు, చట్టం భయంతో కొద్దిమందిని నియంత్రించవచ్చు కానీ ప్రయోజనకర మార్పు తెచ్చేది ప్రజల చైతన్యమే. అందుకే ప్రతి విద్యా సంస్థలో మత్తు వ్యతిరేక క్లబ్‌లు ఏర్పరచాలి. విద్యార్థుల్లో సేవా భావం, ఆరోగ్య చైతన్యం పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రభుత్వం, పోలీసు శాఖలు మాత్రమే కాకుండా ఉద్దేశపూర్వకంగా పని చేసే స్వచ్ఛంధ సంస్థలు కూడా ఈ వ్యసన నిర్మూలన యుద్ధంలో భాగస్వాములవ్వాలి. మత్తు వ్యసనం ఎక్కువగా కుటుంబ నిర్లక్ష్యంతో ప్రారంభమవుతుంది. తల్లిదండ్రులు పిల్లలలో ఏర్పడే భావోద్వేగ మార్పులను గుర్తించడం చాలా ముఖ్యం. స్నేహంగా మాట్లాడటం, సహనంగా వినడం, సమస్యలపై బోధించడం ఇవే సరైన మార్గాలు. పిల్లల పట్ల నియంత్రణ కంటే చైతన్యం, ఒత్తిడి కంటే ప్రేమ ఉత్తమ పరిష్కారం. సమాజ స్థాయిలో, ముఖ్యంగా గ్రామాలలో, కాలనీల్లో మత్తు వ్యతిరేక కమిటీలు ఏర్పరచవచ్చు. వయోవృద్ధులు యువతతో తరచూ చర్చలు జరపాలి. మత్తు వ్యసనంతో బాధపడుతున్నవారిని విడిచిపెట్టకుండా సమాజం తిరిగి వారిని మంచి దారిలో నడిపించాలి. వారిని తక్కువచూపు చూడకుండా, కొత్త జీవితానికి ప్రేరణనివ్వాలి. టెలివిజన్, సినిమా, సోషల్ మీడియా ఇవన్నీ ప్రజల ఆలోచనలపై ప్రభావం చూపుతాయి. ఈ వేదికల్లో మత్తును ఆసక్తిగా, ఫ్యాషన్‌గా చూపించడం తగ్గించాలి. బదులుగా మత్తు వ్యసనం భయంకర ఫలితాలను నిజ జీవిత ఉదాహరణలతో చూపాలి. విశ్వవిద్యాలయాలు, గ్రామీణ పాఠశాలలు, పోలీసు శిక్షణ సంస్థలు కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే తర్వాత ఫలితాలు వస్తాయి. యువతకు క్రీడలు, యోగా, వాలంటీర్ సేవా కార్యక్రమాల మీద దృష్టిపెట్టే అవకాశం ఇవ్వాలి. ఈ మార్పే మత్తు రహిత జీవితానికి మూలం అవుతుంది. భవిష్యత్ దిశమత్తు పదార్థాలను నిర్మూలించడం కోసం చట్టం, అవగాహన, సమాజం సహకారం ఈ మూడు వర్గాల ఐక్యత అవసరం. చట్టం నియంత్రణ ఇస్తుంది, సమాజం సుస్థిర మార్పు తేగలదు, అవగాహన ఆత్మబలం ఇస్తుంది. ఈ మూడు కలిసినప్పుడే మత్తు వ్యసనం లేని ఆత్మగౌరవ భారతం నిర్మించవచ్చు. మన యువతను రక్షించడం అంటే దేశ భవిష్యత్తును కాపాడడం. ప్రతి పాఠశాల, కుటుంబం, మీడియా, ప్రభుత్వం అందరూ ఈ యుద్ధంలో భాగస్వాములు కావాలి. మత్తును విరమించి ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని ప్రతిజ్ఞ చేయడం సమాజ పట్ల మన కర్తవ్యం. నేటి అవసరం కొద్దిపాటి నినాదాలు కాదు, దీర్ఘకాల చైతన్యం. అందుకే మనం అందరం ఒకే మాట చెప్పాలి మత్తు లేని మనసు, మత్తు లేని సమాజం, మత్తు లేని భారతం. అదే మన నిజమైన స్వాతంత్ర్యం. ●

# 'ఎస్కపేడ్' సక్సెస్

## అంగారకుడి దిశగా సాగుతున్న ప్రయాణం

### మార్స్‌పై వాతావరణాన్ని పరిశీలించేందుకు నాసా ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు



**వాషింగ్టన్, నవంబరు 14:** అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మార్క్ మిషన్ 'ఎస్కపేడ్' ప్రయోగం విజయవంతమైంది. అపరకుబేరుడు, అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్‌కు చెందిన 'బ్లూ ఆర్జిన్'కు చెందిన జంబో రాకెట్ అంతరిక్ష నౌకను నింగిలో ప్రవేశపెట్టింది. తర్వాత సదరు రాకెట్ విజయవంతంగా భూమిని చేరింది. వాతావరణ సమస్యలు, సౌర తుపాను కారణాలతో కొన్ని రోజులుగా వాయిదా పడుతూ వస్తున్న 'ఎస్కపేడ్' మిషన్ ఎట్టకేలకు గురువారం అంగారకుడి దిశగా తన ప్రయాణాన్ని ప్రారంభించింది. ఫ్లోరిడా తీరంలో కేప్ కెనవెరల్ స్పేస్ స్టేషన్ నుంచి అతిశక్తివంతమైన రాకెట్ అయిన 'న్యూ గ్లెన్'తో అంతరిక్ష నౌక ఆకాశంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రయోగంతో 321 అడుగుల భారీ రాకెట్ అయిన 'న్యూ గ్లెన్'.. రోబోటిక్ మార్స్ సైన్స్, భారీ వాణిజ్య రాకెట్లకు సంబంధించి కొత్త శకానికి నాంది పలికింది. 'ఎస్కపేడ్'ను నాసా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టడానికి గల కారణం ఈ మిషన్‌లో రెండు ఉపగ్రహాలు ఉండడమే. బ్లూ, గోల్డ్ పేర్లు కలిగిన ఈ ఉపగ్రహాలు అంగారకుడి వాతావరణాన్ని పరిశీలించనున్నాయి. అంగారక గ్రహం ఎలా తన వాతావరణాన్ని కోల్పోయిందో ఇవి పరిశోధించనున్నాయి. మార్స పరిణామం, నివాసయోగ్యతకు సంబంధించి అర్థం చేసుకోవడానికిఈ ప్రయోగం ఉపయోగపడనుంది. అంతేకాకుండా ఈ ఉపగ్రహాలు మార్స్ అయస్కాంత క్షేత్రం, ప్లాస్మా వాతావరణాన్ని శోధించనున్నాయి. బిలియన్ల యేళ్ల కొద్ది నిగూఢంగా ఉన్న డేటాను ఇవి సేకరించనున్నాయి.

'ఎస్కసేడ్' అంతరిక్ష వాహక నౌక ఒక యేడాదిపాటు భూకక్ష్యలో తిరుగుతూ 2027 నాటికి అంగారకుడి కక్ష్యలోకి చేరనుంది. ఒకసారి మార్స్ కక్ష్యలోకి ప్రవేశించగానే బ్లూ, గోల్డ్ ఉపగ్రహాలు పనిచేయడం ప్రారంభిస్తాయి. ప్రయోగం తర్వాత జంబో రాకెట్ అయిన 'న్యూ గ్లెన్' తిరిగి భూమిని చేరింది. అట్లాంటిక్ సముద్రంలోని రికవరీ షిప్ జాక్లయిన్‌పై సురక్షితంగా దిగింది. దీంతో బ్లూ ఆర్జిన్ చరిత్రలో ఈ ప్రయోగం ఒక మైలురాయిగా మిగిలింది. ఇప్పటి వరకు ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్‌కు మాత్రమే రాకెట్ల రీయూజబుల్ టెక్నాలజీ ఉంది. తాజాగా 'బ్లూ ఆర్జిన్' ఆ మార్క్‌ను పొందింది. దీంతో స్పేస్ ఎక్స్‌కు బ్లూ ఆర్జిన్ పోటీదారుగా మారింది.

# పడిలేచిన కెరటం చిరాగ్‌పాశ్వాన్!

### ఒక్కసీటునుంచి 75% స్ట్రైక్‌రేట్ సాధించిన యువకెరటం



**పాట్నా, నవంబరు 14:** ప్రధానిమోడీకి హనుమంతుడి లాంటివాడినని ఆయనకు విధేయుడిగానే కొనసాగుతానని ముందునుంచి చెపుతూ వస్తున్న ఎల్జేపీ పాశ్వాన్ పార్టీ అధినేత చిరాగ్‌పాశ్వాన్ ఒక్కసీటునుంచి పడిలేచి ఏకంగా 22 స్థానాలు సాధించిన అధినేతగా నిలిచారు. బీహార్‌ప్రభుత్వం ఏర్పాటులో ఇపుడు కీలకంగా కొనసాగుతున్నారు. ముందునుంచి కూడా పాశ్వాన్‌కుటుంబం మోడీకి అండగానే నిలిచింది. రాముడికి ఆంజనేయుడిగా ఆనాడు రామ్‌విలాస్‌పాశ్వాన్ నిలిస్తే ఇపుడు చిరాగ్‌పాశ్వాన్‌కూడా అదే విధంగా కొనసాగారు. ఒక్కసీటుకే పరిమితమై రాజకీయాల్లో వెనక్కి నెట్టేసారని భావించిన చిరాగ్‌పార్టీ ఇపుడు ఏకంగా 22 స్థానాలు నిలబెట్టుకుని తన సత్తాను చూపించింది. ఈ విజయంతో చిరాగ్‌పై ఉన్న "ఓట్ కట్టర్" అనే ముద్ర పూర్తిగా తుడిచిపెట్టుకునిపోయింది. ఎన్డీయే కూటమిలోని బిజెపి జెడియులతోకలిసి పోటీచేసిన ఎల్జేపీఆర్వీపీ పార్టీ మంచి పనితీరుచూపించింది. పాట్నాలోని రాజకీయ సమీకరణాలనుపూర్తిగా మార్చివేసింది. 2020 ఎన్నికలతోపోలిస్తే చిరాగ్‌కు అతిపెద్ద రాజకీయ మలుపుగా నిలిచింది. ఆనాటి ఎన్నికల్లో చిరాగ్ 137 స్థానాల్లో పోటీచేసినా ఒకే సీటు గెలిచారు. అప్పటి సీఎం నితీష్‌కుమార్‌ను టార్గెట్‌చేసుకుని చేసిన ప్రచారం జెడియు ఓట్లను సమూలంగా చీల్చివేసింది. దీనితో ఆపార్టీ బలం 71 నుంచి 43స్థానాలకు పడిపోవడంతో చిరాగ్ కీలకం అయ్యారు. అయితే ఈసారి ఎల్జేపీ కేటాయించిన 29 స్థానాల్లో 22 స్థానాల్లో గెలిచి తన టార్గెట్, సత్తాను నిరూపించింది. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, బాబా పశుపతినాథ్ పరాస్‌తో చీలిక తర్వాత చిరాగ్ రాజకీయంగా తన బలం క్రమేపీ పునరుద్ధరించుకోగలిగారు. ఎన్నికల సంఘం పార్టీగుర్తును పేరును సైతం హోల్డ్‌లో ఉంచింది. ఆదశలోనే కొత్తపార్టీని స్థాపించి తన తండ్రి వైభవాన్ని కొనసాగించారు. 43 ఏళ్ల చిరాగ్ గతంలో నితీష్‌కుమార్‌పైనే తన అభ్యంతరాలని, ప్రధానిమోడీ లేదా బిజెపితో కానేకాదని స్పష్టంచేసారు. అయితే ఈ ఎన్నికల్లో ఆయన వైరాన్ని పక్కనపెట్టారు. పార్టీ ఉత్తర, మధ్య, దక్షిణ బీహార్‌లలోని బహదూర్‌గంజ్, గోవింద్ గంజ్, మహువా, భక్తియార్‌పూర్‌వంటి నియోజకవర్గాల్లో తన సత్తాను చూపించింది.

# 95సార్లు ఓడిపోయి రికార్డు సాధించిన రాహుల్

### బీహార్ ఎన్డీయే విజయంపై బిజెపి సెటైర్లు



**న్యూఢిల్లీ, నవంబరు 14:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కూటమి చితికిలపడిపోయింది. 243 అసెంబ్లీ స్థానాలకు గానూ 30 స్థానాల్లో కూడా ప్రభావంచూపించలేదు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ప్రభంజనం సృష్టించింది. మూడింట రెండు వంతుల మెజారిటీతో దూసుకుపోయింది. ఏకంగా 200కిపైగా స్థానాల్లో గెలిచింది. ఇక ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష కూటమి ఘోర పరాభవం కావడంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లక్ష్యంగా బీజేపీ నేతలు సెటైర్లు వేస్తున్నారు. రాహుల్ ఇప్పటి వరకూ 95 ఎన్నికల్లో ఓడిపోయారంటూ ఎద్దేవా చేస్తున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. 2004 నుంచి 2025 వరకూ దేశంలో జరిగిన ఎన్నికల్లో రాహుల్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ దాదాపు 95 ఎన్నికల్లో ఓడిపోయిందని బీజేపీ నేత అమిత్ మాలవీయ అన్నారు. 'ఇది రాహుల్ గాంధీకి మరో ఎన్నిక, మరో ఓటమి. ఈ ఓటమితో రాహుల్ 95 సార్లు ఓడిన రికార్డును కైవసం చేసుకున్నారు. ఎన్నికల ఓటముల్లో స్థిరత్వానికి అవార్డులు ఉంటే అవన్నీ రాహుల్‌కే దక్కుతాయంటూ మాలవీయ ఎక్స్ పోస్టులో ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ఈ పోస్టు వైరల్ అవుతోంది. కాగా, దేశంలో ఓట్ల చోరీ జరిగిరందంటే రాహుల్ గత కొంతకాలంగా తీవ్ర ఆరోపణలు చేస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీహార్ ఎన్నికల్లో 'ఓట్ చోరీ' అస్త్రంగా బరిలోకి దిగారు. ఎన్నికలకు ముందు దాదాపు 23 జిల్లాల పరిధిలో 16 రోజులపాటూ 'ఓటర్ అధికార్ యాత్ర' చేపట్టారు. తమను ఓడించేందుకు బీజేపీ, ఎన్నికల సంఘం కుమ్మక్కై కుట్రలు చేస్తున్నాయంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ 'ఓట్ చోరీ' ప్రభుత్వం అంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో జానపద గాయని సంచలనం

### 25 ఏళ్లకే ఆలినగర్ ఎమ్మెల్యేగా మైథిలీ ఠాకూర్ విజయం



**ఆలినగర్,(బీహార్), నవంబరు 14:** ఆధ్యాత్మిక, జానపద గీతాలను ఆలపిస్తూ సోషల్‌మీడియాను కుదిపేసిన మైథిలీ ఠాకూర్ ఇప్పుడు బీహార్ రాజకీయాల్లో సంచలన రికార్డు నెలకొల్పారు. బీహార్ అసెంబ్లీకి ఎన్నికైన 25 ఏళ్ల అతిపిన్న వయస్కురాలిగా నిలిచారు. మైథిలీ ఠాకూర్ అలీనగర్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా రంగంలోకి దిగిన ఆమె ఆర్జేడీ దిగ్గజ నేత వినోద్ మిశ్రాను 11 వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఓడించారు. దాంతో తొలిసారి బీహార్ అసెంబ్లీలో అడుగు పెట్టబోతున్నారు. వాస్తవానికి 2008లో అలీనగర్ నియోజకవర్గం ఏర్పడిన తర్వాత బీజేపీ ఇక్కడ తొలిసారి జయకేతనం ఎగురవేసింది. ఇన్‌స్టా, యూట్యూబ్‌లో కలిపి ఆమెకు 1.1 కోట్ల మంది ఫాలోవర్స్ ఉన్నారు. ఇక ఫేస్‌బుక్‌లో అయితే 1.4 కోట్ల మంది ఆమెను అనుసరిస్తున్నారు. 2024లో శబరి మీద పాడిన ఆమె పాట ప్రధాని మోదీని ఆకర్షించింది. ఆమెపై ప్రశంసల జల్లు కురిపించారు. మైథిలీ ఠాకూర్ 2000 జూలై 25న మధుబనిలోని బేనిపట్టిలో జన్మించారు. ఆమె తండ్రి రమేశ్ ఠాకూర్ శాస్త్రీయ సంగీతకారుడు, గాయకుడు.



# ఉప ఎన్నికల్లో కొంత భేదం, కొంత మోదం

### బిజెపికి జమ్మూకశ్మీర్‌లో గెలుపు, రాజస్థాన్‌లో ఓటమి
### ఆయా రాష్ట్రాల్లో అధికార పార్టీలదే హవా

**న్యూఢిల్లీ, నవంబరు 14:** జమ్మూకాశ్మీర్‌తోపాటు ఏడు రాష్ట్రాల్లో 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో బిజెపికి తీపి విజయాలు, చేదు ఓటములు లభించాయి. ఉప ఎన్నికలు జరిగిన 8 స్థానాల్లో బిజెపి రెండు స్థానాల్లో విజయం సాధించగా, కాంగ్రెస్ రెండు సీట్లు చేజిక్కించుకుంది. రాజస్థాన్‌లోని సిట్టింగ్ స్థానాన్ని బిజెపి చేజార్చుకోగా, కాంగ్రెస్ విజయం సాధించింది. అలాగే తెలంగాణలో బిఆర్ఎస్ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. తెలంగాణలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి డిపాజిట్ కోల్పోవడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ అసెంబ్లీ నియోజకవర్గం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ పరిధిలోనిది. జమ్మూకాశ్మీర్‌లోని నగ్రోటాలో బిజెపి సిట్టింగ్ స్థానం తిరిగి కైవసం చేసుకుంది. దేవేందర్ సింగ్ రాణా మరణంతో ఆ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించగా, అతని కుమార్తె దేవ్‌యాని రాణా 24,647 ఓట్ల తేడాతో జమ్మూకాశ్మీర్ నేషనల్ పాంథర్స్ పార్టీ అభ్యర్థి హర్ష్ దేవ్ సింఘ్‌పై విజయం సాధించారు. మరోవైపు అధికార నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) సిట్టింగ్ స్థానం 'బుద్గామ్'లో పరాజయం పాలైంది. ఇక్కడ పిడిపి అభ్యర్థి అగా సయ్యద్ ముంతాజిర్ 4,478 ఓట్లతో గెలుపొందారు. ఒడిశాలో నుపాడ స్థానాన్ని అధికార బిజెపి తిరిగి నెలబెట్టుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి ఘసి రామ్ మాజీపై 83,748 ఓట్ల తేడాతో బిజెపి అభ్యర్థి జయ్ ధోలకియా విజయం సాధించాడు. రాజస్థాన్‌లో అధికార బిజెపి సిట్టింగ్ స్థానం "అంటా"లో 15,612 ఓట్లతో ఓడిపోయింది. ఇక్కడ ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థి ప్రమోద్ జైన్ విజయం సాధించారు. పంజాబ్‌లో టర్న్‌టరన్ నియోజకవర్గంలో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) మళ్లీ జెండా ఎగరేసింది. శిరోమణి అకాలీదల్ అభ్యర్థి సుఖ్వీందర్ కౌర్‌ను 12,091 ఓట్ల తేడాతో ఆప్ అభ్యర్థి హర్మీత్ సింగ్ సంధు ఓడించాడు. తెలంగాణలోని జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించాడు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో నిర్వహించిన ఉప ఎన్నికల్లో ఆ పార్టీ తరఫున దివంగత గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత పోటీ చేయగా, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,729 ఓట్లతో విజయం సాధించాడు. జార్ఖండ్‌లో అధికార జెఎంఎం తన సిట్టింగ్ స్థానం ఘట్‌శిలను తిరిగి నిలబెట్టుకుంది. ప్రతిపక్ష బిజెపి అభ్యర్థి బాబులాల్ సొరేన్‌పై 38,601 ఓట్ల తేడాతో జెఎంఎం అభ్యర్థి సోమేష్ చంద్ర సొరేన్ విజయం సాధించాడు. మిజోరంలో ఎంఎన్ఎఫ్ అభ్యర్థి డా. ఆర్.లలాథంగ్లియానా 562 ఓట్ల తేడాతో జారమ్ పీపుల్స్ మూవ్‌మెంట్ అభ్యర్థి వన్‌లాల్‌సైల్వోను ఓడించాడు. మొత్తంగా ఉప ఎన్నికల ఫలితాల తీరును పరిశీలిస్తే,

రాజస్థాన్, జమ్మూకాశ్మీర్ మినహా ఆయా రాష్ట్రాల్లోని అధికార పార్టీ అభ్యర్థులే విజయం సాధించారు. రాజస్థాన్‌లో అధికార బిజెపి సిట్టింగ్ స్థానాన్ని చేజార్చుకోగా, కాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ తన స్థానాన్ని ప్రతిపక్ష పిడిపికి అప్పగించింది.



# బుద్గాంలో సిఎం ఒమర్ అబ్దుల్లాకు షాక్.. పిడిపి అభ్యర్థి విక్టరీ

**శ్రీనగర్, నవంబరు 14:** జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లాకుషాక్ ఎదురైంది. గత ఏడాది ఆయన రాజీనామా చేసిన కంచుకోట బుద్గామ్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ ఓడిపోయింది. పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిగా సయ్యద్ ముంతాజీర్ ఈ స్థానాన్ని గెలుచు కున్నారు. గత ఏడాది జరిగిన జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో కుటుంబానికి కంచుకోట అయిన గండేర్‌బాల్‌తో పాటు పార్టీ కంచుకోట బుద్గామ్‌లో ఒమర్ అబ్దుల్లా పోటీ చేశారు. రెండు స్థానాల్లో గెలుపొందడంతో బుద్గామ్ స్థానానికి రాజీనామా చేశారు. కాగా, నవంబర్ 11న బుద్గామ్‌తోపాటు నగ్రోటాకు ఉప ఎన్నికలు జరిగాయి. శుక్రవారం వెలువడిన ఫలితాలు సీఎం ఒమర్ అబ్దుల్లాకు షాక్ ఇచ్చాయి. మెహబూబా ముఫ్తీ నేతృత్వంలోని పీడీపీ అభ్యర్థి అగా సయ్యద్ ముంతాజీర్ బుద్గామ్‌లో విజయం సాధించారు.

# బీహార్‌లో కాంగ్రెస్ మరింత పతనం

### - 2020కంటె తక్కువగా సీట్లు, ఓట్లు - పనిచేయని రాహుల్ ఓట్ చోరీల ప్రచారం
### - తాజా ఫలితాల్లో 6 సీట్లు మాత్రమే - 8.75 శాతానికి పడిపోయిన ఓట్లు

**పాట్నా, నవంబరు 14:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో అత్యంత ఘోరపరాభవం కాంగ్రెస్‌కు ఎదురైంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి, ప్రత్యేకించి ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి భారీ షాక్ ఇచ్చాయి. బీజేపీ ఓట్లను దొంగిలిస్తోందంటూ రాహుల్ చేపట్టిన ఓటర్ అధికార్ యాత్ర పూర్తిగా విఫలమైంది. పోటీ చేసిన 61 స్థానాల్లో కాంగ్రెస్ కేవలం 6 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. ఈ ఏడాది ఆగస్టులో రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర' ప్రారంభించారు. సుమారు 1,300 కిలోమీటర్ల మేర 25 జిల్లాల్లోని 110 నియోజకవర్గాల గుండా ఈ యాత్ర సాగింది. అయితే, యాత్ర సాగిన ఒక్క నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీయకపోవడం గమనార్హం. గతంలో రాహుల్ చేపట్టిన 'భారత్ జోడో' యాత్ర 2023 తెలంగాణ, 2024 లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి మేలు చేశాయని భావించినప్పటికీ, బీహార్‌లో ఆ మ్యాజిక్ పనిచేయలేదు. ఎన్నికల జాబితా సవరణల పేరుతో బిజెపి ఓట్లను తొలగిస్తోందన్న రాహుల్ ఆరోపణలను బీహార్ ఓటర్లు విశ్వసించలేదని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికి తోడు, మహాఘట్‌బంధన్‌లో ఐక్యత లేకపోవడం, తేజస్వి యాదవ్‌ను సిఎం అభ్యర్థిగా ప్రకటించడంలో కాంగ్రెస్ సంశయించడం, ఉమ్మడి ప్రచార వ్యూహం కొరవడటం వంటి అంశాలు కూడా ఓటమికి ప్రధాన కారణాలుగా విశ్లేషకులు భావిస్తున్నారు. యాత్రతో కార్యకర్తల్లో వచ్చిన ఉత్సాహం ప్రచారం ముగిసే నాటికి నీరు గారి పోయింది. 2020 ఎన్నికలతో పోలిస్తే... ఓట్లు, సీట్ల పరంగా కాంగ్రెస్ పార్టీ చాలా దిగజారి పోయింది. 2020లో 27శాతం ఓట్లతో 21 స్థానాల్లో విజయం సాధించగా, ఈ సారి 8.75శాతం ఓట్లు రాగా 6 స్థానాల్లో గెలు పొందింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 22.2 శాతం ఓట్లు పొంది 3 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ గణనీయంగా బీహార్‌లో చతికిలపడిపోతోంది. ప్రతి ఎన్నికల్లోనూ ఓట్లు, సీట్ల పరంగా తగ్గుతూ వస్తోంది.


VIJAYAWADA MUNICIPAL CORPORATION

'E' Procurement Notice No.33/VMC/CDB/2025-26, Dt.14-11-2025

Roads, Drain, Culvert, Water supply, Motors, repairs, (Total 33 works)-Est. Amount Rs 426.74 Lakhs.

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in.

S/d-
For COMMISSIONER


# పార్టీలను గెలిపించి సొంతింట్లో ఓటమి చవిచూసిన ప్రశాంత్‌కిశోర్



**పాట్నా,నవంబరు 14:** దేశంలో ప్రధాన రాష్ట్రాల ఎన్నికల్లో రాజకీయ పార్టీల విజయాల్లో కింగ్‌మేకర్‌గా నిలిచి ఆపార్టీలు ప్రభుత్వం ఏర్పాటుకు ఎంతో దోహదంచేసిన ఐపాక్ అధినేత, జన్‌సురాజ్‌పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్‌కిశోర్ సొంతరాష్ట్రంలో మాత్రం చతికిల పడ్డారు. పోటీచేసిన స్థానాల్లో ఏ ఒక్కస్థానాల్లోను విజయం సాధించలేకపోయారు. బీహార్‌లోని అన్ని 243 స్థానాల్లో తన అభ్యర్థులను పోటీకి దించారు. వస్తే 150 సీట్లు వస్తాయి లేదంటే పదిస్థానాలు వస్తాయి. రాజకీయ పార్టీల ఓట్లను ఖచ్చితంగా చీల్చగలమన్న ధీమాతో 2022నుంచే జన్‌సురాజ్‌పార్టీని స్థాపించి బీహార్ మొత్తం పాదయాత్రలుచేసారు. అన్నిస్థానాల్లో పోటీచేసినా కేవలం 3.5శాతం ఓట్లతోమాత్రమే సరిపెట్టుకుంది. బీహార్‌లో కొన్ని స్థానాల్లో మూడోస్థానానికే పరిమితం కావడం గమనార్హం. ఇండియా పొలిటికల్ యాక్షన్ కమిటీ (ఐపాక్)ను స్థాపించి బెంగాల్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, బీహార్‌లోని జెడియు అధినేత నితీష్‌కుమార్, ఆప్ కేజ్రీవాల్‌కు సలహాలు వంటివి ఇచ్చి ఆ పార్టీలు విజయంలో కీలక భూమిక పోషించారు. అంతేకాకుండా ఆయన వ్యూహరచన చేసిన పార్టీలన్నీ కూడా భారీ మెజార్టీస్థాపించి ప్రభుత్వాలను ఏర్పాటుచేసాయి. పార్టీపరంగా కొత్తముఖాలు, నేరచరితలేని, రాజకీయ నేపథ్యంలేని వారిని పరిచయం చేయడం కూడా ఆయనకు మౌనస్ అయింది. అంతేకాకుండా సామాజికవేత్తలు, ఆర్థికవేత్తలు, మేధావులు, మాజీ ఉన్నతాధికారులను ఏకంచేసేందుకు ప్రయత్నాలుచేసినా అవేమీ ఫలించలేదు. విద్య ఆరోగ్యం, ఉద్యోగాలు, వలసలకట్టడిపై హామీలు ఇచ్చారు. అధికారంలోకి వస్తే మద్యపాన నిషేధం ఎత్తివేసి వచ్చే ఆదాయం మొత్తం అభివృద్ధికోసమే ఖర్చుచేస్తామన్నారు. ఆయనసభలకు రోడ్‌షోలకు భారీసంఖ్యలో ప్రజలు హాజరయినప్పటికీ వాటిని ఓట్లుగా మార్చుకోలేకపోయారు. ఎన్నికలకు ముందు కొన్నిచోట్ల పార్టీకేడర్ తిరుగుబాట్లు, చివరిక్షణంలో పార్టీలు మారడం వంటివికూడా జన్‌సురాజ్‌ను దెబ్బతీసాయని చెప్పాలి. ప్రధాన పార్టీలన్నీ కూడా జన్‌సురాజ్‌ను ప్రధాన పార్టీల బి-టీమ్ అంటూ ప్రచారాలుచేసారు.

# అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను క్షమాపణ కోరిన బిబిసి

### పరిహారం చెల్లించేందుకు మాత్రం తిరస్కరణ

**వాషింగ్టన్, నవంబరు 14:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ప్రఖ్యాత మీడియా సంస్థ బీబీసీ క్షమాపణలు తెలిపింది. ఆయన డిమాండ్ చేసిన 1 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 8,300 కోట్లు) నష్ట పరిహారాన్ని చెల్లించేందుకు మాత్రం నిరాకరించింది. 2021 జనవరి 6న ట్రంప్ చేసిన ప్రసంగాన్ని తప్పుగా ఎడిట్ చేసి తమ డాక్యుమెంటరీలో చూపించామని అంగీకరిస్తూ, ఈ మేరకు శ్వేతసౌధానికి బీబీసీ ఛైర్మన్ సమీర్ షా స్వయంగా లేఖ రాశారు. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికలకు కొద్ది రోజుల ముందు బీబీసీ తన ఫ్లాగ్‌షిప్ సిరీస్ పనోరమాలో "ట్రంప్: ఎ సెకండ్ ఛాన్స్?" అనే పేరుతో ఒక డాక్యుమెంటరీని ప్రసారం చేసింది. ఇందులో 2021 జనవరి 6న యూఎస్ క్యాపిటల్ భవనంపై దాడికి ముందు ట్రంప్ చేసిన ప్రసంగానికి సంబంధించిన వీడియోను ఉపయోగించారు. అయితే, దాదాపు గంట వ్యవధిలో ట్రంప్ మాట్లాడిన వేర్వేరు భాగాలను కలిపి, ఒకేసారి మాట్లాడినట్లుగా చూపించారు. ట్రంప్ తన మద్దతుదారులను ఉద్దేశించి "నాతో పాటు కవాతు చేయండి", "పిడికిలి బిగించి పోరాడండి" అన్న మాటలను ఒకే వాక్యంగా ఎడిట్ చేశారు. కానీ, తన మద్దతుదారులు శాంతియుతంగా నిరసన తెలియజేయాలని ఆయన కోరిన భాగాన్ని తొలగించారు. ఈ ఎడిటింగ్ వల్ల ట్రంప్ నేరుగా హింసకు పిలుపునిచ్చినట్లు పొరపాటున అర్థం వచ్చేలా ఉందని బీబీసీ తన ప్రకటనలో అంగీకరించింది. వేర్వేరు భాగాలను కలిపి చూపడం ద్వారా, అది ఒకే ప్రసంగం అనే తప్పుడు అభిప్రాయాన్ని మా ఎడిటింగ్ ఉద్దేశపూర్వకంగా కాకుండానే కలిగించిందని మేము అంగీకరిస్తున్నామని పేర్కొంది. ఈ వివాదం బీబీసీ ప్రతిష్టను దెబ్బతీస్తోందని, బాధ్యత తనదేనని పేర్కొంటూ డైరెక్టర్ జనరల్ టిమ్ డేవి, న్యూస్ చీఫ్ డెబోరా టర్నెస్ తమ పదవులకు రాజీనామా చేశారు.





బ్యాంక్ ఆఫ్ బరోడా
बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

ROSAR బ్రాంచ్, రీజనల్ ఆఫీస్

10-1-44/10&11, పీజె ప్లాజా, 4వ ఫ్లోర్, విఐపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం - 530003 (ఆం.ప్ర). ఫోన్: 0891-2576003

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.

బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్ తరఫున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో ROSAR బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.

అటు తర్వాత, బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్ కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీనత తీసుకోవటమైనది మరియు SARFAESI చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.

కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.

మీ అందరికీ ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

ఋణగ్రహీతల వివరములు: 1. మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్స్: 1. శ్రీ పెనుమర్ల యాదగిరి, 2. శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, 3. శ్రీ యలమంచిలి శ్రీకాంత్, 4. శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి, డి.నెం.13-111-13, ఎఫ్403/3, ఎస్ఆర్ రెసిడెన్సీ, శతాబ్ది నగర్, చినముషిడివాడ, విశాఖపట్నం - 531173. వేరొక చిరునామా: మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్, ఎఫ్ 2, 1వ అంతస్తు, కీర్తనాస్ సుందరం ప్యారడైజ్, డి.నెం.25-3-6, ప్లాట్ నెం.86, వార్డు నెం.134, బ్లాక్ నెం.25, టి.ఎస్.నెం.935, కంచుమర్తి జయ కృష్ణపురం, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్ - 533100. 2. శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, భర్త: శ్రీ పెనుమర్ల యాదగిరి, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్టనర్, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. 3. శ్రీ యలమంచిలి శ్రీకాంత్, తండ్రి: శ్రీ వై. నరసింహారావు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్టనర్, డి.నెం.13-48, దేవరపల్లి, పశ్చిమ గోదావరి జిల్లా - 534313. 4. శ్రీ పెనుమర్ల యాదగిరి, తండ్రి: శ్రీ పి. సుబ్బారావు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్టనర్, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. 5. శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి, భర్త: శ్రీ వై. సతీష్ యతి రాజబాబు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్టనర్, డి.నెం.13-2-221, 13వ వార్డు, మాచర్ల, గుంటూరు - 522426.(ఓవర్ డ్రాఫ్ట్ అకౌంట్ నెం.36560400000105, టెర్మ్‌లోన్ -1 అకౌంట్ నెం.36560600009301 & టెర్మ్‌లోన్ -2 ఖాతా నెం.36560600010848).

| డిమాండ్ నోటీసు తేది: | స్వాధీనత నోటీసు తేది: | స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది: | రూల్ 8(6) నోటీసు తేది: |
|---|---|---|---|
| 02-11-2024 | 4 ఆస్తుల లాంఛనాత్మక స్వాధీనత 3 వేరు వేరు తేదీలలో తీసుకోబడినవి. 1. 25.03.2025 2. 04.04.2025 3. 22.08.2025 | 1. 29.03.2025 2. 08.04.2025 3. 23.08.2025 | 30-09-2025 |

చెల్లించవలసిన మొత్తం: తేది.06.10.2024 నాటికి రూ.1,11,04,468.28 పై (అక్షరాల ఒక కోటి పదకొండు లక్షల నాలుగు వేల నాలుగు వందల అరవై ఎనిమిది రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) + తేది.07-10-2024 నుండి వర్తించని వడ్డీ, లీగల్ మరియు ఇతర ఛార్జీలతో సహా.

స్థిరాస్తి వివరములు:

ఐటమ్ నెం.1: విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ పరిధిలో, యలమంచిలి రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, రాంబిల్లి మండలం యొక్క హరిపురం గ్రామం వద్ద ఎస్.నెం.లు 1-1,1-2,1-4,1-5,1-7,1-8,1-9,1-10,1-11,3-1,3-2,3-3,3-5,3-6 ద్వారా డిటిసిపి ఎల్.పి.నెం.12/2009/వి ఆమోదం పొందిన "సువర్ణ కుటీర్" లే అవుట్ లోని 240 చ॥గ॥లు లేదా 207.12 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.125 యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.126, దక్షిణం: ప్లాట్ నెం.130, పడమర: ప్లాట్ నెం.124, ఉత్తరం: 33 అ॥ల వెడల్పు రోడ్డు.

పైన తెలిపిన ఆస్తి డాక్యుమెంట్ నెం.4546/2013, తేది.21.12.2013 ప్రకారం శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, భర్త: శ్రీ పెనుమర్ల యాదగిరి గారి పేరున రిజిష్టరు అయినది.

ఐటమ్ నెం.2: పశ్చిమ గోదావరి జిల్లా, కొవ్వూరు సబ్ డివిజన్, కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్, దేవరపల్లి మండలం, దేవరపల్లి గ్రామం మరియు పంచాయితీ పరిధిలో, దేవరపల్లి గ్రామం, 10వ వార్డు, ఆర్.ఎస్.నెం.838, 839, C No.1128/2008/R2 LP No.116/2008/R ఆమోదం పొందిన లే అవుట్ లోని 200 చ॥గ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.39 మరియు అందు డి.నెం.10-237 తో గల భవనం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.38, పడమర: పాలకోడేటి పీపుల్ యొక్క భూమి, ఉత్తరం: ప్లాట్ నెం.40.

పైన తెలిపిన ఆస్తి డాక్యుమెంట్ నెం.245/2012, తేది.20.01.2012 ప్రకారం శ్రీ యలమంచిలి శ్రీకాంత్, తండ్రి: శ్రీ యలమంచిలి నరసింహారావు గారి పేరున రిజిష్టరు అయినది.

ఐటమ్ నెం.3: గుంటూరు రెవెన్యూ డిస్ట్రిక్ట్, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, అమరావతి సబ్ డిస్ట్రిక్ట్, అమరావతి మండలం, నరుకుళ్ళపాడు గ్రామ పంచాయితీ ఏరియా, నరుకుళ్ళపాడు గ్రామ డి.నెం.89/3 లోని 0.03 సెంట్లు లేదా 145.2 చ॥గ॥లు లేదా 121.4 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: పోతుపాలెం సుబ్బారావు గారి టాటాకు ఇల్లు, దక్షిణం: 1.1/2 చ॥గ॥ల దారి, పడమర: ఆర్ & బి రోడ్డు, ఉత్తరం: ఇనకొల్లు యోగానందం గారి ఆస్తి.

పైన తెలిపిన ఆస్తి డాక్యుమెంట్ నెం.998/2014, తేది.26.05.2014 ప్రకారం శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, భర్త: శ్రీ పెనుమర్ల యాదగిరి గారి పేరున రిజిష్టరు అయినది.

ఐటమ్ నెం.4: గుంటూరు రెవెన్యూ డిస్ట్రిక్ట్, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, అమరావతి సబ్ డిస్ట్రిక్ట్, అమరావతి మండలం, అమరావతి గ్రామ పంచాయితీ ఏరియా, అమరావతి గ్రామం, రజక బజారు, 4వ వార్డు, సమీప డి.నెం.79 లోని 157.7 చ॥గ॥లు లేదా 132.108 చ॥మీ॥ల విస్తీర్ణం గల యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: సర్కార్ బజారు, దక్షిణం: తోరటి కృష్ణవేణి, పురిపర్తి వెంకాయమ్మ మరియు తురగా నాగేంద్రం వారి కోసం మాత్రమే ఏర్పాటు చేయబడిన మార్గము, పడమర: పురిపర్తి వెంకాయమ్మ మరియు ఇతరుల ఆస్తి, ఉత్తరం: పురిపర్తి వెంకాయమ్మ మరియు ఇతరులు మరియు పెనుమర్ల యాదగిరి వారి కోసం మాత్రమే ఏర్పాటు చేయబడిన మార్గము.

పైన తెలిపిన ఆస్తి డాక్యుమెంట్ నెం.547/2006, తేది.26.04.2006 ప్రకారం శ్రీ పెనుమర్ల యాదగిరి, తండ్రి: శ్రీ పెనుమర్ల సుబ్బారావు గారి పేరున రిజిష్టరు అయినది.

తేది: 30-09-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్, విశాఖపట్నం

# అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టించుకోలేని వైసీపీ నాయకులకు తిరిగే అర్హత లేదు

## - మంత్రి రామానాయుడు

ప్రభాతవార్త పాలకొల్లు : వైసిపి ఐదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలేసి పట్టించుకోలేని వైసిపి నాయకులు ఏ మొఖం పెట్టుకొని ప్రజల వద్దకు వస్తారని.... తిరిగే అర్హత గానీ మాట్లాడే హక్కు గానీ లేదని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మండలం లంకలకోడేరు గ్రామంలో జరిగిన తెలుగుదేశం పార్టీ పాలకొల్లు మండల అనుబంధ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా పూలపల్లి సెంటర్లో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి వేలాదిమంది పార్టీ శ్రేణులతో కలిసి పూలపల్లి, బగేశ్వరం

7వ పేజీలో



పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# నాశిరకం ఉద్యాన వన మొక్కలు సరఫరా చేసే

## అనధికార నర్సరీపై కేసులు నమోదు చేస్తాం

### - జిల్లా ఉద్యానవన అధికారి షాజా నాయక్




**ఏలూరు, నవంబర్, 13: ప్రభాతవార్త :** నాశిరకం ఉద్యాన వన మొక్కలు సరఫరా చేసే అనధికార నర్సరీపై కేసులు నమోదు చేస్తామని జిల్లా ఉద్యానవన అధికారి షాజా నాయక్ హెచ్చరించారు. దెందులూరు మండల ఉద్యానవన శాఖ అధికారులు సిబ్బందికి వచ్చిన సమాచారం మేరకు దెందులూరు మండలం గాలాయగూడెం శివారు సానిగూడెం కు చెందిన పూజారి సతీష్ నర్సరీని గురువారం రాత్రి షాజా నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేసి నాసిరకం కొబ్బరి మొక్కలను తమిళనాడు రాష్ట్రం క్రిష్ణగిరి జిల్లా సంతూర్ గ్రామానికి ఎగుమతి చేస్తున్నట్లు కనుగొని వారిపై దెందులూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా షాజా నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ధ్రువీకరణ పొందిన నర్సరీ నుండి మాత్రమే కొబ్బరి, ఆయిల్ పామ్, మామిడి వంటి ఉద్యానవన మొక్కలు కొనుగోలు చేయాలన్నారు. అనధికార నర్సరీలలో నాసిరకం మొక్కలు లభించడంతో రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని, కావున రైతులు ఈ విషయాన్ని గమనించి తప్పనిసరిగా ప్రభుత్వ ధ్రువీకరణ పొందిన నర్సరీ ల నుండి మాత్రమే మొక్కలు కొనుగోలు చేయాలన్నారు.



# కల్వరి టెంపుల్ ప్రారంభం





తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త: తాడేపల్లిగూడెం జాతీయ రహదారి 216 ఆనుకొని నూతనంగా నిర్మించిన కల్వరి టెంపుల్ ను గురువారం రాత్రి ప్రారంభించారు. తాడేపల్లిగూడెం, పరిసర ప్రాంతాల నుంచి విశ్వాసులు వేలాదిగా తరలివచ్చారు. తొలుత ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, పింటో, గ్రేస్ పింటో, రంగరాజు, చార్లెస్ జాకబ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్వరి టెంపుల్ వ్యవస్థాపకులు డాక్టర్ సతీష్ కుమార్ ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం ప్రాంతంలో కల్వరి టెంపుల్ ప్రారంభించడం శుభ సూచకమన్నారు. విశ్వాసులు ప్రతి ఒక్కరూ ప్రభువైన ఏసుక్రీస్తు బోధనలు అనుసరించాలన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం అభివృద్ధిలో ఏసుక్రీస్తు ఆశీస్సులు కలగాలన్నారు. పిఆర్ఓ అనిల్, విశ్వాసులు, సేవకులు పాల్గొన్నారు.

# స్కూలు ఆటో బోల్తా

## నలుగురు విద్యార్థులకు గాయాలు







**తణుకు, నవంబర్ 14(ప్రభాత వార్త):** తణుకు మండలం దువ్వ గ్రామంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు విద్యార్థులు గాయపడ్డారు. గ్రామానికి చెందిన అను పబ్లిక్ స్కూల్ విద్యార్థులను తరలిస్తున్న ఆటో ప్రమాదవశాత్తు బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు విద్యార్థులు గాయపడగా వీరిలో ఇద్దరిని తణుకు ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందజేస్తున్నారు. గాయపడిన వారిలో చదలవాడ కీర్తి, చదలవాడ అభి ఉన్నారు. శుక్రవారం ఉదయం గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో 12 మంది విద్యార్థులను ఎక్కించుకుని స్కూలుకు బయలుదేరుతూ ఉండగా స్థానిక శివాలయం వద్దకు వచ్చేసరికి ఆటో అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ సమయంలో ఆటో డ్రైవర్ ఫోన్ మాట్లాడుతున్నట్లు దాని గురించి చెప్తున్నారు. స్థానికులు సహకారంతో ఆటోలో విద్యార్థులను బయటకు తీసి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అయితే ఇదే సమయంలో స్థానికులు 108 వాహనానికి ఫోన్ చేయడంతో ఘటనా స్థలానికి చేరుకున్న వాహనాన్ని స్కూలు యాజమాన్యం వెనక్కు పంపించి వేశారు. ప్రమాద విషయాన్ని బయటకు పొక్కనీయకుండా గోప్యంగా వ్యవహరించారు. అయితే సమాచారం తెలుసుకున్న తణుకు రూరల్ పోలీసులు, తణుకు మోటార్ వెహికల్ ఇన్ స్పెకర్ విద్యార్థులు చికిత్స పొందుతున్న ఆసుపత్రికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తణుకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రగతి సాధించాలంటే పుస్తకాలే చదవాలి- ఎమ్మెల్యే నాయకర్

## 58వ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించిన ఎమ్మెల్యే




ప్రభాతవార్త నరసాపురం: నరసాపురం ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములను శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ జాతీయ పతాకావిష్కరణ చేసి ఘనంగా ప్రారంభి%శీ%చారు. ప్రారంభ కార్యక్రమం నకు డాక్టర్ చిన్నమిల్లి శ్రీనివాస్ హెచ్ ఆర్ డి డైరెక్టర్ స్వాగతం పలుకుగా మున్సిపల్ కమిషనర్ అంజయ్య పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదిన పురస్కరించుకునిబాలల దినోత్సవం సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించడం జరిగింది ఎంఈఓ పుష్పరాజ్యం జ్యోతి ప్రజ్వలన చేసారు. ఎమ్మెల్యే నాయకర్పి ల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి.. మీరు బాగా చదువుకోవాలి మీ తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలి మీరు అనుకున్న గోల్ రీచ్ అవ్వాలి లైబ్రరీలో పుస్తకపఠనం అలవాటు చేసుకోవాలి.. నూతన సమాజ నిర్మాణానికి మీరు మంచి పునాది వేయాలంటే మంచి పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పొందుకోవాలి అన్నారు. ఈ గ్రంథాలయం మంచి ఉత్తమ గ్రంథాలయంగాగుర్తింపు పొందింది.. ఉత్తమ గ్రంథాలయాధికారిగా అవార్డు పొందిన గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కె జె ఎస్ ఎల్ కుమారీ ని అభినందించారు. నిర్మాణంలో ఉన్న గ్రంథాలయం పనులు ప్రారంభించడానికి కృషి చేస్తా అన్నారు. ఎంఈఓ పుష్పరాజ్యం మాట్లాడుతూ గ్రంథాలయం సందర్శించి పుస్తకాలు పత్రికలు ఎన్ని ఉన్నాయో లెక్క పెట్టండి చూడండి ఇష్టంగా చదవండి అని పిలుపునిచ్చారు తదనంతరం చిత్రలేఖనం పోటీని డాక్టర్ రాజ్యలక్ష్మి రాష్ట్ర కమిషన్ మాజీ సభ్యురాలు, పుప్పల ఉషా, సిహెచ్ లక్ష్మి, యూకే వనిత క్లబ్ వారు నిర్వహించారు. స్నాక్స్ పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో స్థానిక విద్యాసంస్థలు కేజీఆర్ఎల్ స్కూల్ హెచ్ఎం నల్లమరాజు, వివిధ మున్సిపల్ స్కూల్స్ విద్యార్థిని విద్యార్థులు, కళ్యాణి స్కూల్ విద్యార్థులు, సెంటాన్స్, సన్షైన్ రెసిడెన్షియల్ స్కూల్స్, 150 మంది విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు 29 వవార్డ్ కౌన్సిల ర్



సిర్రకాంతమ్మ,లయన్స్ క్లబ్ నలీనీ దేవి,బాబు రావు, సలాది రామారావు, అనసూయ, పొన్నాడ సుబ్రహ్మణ్యం, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఆత్మూరి రమ,ట్రెజరర్ సమతా కెనడి, భట్టిప్రోలు సత్యనారాయణ, సుధీర్ మోహన్ , సూర్యం బాబు, డాక్టర్ ఆ రే టి అమ్మాజీ, జీవన్, ఎస్సై జయలక్ష్మి, కానిస్టేబుల్స్, బొమ్మిడి కృష్ణమూర్తి, సూర్యనారాయణ ,దుర్గ గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు రేపు గ్రంథాలయము నందు పుస్తక ప్రదర్శన,మాదక ద్రవాలపై అవగాహన, వ్యాసరచన పోటీ,పత్రిక పఠన ముపోటీలు జరుగుతాయని పిల్లలందరూ పాల్గొనవలసిందిగా గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజే ఎస్ ఎల్ కుమారి కోరారు.

# సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఎమ్మెల్యే రాధాకృష్ణ



తణుకు నవంబర్ 14 (ప్రభాతవార్త)విశాఖపట్టణంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ శుక్రవారం పాల్గొన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగ, ఉపాధి కల్పన లక్ష్యానికి నేడు ముందడుగు పడిందని ఈ సందర్భంగా రాధాకృష్ణ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 50 ఎంఎస్ఎంఈ పార్కులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిగాయన్నారు. 38 మెగా పరిశ్రమల్నీ సీఎం ప్రారంభిండం రాష్ట్రానికి గర్వకారణమని చెప్పారు. ఒక్క ఎంఎస్ఎంఈల ద్వారానే 5 లక్షల మంది యువతకు నేరుగా ఉద్యోగాలు లభిస్తాయని ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంకల్పం ఈ ఎంఎస్ఎంఈల ద్వారా నెరవేరుతోందని వెల్లడించారు. పరిశ్రమల ఏర్పాటుతో అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గత పాలకుల వైఖరితో పరిశ్రమలు రాష్ట్రం నుంచి పారిపోతే కూటమి అధికారంలోకి వచ్చాక ఏపీకి చలో చలో అంటూ పెట్టుబడులతో ముందుకు వస్తున్నాయని ఈ సందర్భంగా రాధాకృష్ణ వెల్లడించారు.

# అన్నిటికన్నా చదువే గొప్ప ఆస్తి - అధికారులు వచ్చినప్పుడు సమస్యలు చెప్పాలి

## న్యాయమూర్తి వాసంతి







నరసాపురం ప్రభాతవార్త : ప్రభాతవార్త బాలల దినోత్సవం సందర్భంగా, నర్సాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు 10 వ అధనపు జిల్లా న్యాయ మూర్తి ఎ . వాసంతి స్థానిక ఎన్.టి.ఆర్ కాలనీ లో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం నందు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ముందుగా వసతి గృహాన్ని పరిశీలించారు. బాలికలు నిద్రించే గదులు, స్టడీ రూమ్, వంటశాల, మరుగుదొడ్లు, మంచి నీటి సదుపాయం, మెడికల్, తదితర అంశాలు స్వయంగా పరిశీలించారు. సరైన వసతులు లేకపోవడం, బాత్రూం లు అపరిశుభ్రంగా ఉండడం, కనీసం మౌలిక సదుపాయాలు అయిన మంచి నీటి సరఫరా, నిద్రపోవడానికి కూడా సరిపడినంత స్థలం లేకపోవడం , డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం గుర్తించారు. ప్రభుత్వం ఇస్తున్న మెనూ ప్రకారం ప్రతీ రోజు పిల్లలకు ఆహారం అందిస్తే బాలికలు మంచి ఆరోగ్యంగా ఉంటారని, వార్డెన్ లకు, వంట చేసే వారికి సూచనలిచ్చారు. తదనంతరం మాట్లాడుతూ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిగమించి తల్లిదండ్రులకు మంచి కీర్తిని తీసుకురావాలని, అబద్ధాలు చెప్పకూడదని, జీవితంలో ఎదగాలంటే ధైర్యంగా ఉంటూ, ఏ సమస్య ఉన్నా, ఎంత పెద్ద అధికారులు వచ్చిన ధైర్యంగా ముందుకొచ్చి సమస్యలు చెప్పాలి. భవిష్యత్తు అంతా మీలాంటి వారిదని ఆశీర్వహించారు. చదువే గొప్ప ఆస్తి అన్నారు. గుడ్ టచ్ బాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వి. నాగేశ్వరరావు, ఉచిత న్యాయ సలహాదారులు డి. నరసింహరాజు, పట్టణ మహిళా సబ్ ఇన్స్పెక్టర్ జయలక్ష్మి , ఎ.ఎస్.ఐ సూర్య భాస్కర రావు , పారా లీగల్ వాలంటీర్. ఎన్. రాంబాబు పాల్గొన్నరు.

# పంచాయతీలలో అనాథరైస్డ్ లేఔట్ల పై సమీక్ష సమావేశం



మొగల్తూరు నవంబర్ 14(ప్రభాతవార్త) మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు శుక్రవారం మొగల్తూరు మండలం మరియు నరసాపురం మండలాలలో గ్రామ పంచాయతీలలో ఉన్న అనాథరైస్డ్ లేఅవుట్లపై జిల్లా పంచాయతీ అధికారి రామనాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సమావేశమును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అనాథరైజ్ లేఔట్లను ఎల్ ఎస్ ఆర్ చేయించుకోవటం వలన సదరు లేఔట్ నందు నీటి సరఫరా వీధి దీపాలు మరియు రోడ్లు ఏర్పాటు చేయుటకు వీలు పడుతుందని అదేవిధంగా ఇల్లు నిర్మాణం చేసుకునే వారికి పర్మిషన్ ఇవ్వటం జరుగుతుందని తద్వారా బ్యాంకులోని సదుపాయాలు కూడా పొందవచ్చునని తెలిపినారు ఈ అవకాశాన్ని అనాథరైజ్డ్ లేఔట్ లో ఉన్న యజమానులందరూ సద్వినియోగపరచుకోవాల్సిందిగా చెప్పినారు ఎవరైనాను అనాథరైజ్డ్ లేఔట్లను రెగ్యులరైజేషన్ చేయించుకోకుండా ఉన్న ఎడల హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి రోడ్లను ఆ ప్లాట్లో ఏర్పాటుచేసిన రాళ్లను తొలగించే విధంగా చర్యలు తీసుకొనవలసినదిగా పంచాయతీ కార్యదర్శులకు సూచించినారు సమావేశంలో మొగల్తూరు మండలం పంచాయతీ కార్యదర్శులు నర్సాపురం మండలం పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగినది.

# బీహార్ లో బీజేపీ ఘన విజయంపై సంబరాలు



నూజివీడు/చాట్రాయి, నవంబర్ 14,ప్రభాతవార్త : బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం లో ఎన్ డి ఏ కూటమి అఖండ విజయాన్ని సాధించటం పట్ల నూజివీడు బిజెపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక చిన్నగాంధీ బొమ్మ సెంటర్ లో పట్టణ బిజెపి అధ్యక్షురాలు మల్లెపూడి నాగరాణి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు టపాసులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అఖండ విజయాన్ని అందించి బీహార్ ప్రజలు ప్రధాని నరేంద్రమోది నాయకత్వాన్ని బలపరచ్చారని నాగరాణి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఓట్లు చోరీ అని అసత్య ప్రచారంతో రాజకీయ లబ్ది పొందాలని చూసిన మహా కూటమికి ప్రజల మనస్సులని చోరీ చేసి నరేంద్ర మోదీ గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. ఈ విజయోత్సవ సంబరాలలో సీనియర్ నాయకులు వై. ఎస్. దొరై, ఎం. రాజశేఖర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోను అప్పారావు, శివరాజు వసుంధరదేవి, జిల్లా కోశాదికారి, కూటమి సమన్వయ కర్త మాటూరి రవికాంత్,కొండయ్య సత్రం చైర్మన్ మాటూరి ప్రసాద్, పట్టణ పార్టీ ఇంచార్జ్ దొడ్డా నాగరాజు, ముసునూరు మండల పార్ట్ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్,పార్టీ నాయకులు కంచర్ల కృష్ణ, సాయిన సత్యనారాయణ, వరాటి బాలు,అంబటి మల్లేశ్వరరావు, రాజేంద్ర ప్రసాద్,మాజీ కౌన్సిలర్ మిర్యాల ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శులు దోసపాటి మల్లిఖార్జున జగదీష్, దద్దనాల రవికిషోర్ .సూర్య ప్రకాష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలు



చాట్రాయి, నవంబర్ 14,ప్రభాతవార్త : గ్రంధాలయాలు విజ్ఞానభాండాగారాల నీ వాటిని విద్యార్థులు ఉపయోగించుకొని జ్ఞానాన్ని సంపాదించుకోవాలని ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం చాట్రాయి మండలం, చనుబండ శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు, ప్రజలు గ్రంథాలయాల్లో తమకు కావలసిన పుస్తకాలు చదువుకొని విజ్ఞానాన్ని సంపాదించుకోవాలని కోరారు.నాలెడ్జ్ ఈజ్ పవర్ అంటారని గ్రంథాలయాల ద్వారా జ్ఞానాన్ని సంపాదించి ప్రతి ఒక్కరూ శక్తి వంతంగా తయారు కావాలని సూచించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులతో గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కృష్ణారావు పాలెం ఎం పీ టీ సీ చింతగుంట్ల వెంకటేశ్వరరావు, నక్కా రాము, సీ హెచ్ మారేశ్వరరావు, బీ జే పీ నాయకుడు నెక్కళపు వెంకటేశ్వరరావులు పాల్గొని మాట్లాడుతూ విద్య తోనే ఆర్థిక అభివృద్ధి ఇమిడి ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ మురళీ మోహన్, మహిళా సంరక్షణా కార్యదర్శి విజయ లక్ష్మి,మోదుగు రవి, గవర వెంకటేశ్వర రావు, నాయుడు సాయి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రత కార్యక్రమాలునిర్వహించాలి



భీమవరం నవంబర్ 14ప్రభాతవార్త :జిల్లాలో పెద్ద ఎత్తున వ్యక్తిగత పరిశుభ్రత, సమాజ పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా "వ్యక్తిగత %ద% సమాజ పరిశుభ్రత" అనే థీమ్ ను ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్ ఛాంబర్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, ఆర్డీవో లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు జిల్లాలో రేపు చేపట్టవలసిన కార్యక్రమాలపై జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో, ప్రభుత్వ సంస్థలలో 'స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం'గా పాటించడం జరుగుచున్నదన్నారు.

# బాలల దినోత్సవం

పాలకొల్లు నవంబర్ 14 ప్రభాతవార్త: రాహుల్ సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో బాలలు దినోత్సవం ఘనంగా జరిగింది. పాలకొల్లు బంగారు వారి చెర్వు గట్టు న గల యస్ కె.పి. స్పెషల్ మున్సిపల్ ప్రైమరీ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో మన భారత దేశం ప్రధమ ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైసిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు, వైసిపి జిల్లా కార్యదర్శి శంకరాపు శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళలు అర్పించారు .

## బాలల దినోత్సవం పై న్యాయ అవగాహనా సదస్సు



భీమవరం నవంబర్ 14 ప్రభాతవార్త ఘ"మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలని, వసతి గృహాల్లో గతం కన్నా మెరుగైన సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని, విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ కలిగి అవకాశాలను అందిపుచ్చుకుని లక్ష్యాలను సాధించాలని, ఉన్నత లక్ష్యాలను అందుకోవడానికి నిరంతరం శ్రమించాలని" శుక్రవారం 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పి.హనీష అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక నరసయ్య అగ్రహారం లోని బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన న్యాయ అవగాహనా సదస్సు న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వసతి గృహంలో వున్న చిన్నారులను పలకరించి వారి చిన్నప్పుడు వసతి గృహంలో వున్న విషయాలను గుర్తు చేసుకున్నారు. పిల్లలు తినే ఆహారాన్ని, వంటగదిని, స్టోర్ రూమ్ ను, పిల్లల గదులను పరిశీలించారు. వసతి గృహంలో అందజేస్తున్న సదుపాయాల గురించి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి వి.వి.సూరిబాబు న్యాయమూర్తికి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది పి.అంబేద్కర్, పారా లీగల్ వాలంటీర్లు కె.చంద్రరావు, జె. ఎస్.సుధామ, వసతి గృహాల వార్డెన్లు కె.శ్రీనివాసరావు,ఆర్.జయంతి, భానుమణి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఆర్వో ప్లాంట్ బహుకరణ

అత్తిలి నవంబర్ 13 (ప్రభాతవార్త )అత్తిలి మండలం లక్ష్మీనారాయణ పురం ఉన్నత పాఠశాలకు విర్చువల్ యానిమల్ హెల్త్ ఇండియా కంపెనీ వారు 70 వేల విలువచేసే ఆర్ ఓ ప్లాంటును బహుకరించారు. కంపెనీ ఏరియా మేనేజర్ రంగాచారి ప్లాంట్ ను ప్రారంభించారు.నీటి కాలుష్యం నివారణ కోసం విద్యార్థులు స్వచ్ఛమైన నీటిని తాగేందుకు పాఠశాలలకు ఆర్వో ప్లాంట్లను అందజేస్తున్నట్లు రంగాచారి తెలిపారు.కంపెనీకి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంవీ సుబ్బారావు కృతజ్ఞతలు తెలిపారు. ఏరియా మేనేజర్ రంగాచారి, బిజినెస్ మేనేజర్ వెంకటేశు ను సన్మానించారు. ప్రాథమిక



పాఠశాల హెచ్ఎం రాబర్ట్, ఉపాధ్యాయులు ప్రసాద్, సత్యనారాయణ, శ్రీనివాస్, రమాప్రభ, ఎస్ఎంసి చైర్మన్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రావిపాడు లో బాలల దినోత్సవం



అత్తిలి/ పెంటపాడు -నవంబర్ 14 ( ప్రభాతవార్త): పెంటపాడు మండలం రావిపాడు మోడల్ ప్రైమరీ స్కూల్ లో జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా బాలల దినోత్సవం ప్రధానోపాధ్యాయుడు కందికుప్ప కాశీ విశ్వనాథం అధ్యక్షతన నిర్వహించారు. ఉపాధ్యాయులు వి వి ఎ పరదేశి,డి. జ్యోతి, నాగ సౌజన్య, మంగతాయారు లు పాటలు, వ్యాసరచన, వక్తృత్వం డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు.గెలుపొందిన విద్యార్థులకు ఎస్ ఎంసీ చైర్మన్ కే డి ఎస్ రాజేశ్వరి, వైస్ చైర్మన్ ఆర్. అశ్విని బహుమతులు అందజేశారు..

## వివేకానంద పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

పెనుమంట్ర-ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు వివేకానంద పాఠశాల నందు బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాన్సీ డ్రెస్, మ్యూజికల్ చైర్స్, డాన్స్ పోటీలు జరిగాయి. ఎన్నికలపై, ప్రాక్టికల్ గా అవగాహన కలిగేలా "మాక్ పోలింగ్" నిర్వహణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల డైరెక్టర్ గుడిమెట్ల రామారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## పాఠాలు నేర్చుకోని స్కూలు రవాణా వ్యవస్థ

**నిర్లక్ష్యం కోరల్లో విద్యార్థుల ప్రాణాలు**

**15 రోజుల వ్యవధిలో రెండు స్కూలు ఆటోలు బోల్తా**

**బాలల దినోత్సవం రోజున అపశృతి**

**తప్పిదాలకు అందరూ బాధ్యులే**

తణుకు, నవంబర్ 14 (ప్రభాత వార్త):మళ్ళీమళ్ళీ అదే తప్పు. సమాజానికి విజ్ఞానాన్ని అందించాల్సిన పాఠశాలలు తమ నిర్లక్ష్య వైఖరితో విద్యార్థుల ప్రాణాలు గాలికి వదిలేస్తున్నాయి. దీనికి నిదర్శనం పదిహేను రోజుల వ్యవధిలో ఒకేలా జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాలు. ఒకటేట్ ప్రైవేటు కాన్వెంట్కు, నేడు మరొక ఆటోకి అసలు రికార్డు లేని వైనం. అక్టోబరు చివరి వారంలో జరిగిన ఆటో బోల్తా ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు తీవ్రగాయాలు కాగా సంబంధిత ఆటో డ్రైవరు అంగవైకల్యంతో పాటు లైసెన్స్ లేకపోవడం లాంటివి పరిగణనలోకి తీసుకోకుండా స్కూలు యాజమాన్యం గత కొన్ని సంవత్సరాలుగా అదే ఆటోపై రోజూ పన్నెండుమందికి పైగా విద్యార్థులను చేరవేసే పని కల్పించడం వారి నిర్లక్ష్యాన్ని ప్రస్ఫుటం చేసింది. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మోటార్ వెహికల్ అధికారులను పోలీసు అధికారులను హెచ్చరిస్తూ విద్యా సూచనలు, ఆదేశాలు జారీ చేసిన మరుసటి రోజునే ఈ ప్రమాదం జరగడం గమనార్హం. ఇదిలా ఉండగా తమ పిల్లలను రవాణా చేస్తున్న వాహనం ఫిట్నెస్, డ్రైవరు తీరు, ఓవర్ లోడ్ వంటి విషయాలను గమనించకుండా నిర్లక్ష్యంగా ఉండటం ముమ్మాటికీ తల్లిదండ్రుల తప్పిదమే అవుతుంది.

**విద్యార్థుల రక్షణ ప్రామాణికం కాదా:**

జూలైలో తలకు చెందిన ఓ ప్రైవేటు కాలేజీ బస్సు అదుపుతప్పి పంట చేనులోకి దూసుకుపోయింది. ఈ సంవత్సరం దాదాపు అరడజను ప్రమాదాలు జరిగాయి. తిలాపాపం తలా పిడికెడు అన్నట్లు ముఖ్యంగా బస్సుల నిర్వహణ, భద్రతా ప్రమాణాల అమలు చేయడంలో విద్యా సంస్థల విఫలమైనప్పుడు, ఇందులో బస్సుల ఫిట్నెస్ ను పర్యవేక్షించవలసిన, అవసరమైన భద్రతా పరికరాలను ఏర్పాటు చేయకపోవడం, పరిమితికి మించిన విద్యార్థులను వాహనాల్లో తరలించడం వంటివి రవాణా శాఖ అధికారుల దృష్టికి రాలేదంటే నమ్మశక్యం కాదు. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం ఎంత ఉందో అధికారుల నిర్లక్ష్యం కూడా అంతే ఉంది. డ్రైవర్ల ఆరోగ్యం, అలవాట్లు, జాగ్రత్తలు వంటివి నర్సుల నరిగా నిర్వహించకపోవడం, సెలవు దినాల్లో వాహనాల మెయింటెనెన్స్ చేయకపోవడం, భద్రతా ప్రమాణాలను పాటించకపోవడంలోకే వస్తాయి. అలాగే కొన్నిసార్లు డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. పాఠశాల యాజమాన్యం డ్రైవర్లను సరైన శిక్షణ లేకుండా, లైసెన్సులను తనిఖీ చేయకుండా ఉద్యోగంలోకి తీసుకోవడం దీనికి ఒక కారణం. ప్రమాదాలు జరిగినప్పుడు, పాఠశాల యాజమాన్యం బాధ్యత వహించాల్సి ఉంటుంది. ప్రమాదం జరిగినది తెలియగానే విద్యా సంస్థ యాజమాన్యం మొదలగా తల్లిదండ్రులను సంప్రదించి వారితో రాజీ చేసుకోవడం ద్వారా ఈ సమస్యకు తెరపడుతుం లేదని తెలుస్తోంది. పిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం కంటే డబ్బుపై ఆశ పడే పాఠశాల యాజమాన్యాలకు తగిన చర్యలు తీసుకోవాలనీ, అలాగే ప్రలోభాలకు తలొగ్గకుండా భద్రతా ప్రమాణాలు క్షుణ్ణంగా పరిశీలించిన మీదట వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తల్లితండ్రులు కోరుతున్నారు.

## కారుమూరిపై నిరాధార అరోపణలు సరికాదు



తణుకు, నవంబర్ 14(ప్రభాత వార్త): మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావుపై తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ రాజకీయ దురుద్దేశంతో ఆరోపణలు చేస్తున్నారని వైఎస్సార్సీపీ నాయకులు ధ్వజమెత్తారు. 2022 నవంబరు 12న తణుకు మండలం ముద్దాపురం గ్రామంలో జరిగిన ఘటనను నేడు రాజకీయం చేస్తూ హత్యలో కారుమూరి సూత్రదారి అని వ్యాఖ్యానించడంపై తీవ్రంగా మండిపడ్డారు. తణుకు వైఎస్సార్సీపీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు, లీగల్సెల్ సభ్యులు వెలగల సాయిబాబారెడ్డి మాట్లాడుతూ ఘటనకు సంబంధించి బీటెక్ విద్యార్థిని నాగహారిక మృతి ఎంతో బాధాకరమని అటువంటి ఘటనల్లో బాధితవర్గాలకు వ్యతిరేకంగా ఎవ్వరూ కూడా నిలబడకూడదని అన్నారు. 2022 నవంబరు 12న జరిగిన ఈ ఘటనకు సంబంధించి ఫోరెనిక్స్ రిపోర్టు అదే ఏడాది డిశంబరు 16వ తేదీన వచ్చిందని ఆ తరువాత మరే రిపోర్టులు రాలేదని చెప్పారు. రూప పార్టీ పదవిలో ఉండగా ఇతర మండలాల వ్యవహారంలో తలదూరుస్తున్నారనే ఉద్దేశ్యంతో ఏప్రిల్ నెలలోనే పదవి నుంచి తప్పించినట్లు చెప్పారు. ఘటన జరిగిన తరువాత ఆమె ఎప్పుడూ మాజీ మంత్రి కారుమూరిని కలిసిన పరిస్థితులు లేవని, కేసులో తన ప్రమేయం లేదని కారుమూరి ఆలయానికి వెళ్లి ప్రమాణం చేసేందుకు సిద్దంగా ఉన్నారని, ఎమ్మెల్యే కూడా ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసును చంద్రబాబు, డీఐజీ దృష్టికి తీసుకువెళ్తామని అన్నారని అలాగే గతంలో మీ హయాంలో వేల్పూరులో ఒక యువకుడిని కొబ్బరిమట్టలతో కొట్టి చంపేసిన ఘటనతోపాటు తేతలిలో జరుగుతున్న గోవధపై కూడా మంచి అధికారులతో విచారణ చేపట్టేలా చేయాలని డిమాండ్ చేశారు. మీ ప్రభుత్వం వచ్చి 16 నెలలు గడుస్తున్నా ఇంతవరకు తేల్చలేకపోయారంటే మీరు చేతకాని వారికిందే లెక్కగా ఉందన్నారు.

**చట్టం తన పనిచేసుకుపోతోంది...**

కోర్టు పరిధిలో ఉన్న కేసు వ్యవహారంలో రాజకీయ ప్రమేయం జోడించాలనే ఆలోచనలు చేయడం తగదని వైఎస్సార్సీపీ పంచాయితీరాజ్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి సీతారాం అన్నారు. రాజకీయం జోడించి నిజం పక్కదారిపట్టి నిజమైన దోషులు తప్పించుకునే అవకాశం కల్పించవద్దని సూచించారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్న తీరు శోచనీయమని, మీరు అధికారంలో ఉండగా కూడా ఎన్నో ఘటనలు జరిగినా మేమెప్పుడూ రాజకీయం చేయలేదన్నారు. గుడ్డకాల్చి ముఖంపై పారవేసే విధంగా మీరు చేస్తున్న రాజకీయం దుర్మార్గమని అన్నారు. వైఎస్సార్సీపీ నాయకులంతా హత్యలు చేసిపైకి వచ్చారని ఎమ్మెల్యే అనడం హాస్యాస్పదంగా ఉందని, టీడీపీ హయాంలో మల్లెల బాబ్జి, ఎన్కౌంటర్ ఎడిటర్ పింగళి దశరధరామిరెడ్డి, వంగవీటి మోహనరంగా హత్యల్లో మీ పార్టీ చేసిందని అనాల్సిన అవసరం మీరే కల్పిస్తున్నారని స్పష్టం చేశారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ కూడా ఆ అమ్మాయికి జరిగిన అన్యాయంలో దోషులను గట్టిగా శిక్షించాలనే కోరుకుంటారని అన్నారు.

## ప్రతి సమస్యకు పరిష్కారం- షరీఫ్, పోత్తూరి



నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈరోజు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసన మండలి చైర్మన్, రాష్ట్ర మైనారిటీ అఫైర్స్ అడ్వైజర్ ఎమ్.ఎ. షరీఫ్ , మరియు నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు హాజరై, ప్రజల నుండి అందిన వివిధ ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజలు ప్రధానంగా తెలిపిన సమస్యలు: రహదారి నిర్మాణాలు, కొత్త ఇళ్ల నిర్మాణాలు, ఇండ్ల స్థలాలు, మంచినీటి సమస్యలు, విద్యుత్ సంబంధిత సమస్యలు కొత్త పెన్షన్లు ప్రతి సమస్యను శ్రద్ధగా వినిపించి, ప్రజల ప్రతి సమస్యను పరిష్కరిస్తామని ఇద్దరు నాయకులు హామీ ఇచ్చారు. అలాగే, కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతూ, వారి సమస్యలను తొందరగా తీర్చడంలో ముందుండే ప్రభుత్వం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, నరసాపురం పట్టణ అధ్యక్షులు – ఎ ఎం సి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్ – మాజీ ఎ ఎం సి చైర్మెన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొలచన శ్రీ పద్మ, నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వరరావు పెమ్మాడి శ్రీదేవి, అధికారి అనంత రామారావు, సంధి నరసింహారావు, నల్లూరి సూర్య నారాయణ, గుత్తుల రాధాకృష్ణ, మౌలాలి ఖాన్, నాగిడి రాంబాబు, కొల్లాటి శ్రీను, తామరపు వెంకటేశ్వర్లు, కాగిత వెంకటేశ్వరరావు, సోమరాజు శ్రీను, లక్కు శ్రీను, ఎర్రంశెట్టి నాగేశ్వరరావు, మన్నే బాలకృష్ణ, నట్రా నరేష్ , బుంగ రమేష్, దాసరి సురేష్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి

### శాసనసభ్యులు శ్రీనివాస్



తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త: చిన్నతనం నుండే చదువు పట్ల మక్కువతో మెలగాలని తద్వారా బాల్యం నుండి మెరుగైన భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని రాష్ట్ర విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పెంటపాడు గ్రామం లో ఎస్పై స్వామి తన నెలవారి జీతం నుంచి కొంత సొమ్మును కేటాయించి ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు నూతన లైబ్రరీ స్థాపించారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నూతన లైబ్రరీని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో బొలిశెట్టి శ్రీనివాస్ ఆయన సొంత నిధులు లైబ్రరీ ఖర్చులు నిమిత్తం 8 వేల రూపాయలు ఇచ్చారు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంలో విద్యార్థులతో వారి చదువుల గురించి విద్యార్థుల్ని అడిగి మరీ తెలుసుకున్నారు. తల్లిదండ్రులు పిల్లల చదువుల పట్ల శ్రద్ధ వహించి అధునాతన సాంకేతికతకు ధీటైన విద్యను వారికి అందించాలని ఆయన తెలిపారు. చిన్నతనం నుండి వృత్తి విద్యా నైపుణ్యతను మెరుగుపరుచుకుని భవిష్యత్తును ఏర్పరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుల్లా బాబి, చాపల రమేష్, కసిరెడ్డి మధులత, పాలూరి వెంకటేశ్వరరావు, కొవ్వూరి లక్ష్మారెడ్డి, దాసరి శ్రీను, మైలవరపు రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగొలను సొసైటీలో రూ.40 లక్షలు అవినీతి


### సొసైటీ చైర్మన్ యు. వి.వి.సత్యనారాయణ ఆరోపణ



తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త: ఆరుగొలను సొసైటీలో 40 లక్షల రూపాయలు అవినీతి జరిగిందని ఆ సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి వీర వెంకట సత్యనారాయణ ఆరోపణ చేశారు. శుక్రవారం ఆ సొసైటీ కి మహాజన సభ జరిగింది. ఈ సభకు చైర్మన్ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సేవలందించేందుకే సొసైటీలు ఏర్పాటు చేశారని తెలిపారు. రైతులకు కావలసిన వసతులు ఏర్పాటు చేసేందుకే సొసైటీ కట్టుబడి పనిచేస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో సొసైటీ పరిధిలో వే బ్రిడ్జి ఏర్పాటుతో పాటు పశువులకు దాణా, పురుగు మందుల విక్రయాలు నిర్వహిస్తామని వివరించారు. టిడిపి నాయకులు వట్టూరి రాంబాబు మాట్లాడుతూ గ్రామంలో బ్యాంకు లావాదేవీలు జరుపుకునేందుకు మీ సేవ కేంద్రం సొసైటీ ద్వారా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా రైతులకు అడిగిన ప్రశ్నలకు సొసైటీ చైర్మన్ సమాధానం చెబుతూ గత వైసిపి పాలనలో 40 లక్షల రూపాయలకు పైగా అవినీతి చేశారంటూ సంచలన ఆరోపణలు చేశారు. దీనిపై నిగ్గు తేల్చాలని మహాజన సభకు వచ్చిన రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో త్రిసభ్య కమిటీ డైరెక్టర్లు మద్ది శెట్టి సూర్యనారాయణ, మైనం శ్రీనివాస్, సొసైటీ కార్యదర్శి గోపిరెడ్డి సత్య శ్రీనివాస్, నీటి సంఘం అధ్యక్షుడు కురెళ్ళ నాగ వీర వెంకట సత్యనారాయణ, కూటమి నాయకులు అడపా శ్రీనివాస్, అడపా వెంకన్న బాబు, కాసాని రాజేష్ రైతులు పాల్గొన్నారు.

## కోళ్ల దొంగలు తిరుగుతున్నారు తస్మాత్ జాగ్రత్త

### - ఇప్పటికే చాలా కోళ్లు మాయం - ఆందోళనలో పెంపకం దారులు



ప్రభాతవార్త చాట్రాయి : ఇటీవల కాలంలో చాట్రాయి మండలంలో కోళ్ల దొంగతనాలు ఎక్కువగా దొరుకుతున్నట్టు తెలుస్తుంది. సంక్రాంతి సమయానికి జాతి పుంజులను పెంచుతున్న వారి ఇళ్లను పసికట్టి రాత్రి సమయంలో గుట్టు చప్పుడు కాకుండా కోడిపుంజులను ఎత్తుకుపోవడం జరుగుతున్నట్లు తెలుస్తోంది. జాతి పుండులను ఎంతో ఖర్చు చేసి జీడిపప్పు బాదం పిస్తా మంటి ఖరీదైన పదార్థాలను మేతగా ఇచ్చి కోళ్లను పెంచుతుంటారు. దీంతో ఈ కోళ్లను ఎత్తుకొని పోయేందుకు దొంగలు టార్గెట్ చేస్తున్నట్లు పలువురు తెలియజేస్తున్నారు. ఇప్పటికే ఆరుగొలనుపేట, జనార్ధన వరం, బూరుగు గూడెం, చాట్రాయి, కోటపాడు, చిన్నంపేట, పోలవరం తదితర గ్రామాలలో కోళ్లు అపహరణకు గురైనట్లు తెలుస్తోంది. ఒక్కొక్క పుంజు పదివేలు నుండి 30 వేలకు పైగా చేస్తాయని అటువంటి పుంజులను కూడా దొంగలు చోరీ చేస్తున్నారని పలువురు తెలియజేస్తున్నారు. రాత్రి సమయంలో కొందరు ముఠాగా వచ్చి ఈ చోరీకి పాల్పడుతున్నారని అనుమానం ప్రతినోటా వినపడుతోంది. దీనిపై ఇప్పటికే పోలీసులకు సమాచారం ఉన్నప్పటికీ కోళ్ళు పెంపకం దారులు మాత్రం రాత్రి సమయంలో ఆందోళనలతోనే ఉంటున్నారు. మండలంలో దాదాపు అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటంతో దొంగలు దొరికే అవకాశాలు ఉన్నాయని పోలీసులు భావిస్తున్నట్లు సమాచారం.

## చాట్రాయి మండలంలో ఏ గ్రేడ్ ధాన్యం అధికంగా సాగు

### -జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ భాషా

చాట్రాయి, నవంబర్ 14, ప్రబాతవార్త : చాట్రాయి మండలంలో ఏ గ్రేడ్ ధాన్యం అధికంగా సాగు చేశారని దిగుబడి కూడా మంచిగానే ఉందని జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ భాషా అన్నారు. శుక్రవారం చాట్రాయి మండలంలో పలు గ్రామాలలో వరి కోతలను, ధాన్యం కాటా విధానాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ 12 24 వరి విత్తనం ఏ గ్రేడ్ కావడంతో పాటు అధిక దిగుబడి వస్తున్నందున రైతులు అధికంగా సాగు చేయాలని ఆయన కోరారు. ఏలూరు జిల్లాలో చాట్రాయి మండలంలోని ఏ గ్రేడ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తోందని ఆయన తెలిపారు. వరి కోత కోసినందుకు ఖర్చు ఎంత అవుతుంది అని రైతులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా రైతు సేవా కేంద్రాల నుండి సహాయ సహకారాలు ఎలా అందుతున్నాయని గోని సంచులు సకాలంలో వస్తున్నాయా లేవా అని వివరాలను కూడా రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని దళారీల బారిన పడకుండా ప్రభుత్వం అందిస్తున్న మద్దతులను 24 గంటలలో నగదు పొందాలని ఆయన కోరారు. అనంతరం రైతు సేవా కేంద్రాలకు వచ్చి ధాన్యం కొనుగోలు నమోదు విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు వ్యవసాయ శాఖ ఉప సంచాలకులు వై సుబ్బారావు, మండల వ్యవసాయ అధికారి శివశంకర్, రైతు సేవ కేంద్రాల సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ మధుమేహం ముప్పు




భీమవరం నవంబర్ 14ప్రభాతవార్త :ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య ఆధ్వర్యంలో మధుమేహం ముప్పు అందరికి ఉందని చెప్పు అనే నినాదంతో అవగాహనా ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక డి.ఎం.ఎచ్.ఓ కార్యాలయ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు షుగర్, బిపి, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. బి పి , షుగర్ ఉన్నవాళ్ళకి తగు సూచనలు, మందులు వైద్యులు అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఎం ఎచ్ ఓ డా.రవి బాబు, డి ఐ ఓ డా.డి.సుధా లక్ష్మి, ఏ.ఓ డా .భావన, పి.ఓ ఎన్.సి డి డా.కె.ఎం.ఆర్ కిషోర్, డి.ఎం.ఓ డా. క్రాంతి, మారుతీ నగర్ మెడికల్ ఆఫీసర్ డా.ఎస్.వి.ఎల్.ఎన్ .ప్రసాద్, జిల్లా ఎపిడమయోలోజిస్ట్ గాతల సుభాష్,తదితరులు పాల్గొన్నారు.

వార్త

విలేకరులు కావలెను

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా... జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం రూరల్, ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, పెదవేగి, పోలవరం,కొయ్యలగూడెం

పశ్చిమ గోదావరి జిల్లా... ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్కు సంప్రదించవలెను.
ఫోన్ :9704502377

## బీహార్ లో బిజెపి కూటమి గెలుపు పట్ల రేణుక హర్షం



అత్తిలి నవంబర్ 14(ప్రభాత వార్త ):బీహార్ ప్రజలు మరోసారి అభివృద్ధి రాజకీయాలకు, పారదర్శక పరిపాలనకు, దేశాన్ని ముందుకు నడిపించే సమర్థ నాయకత్వానికి తమ పూర్తి మద్దతు తెలియజేసారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్ళపూడి రేణుక అన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంపై అచంచల విశ్వాసంతో బీహార్ ప్రజలు ఎన్డీఏ కూటమికి ఘన విజయాన్ని అందించడం దేశవ్యాప్తంగా ఆనందాన్ని నింపిందని తెలిపారు భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ప్రజల కోసం మరింత సేవ చేయాలని ఆశిస్తూ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ముళ్ళపూడి రేణుక శుభాకాంక్షలు తెలిపారు.బీహార్లో ఎన్డీఏ కూటమి సాధించిన ఘనవిజయం సందర్భంగా తణుకు పట్టణ నరేంద్ర థియేటర్ సెంటర్లో బిజెపి శ్రేణులు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుతూ విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు నార్ని తాతాజీ ,తణుకు పట్టణ అధ్యక్షులు బొల్లాడ నాగరాజు ,పట్టణ జనరల్ సెక్రటరీ ఆర్.అనుకుమార్ , తణుకు పట్టణ ఉపాధ్యక్షులు కసిరెడ్డి మణిదీప్ , పట్టణ ఉపాధ్యక్షులు ఆత్మకూరు రామకృష్ణ ,కిసాన్ మోర్చా అధ్యక్షులు పూలమాల వీరభద్రం , మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు కామర్సు కిరణ్మయి ,మర బిజెపి సీనియర్ నాయకులు ముప్పిడి సుబ్బయ్య అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డీవైఈఓ కూ నో ఎంట్రీ

### హెచ్చరికలను లెక్క చేయని స్కూలు యాజమాన్యం

### కింద అంతస్తులో పాఠాలు, పైన స్లాబు నిర్మాణాలు




తణుకు నవంబర్ 14 ( ప్రభాతవార్త): భద్రత ప్రమాణాలను లక్షపెట్టక, విద్యార్థుల ప్రాణాలను లెక్కచేయకుండా ఆ పాఠశాల తామనుకున్నది చేసే తీరుతున్న సంఘటన తణుకులో పలు ఆరోపణలకు తెరతీసింది. సాక్షాత్తు ఉపవిద్య శాఖాధికారిని సైతం లోనికి రానీయకుండా గేటు వద్దనే నిలిపివేసిన వైనం శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే తణుకు పట్టణంలోని బెల్ వెదర్ అనే ప్రైవేటు స్కూలు కొన్ని నెలలక్రితం అదనపు అంతస్తుల నిర్మాణం చేపట్టింది. నెల రోజుల క్రితం కింద అంతస్థులలో స్కూలు నిర్వహిస్తుండగానే పై అంతస్తుల నిర్మాణం చేయడం విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదం అని పలు విద్యా సంఘాలు ఆందోళనలు చేపట్టిన నేపథ్యంలో తాత్కాలికంగా పనులు నిలిపివేసి తిరిగి పది రోజుల్లోనే నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయమై ప్రశ్నిస్తున్న విద్యా సంఘాలను గాని స్థానిక విద్యాధికారుల హెచ్చరికలను సైతం పట్టించుకోకుండా తమ పని తాము చేసుకోపోవడం గమనార్హం. దీనికి సంబంధించి శుక్రవారం విద్య సంఘాల ఫిర్యాదును అందుకున్న తణుకు ఉప విద్యాశాఖాధికారి మురళీకృష్ణ నిర్మాణాలను అడ్డుకోవడానికి వెళ్లినప్పటికీ స్కూలు బయట గేటు వద్దనే చాలాసేపు స్కూల్ యాజమాన్యం అడ్డుకుంది. ఈ విషయమై జిల్లా విద్యాశాఖాధికారికి ఫిర్యాదు చేస్తానని డివైఈవో తెలిపారు. విద్యార్థుల ప్రాణాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యా సంఘాలు కోరాయి.

## అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టించుకోలేని ..

మీదుగా లంకలకోడేరు చేరుకున్నారు. అక్కడ జరిగిన సభలో ముందుగా పార్టీ అనుబంధ కమిటీల సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అరాచకం, నిరంకుశత్వం, కక్షలు, వేధింపులు, కేసులతో ప్రజలను భయభ్రాంతులను చేశారని.... నేడు కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్య పరిపాలన తో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని.... ఇది మంచి ప్రభుత్వంగా ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ఐదేళ్లలో రాష్ట్రాన్ని ఆర్థికంగా విచ్ఛిన్నం చేసి విధ్వంసం చేశాడన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అనేక అభివృద్ధి పనులను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా ధ్వంసం చేసిందని అందుకు ప్రభుత్వం మారడమే కారణమన్నారు. ప్రజలంతా విజ్ఞతతో ఓటును అభివృద్ధి వైపు వెయ్యాలి గాని విధ్వంసం వైపు కాదన్నారు. రాష్ట్రంలో పరిపాలన దక్షత గల చంద్రబాబు, ఆయనకు తోడు పవన్ కళ్యాణ్, వీరిద్దరికీ అండగా మోడీ కలయికతో కూటమి ప్రభుత్వ 16 నెలల్లో అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతుందన్నారు. ముఖ్యంగా అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు వంటి అనేక పనులతో పాటు సూపర్ సిక్స్ నెరవేర్చారన్నారు. ప్రభుత్వంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజా ప్రభుత్వమని తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గంలో గత వైసీపీ ప్రభుత్వంలో వైసీపీ నాయకులు అభివృద్ధి సంక్షేమాన్ని పట్టించుకోలేదని, నేడు అధికారం కోల్పోయాక అబద్ధాలు అసత్యాలతో కాలయాపన చేస్తున్నారని ఇటువంటి వారి మాటలు నమ్మి మళ్లీ మోసపోవద్దు అన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో టిడిపి ప్రభుత్వంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరగడంతో పాటు పలు పనులు అసంపూర్తిగా ఉన్న దశలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో నాయకులు పట్టించుకోకపోగా విధ్వంసానికి గురిచేసారన్నారు.



## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.కోటి విరాళం

తిరుమల, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా శుచిగా అన్నప్రసాదాలు వడిస్తున్న ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు దాత భారీ విరాళమిచ్చారు. శుక్రవారం తిరుమలలోని టిటిడి ఛైర్మన్ క్యాంప్ కార్యాలయం లో ఛైర్మన్ బిఆర్‌నాయుడును దాత విజయ వాడకు చెందిన మోనిష్ వెంకట సత్యప్రకాశ్ తరపున ప్రతినిధి భూషణ్ కోటి రూపాయలు విరాళాల డిడిని ఎస్వీ అన్నప్రసాదంకు అందజేశారు.



## వేదవిద్యార్థులకు వస్త్రాలు పంపిణీ

తిరుమల, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల ధర్మగిరిలోని వేదవిజ్ఞానం పీఠంలో వేదవిద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి వస్త్రాలను పంపిణీ చేశారు. శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ ఎం.లోకనాథం, వేదవిజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ కుప్పా శివసుబ్రమణ్య అవధాని, వేదపండితులతో కలసి 380మంది విద్యార్థులకు వస్త్రాలను అందజేశారు. ఒక్కొక్కరికి నాలుగు పంచెలు, దుప్పటి వెంకయ్యచౌదరి పంపిణీ చేశారు.



## తిరుమలేశుని ఆశీస్సులందరిపై కలగాలి


తిరుమల, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు, ఆశీస్సులు ప్రజలందరిపై కలగాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. భగవంతుని ఆశీస్సులతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని తెలిపారు. శుక్రవారం ఉదయం నైవేద్య విరామసమయంలో సింగపూర్ హోంమంత్రి షణ్ముగం, మలేషియా ఎంపి గణపతిరావుతో కలసి రాష్ట్ర మంత్రి నారాయణ, బోర్డు సభ్యుడు సుదర్శన్, సినీ కళాకారుడు ఆనందసాయి, నటి వాసుకితో వేర్వేరుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వాగతం పలికారు. ఆలయం లోపల ధ్వజస్తంభానికి నమస్కరించిన వీళ్ళు ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## అలరించిన థాయ్ డ్రామాటిక్ ఆర్ట్స్

తిరుపతి, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నృత్యవాహిని అంతర్జాతీయ సాంస్కృతిక మార్పిడి నృత్య మహోత్సవంలో శుక్రవారం థాయ్ డ్రామాటిక్ ఆర్ట్స్ అందరినీ ఆకట్టుకుంది. థాయ్‌లాండ్‌కు చెందిన ట్రెడిషనల్ ఆర్ట్ ఫార్మ్ ఖోన్ నృత్యం. చియాంగ్ మై రాజ్‌భాట్ యూనివర్సిటీ డాక్టర్ విపడా పెచ్చాట్ సదస్సులో నృత్యం గురించి వివరించారు. ఆమె బృందం కళాకారులు నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు. మధ్యాహ్నం గర్భానృత్యం గుజరాత్ ప్రజా నృత్యంపై సదస్సు జరిగింది.


## సిఎం, డిసిఎం బాలల దినోత్సవ శుభాకాంక్షలు



విజయవాడ, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. చిన్నారుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని సిఎం అన్నారు. కల్మషం లేని మనసులు చిన్నారులకే సొంతమని.. నైతిక విలువలతో కూడిన విద్యను అందించడం తప్పనిసరి అని ఉపముఖ్యమంత్రి పవన్ వెల్లడించారు.

# మాజీ ఏవిఎస్ఓ మృతిలో కుట్ర?

### - ఫిర్యాదిదారుడుకి రక్షణ కల్పించాలంటున్న రాజకీయనేతలు








తిరుపతి, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: ఏడుకొండలస్వామి కానుకల లెక్కించే పరకామణి నుండి విదేశీ డాలర్లు చోరీ కేసులో కీలక ఫిర్యాదిదారుడు, మాజీ ఏవిఎస్ఓ వై.సతీశ్‌కుమార్ మృతి వెనుక కుట్రదాగి ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎవరూ ఊహించని రీతిలో ఈ కేసులో విచారణకు వస్తున్న సమయంలో రైల్వేట్రాక్ పక్కన మృతదేహం పడిఉండటం మరిన్ని అనుమానాలకు తావిస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పోలీస్ అధికారి, ప్రస్తుతం గుత్తి రైల్వేపోలీస్ సిఐగా పనిచేస్తున్న సతీశ్ కుమార్ మృతిపై సమగ్ర విచారణ జరపాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు మురళి డిమాండ్ చేశారు. ఆయన మృతి పెద్దల పాపపు ఆటలో ఓ ఘట్టమేనని అభివర్ణించారు. సతీశ్ మృతి హత్య, ఆత్మహత్య ప్రజలకు వెల్లడించాలన్నారు. కేసు పూర్వాపురాలు అనేక కుట్రలు, అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈ కారణంగానే సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని కోరినట్లు గుర్తుచేశారు. విచారణలో పారదర్శకత పాటించాలని, నిందితులు ఎంతటి వారైనా శిక్షించేటట్లు వ్యవహరించాలని మురళీ సూచించారు. ఇదిలా ఉండగా తిరుమల పరకామణి నిందితుడు రవికుమార్‌కు ప్రాణహాని ఉందని, వెంటనే అతన్ని కస్టడీలోకి తీసుకోవాలని జనసేన నేత కిరణ్ రాయల్ సూచించారు. హైకోర్టు ఆదేశాలతో సిఐడి అధికారులు విచారణ జరుపుతున్న సమయంలో మాజీ ఏవిఎస్ఓ సతీశ్‌కుమార్ అనుమానాస్పద మృతి సంఘటన అనేక అనమానాలకు తావిచ్చిందన్నారు. డిసెంబర్2కి సీల్డుకవర్‌లో దర్యాప్తు అంశాలను సమర్పించాల్సి ఉండటంతో సిఐడి అన్ని కోణాల్లో విచారణ చేస్తున్న సమయంలో ఇలా జరగడం, గాయాలతో మృతదేహం ఉండటం, అతనిని ఎవరు హతమార్చారనేది తేల్చాలని, డిజిపి దీనిపై వెంటనే చర్యలు తీసుకుని ప్రజల్లో అనుమానాలను నివృత్తిచేయాలని కిరణ్ రాయల్ తెలిపారు.

ఇదిలా ఉండగా సతీశ్‌కుమార్ మృతిపై ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి శుక్రవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. సతీశ్ కుమార్‌ను విచారణలో సిఐడి అధికారులు బెదిరించిన కారణంగానే ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. బలవంతంగా తనపేరు చెప్పాలని విచారణ అధికారులు ఒత్తిడి చేశారని, పరకామణి కేసులో వస్తున్న వార్తల వల్ల కలత చెంది మానసికంగా బాధపడి విచారణలో వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకున్నాడని భూమన ఆరోపించారు. ఒక సౌమ్యుడు, నిజాయితీ అధికారి అయిన సతీశ్ తనపై అధికారి సివిఎస్ఓ నరసింహకిశోర్ చెప్పినట్లు కేసు రాజీచేసుకున్నానని విచారణలో వెల్లడించాడన్నారు. అయితే కొందరు విజిలెన్స్ అధికారులు, సిఐడితో సంబంధంలేని ఓ అధికారి సతీశ్‌కుమార్‌ను బూతులుమాట్లాడి బెదిరించడంతోనే ఈ దారుణానికి ఒడిగట్టాడని కరుణాకరరెడ్డి చెప్పడం వెనుక పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ దురుద్దేశ్యంతోనే విచారణ జరగుతోందని మండిపడ్డారు.

కాగా కీలకదశలో ఏవిఎస్ఓ సతీశ్‌కుమార్ మృతిపై అనుమానాలు వీడటం లేదు. హత్య కోణంలో అనంతపురం పోలీసులు విచారణ చేస్తున్నారు. రవికుమార్ ప్రతిపాదనలతో అతని ఆస్తులపై వైసిపి, అప్పటి టిటిడి పెద్దలు ఆసక్తి చూపారు. రవికుమార్‌కు చెందిన కొన్ని ఆస్తులను విరాళంగా టిటిడి తీసుకుంటున్నట్లు అప్పట్లోనే వెల్లడించి 2023 సెప్టెంబర్ 9న లోక్‌అదాలత్‌లో కేసు రాజీ చేయించే వరకు కుట్రదాగి ఉందనేది, ఇప్పుడు మాజీ ఏవిఎస్ఓ సతీశ్ అనుమానాస్పద మృతి వెనుక కుట్ర ఉందనేది వెలుగు చూడనుంది.

### సతీశ్ మరణం అనుమానాస్పదం

#### - వైసిపి నాయకులు సాకే శైలజానాథ్

విజయవాడ, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి మాజీ ఎవిఎస్ఓ సతీష్‌కుమార్ మరణం అనుమానాస్పదమని వైసిపి నాయకులు సాకే శైలజానాథ్ ఆరోపించారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పరకామణి కేసులో సతీష్ కుమార్‌ను విచారించిన సిట్ మళ్లీ విచారణకు రావాలని నోటీసు ఇచ్చిందని తెలిపారు. ఇప్పుడు రైల్వేట్రాక్‌పై మృతదేహం కనిపించిందని అన్నారు. సతీష్‌కుమార్ మరణంపై అందరిలోనూ అనుమానాలు ఉన్నాయని, పోలీసుల వేధింపుల వల్లే ప్రాణాలు తీసుకున్నాడన్న వాదనలూ ఉన్నాయని తెలిపారు. సిట్ విచారణలో ఏం జరిగిందో కూడా తేలాల్సి ఉందని పేర్కొన్నారు. సతీష్‌కుమార్ సిట్ విచారణలో తాను ఎలాంటి తప్పు చేయలేదని చెప్పినట్లు ప్రచారం జరుగుతోందన్నారు. అయినా వేధించడం వల్లే బలవన్మరణానికి పాల్పడ్డాడని తిరుపతి ప్రజలు మాట్లాడుకుంటున్నారని అన్నారు. పరకామణిలో డాలర్ల చోరీ కేసులో అప్పటి టిటిడి ఛైర్మన్ భూమనను లాగేందుకు కుట్రచేసి సతీష్‌పై తీవ్ర ఒత్తిడి చేసినట్లు తెలుస్తోందని పేర్కొన్నారు. అందువల్లే సతీష్‌కుమార్ మరణం అనుమానాస్పదమని, వీటికి ప్రభుత్వమే సమా ధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత టిటిడిని రాజకీయ కేంద్రంగా మార్చారని విమర్శించారు.

## పరకామణి కేసు రాజీలో సూత్రధారులెవరు?

తిరుపతి, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల పరకామణి భవనంలో 2023 ఏప్రిల్‌లో జరిగిన విదేశీ కరెన్సీ చోరీ కేసు వ్యవహారంలో తదనంతరం పరిణామాలపై విచారణ చేపట్టిన సిఐడి అధికారులు అసలు సూత్రధారులెవరనేది గుర్తించే విషయంలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే ఈ కేసులో కుట్రదారులు ఎవరనేది దాదాపుగా సిఐడి నిగ్గుతేల్చేసింది. గత వారం రోజులుపైగానే తిరుపతి పద్మావతి విశ్రాంతి గృహంలో సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలోని బృందం పూర్తిగా శుక్రవారం అనుమానాస్పదంగా మృతి చెందిన మాజీ ఏవిఎస్ఓ సతీశ్‌కుమార్, మరో ఇద్దరు సిఐలు, ఇద్దరు విజిఒలు, ఓ ఎస్ఐని, పరకామణి డిప్యూటీ ఇఒ, సూపరింటెండెంట్, ఆ రోజు విధుల్లో ఉన్న ఉద్యోగులను విచారణ చేసి ఆధారాలు రాబట్టారు. ఇప్పుడు కీలక ఫిర్యాది దారుడు మృతితో తదుపరి గత టిటిడి మాజీ సివిఎస్ఓ నరసింహకిశోర్‌ను, టిటిడి మాజీ అధికారిని, మాజీ ఛైర్మన్‌ను కూడా విచారణ

### సిఐడి దృష్టి ఇక కీలక వ్యక్తులపైనే!

చేపట్టేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. శుక్రవారం రెండవసారి సిఐ జగన్మోహన్‌రెడ్డిని, చంద్రశేఖర్, మాజీ విజిఒ బాలిరెడ్డిని, ఎస్ఐని అన్ని కోణాల్లో విచారణ చేసి వివరాలు రాబట్టారు. గత బోర్డులోని పెద్దలు, టిటిడి అధికారి ఆదేశాలతోనే ఇలా చేయాల్సి వచ్చిందని క్లైమాక్స్‌లో వెల్లడించారనేది సమాచారం. సిఐడి బృందం అన్ని కోణాల్లో నిందితుడు రవికుమార్‌ను, అతని కుటుంబసభ్యులను, గత పోలీస్ అధికారులును విచారణ చేసింది. శ్రీవారి కానుకగా రూ.14 కోట్ల విలువైన ఆస్తులను రవి కుమార్ నుండి టిటిడికి విరాళంగా ఇప్పించాలని ఎందుకు అనుకున్నారు. ఎవరు ఆదేశించారనేది ఇప్పుడు కీలకంగా విచారణలో రానుంది. ఇదే కేసులో పిల్‌ను, పిటిషన్‌ను ప్రదాన న్యాయమూర్తి బెంచ్ విచారణ చేయనుండటంతో జరగబోయే పరిణామాలు ఎలా ఉంటాయనేది ఆందోళనకరంగా మారింది.

## ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అడ్డుకున్న గ్రామస్తులు

పెద్దపంజాణి, నవంబరు 14 ప్రభాతవార్త: కర్ణాటకకు అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనం దుంగలను అటవీ అధికారుల సమాచారంతో గ్రామసు_లు అడ్డుకున్న సంఘటన శుక్రవారం వేకువజామున చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలంలోని అప్పినపల్లిలో చోటుచేసుకుంది. నిందితులు పరారయ్యారు. ఈసంఘటనకు సంబంధించి గుర్తు తెలియని స్మగ్లర్లు కారులో రూ.7 లక్షల విలువ చేసే పది ఎర్రచందనం దుంగలను పులిచెర్ల నుంచి అక్రమంగా కర్ణాటకకు తరలిస్తున్నారు. పోలీసులు, అటవీ అధికారులకు సమాచారం రాగా వారు వెంబడించారు. అయితే వాహనాన్ని దుండగులు ఆపకుండా ముందుకు నడపసాగారు. మార్గమధ్యలో ఓ వ్యక్తిని సైతం ఢీ కొట్టబోయారన్నారు. విషయాన్ని పలమనేరు ఎఫ్ఆర్వో నారాయణకు తెలుపగా ఆయనతో పాటు పలమనేరు సిఐ మురళీమోహన్, గంగవరం సిఐ పరశు రాముడుకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు అప్పినపల్లి గ్రామస్తులను అప్రమత్తం చేయగా గ్రామస్తులు అడ్డుకోగా స్మగ్లర్లు శంకరరాయలపేట చెరువు కట్ట కింద వాహనాన్ని నిలిపేసి



పరారైనట్లు చెప్పారు. అనంతరం అక్కడకు చేరుకున్న అటవీ అధికారులు ఎర్రచందనం దుంగలను కారుతో సహా స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశారు. ఈ విషయం మండలంలో కలకలం రేకెత్తించింది.

### గ్రామస్తులకు డి.సిఎం పవన్ ప్రశంసలు

అక్రమంగా తరలుతున్న ఎర్రచందనాన్ని పట్టుకున్న అప్పినపల్లి గ్రామస్తులను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన ఎక్స్ ఖాతా వేదికగా అభినందించారు. గ్రామస్తుల చొరవ, ధైర్యాన్ని ప్రశంసించారు. అలాగే అటవీశాఖ అధికారులు, పోలీసులను పవన్ అభినందించారు.

# శతజయంతి ఉత్సవాలకు సర్వం సిద్ధం

- భక్తుల కోసం 300 అదనపు బస్సులు, 165 ప్రత్యేక రైళ్లు
- 5 వేల మంది పోలీసులతో భద్రత: జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా, నవంబరు 14 ప్రభాత వార్త ప్రతినిధి: భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలను భవ్యంగా, ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ తెలిపారు. శుక్రవారం పుట్టపర్తిలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో కలెక్టర్ మాట్లాడుతూ పుట్టపర్తికి వచ్చే భక్తుల కోసం రైల్వే స్టేషన్ నుండి ప్రశాంతి నిలయం వరకు ఉచిత బస్సులు ఏర్పాటు చేసి రవాణా సేవలు అందిస్తున్నామన్నారు. అలాగే దాదాపు 300 అదనపు బస్సు సర్వీసులు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని, యాత్రికుల రద్దీని బట్టి బస్సుల సంఖ్యను పెంచనున్నట్లు కలెక్టర్ తెలిపారు రైల్వే శాఖ ద్వారా 165 స్పెషల్ రైళ్లు నడపనున్నట్లు సమాచారం ఉందన్నారు. ప్రశాంతి నిలయం పరిసర ప్రాంతాల్లో యాత్రికుల కోసం విస్తృతంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. ముఖ్యంగా ఫుడ్ కౌంటర్లు, మెడికల్ క్యాంపులు త్రాగునీరు ఏర్పాట్లు, పార్కింగ్ స్థలాల్లో ప్రత్యేక ఫుడ్ కౌంటర్లు, అన్ని పార్కింగ్ ప్రాంతాల్లో రాత్రి వేళ అవసరమైన లైటింగ్ సదుపాయాలు, వృద్ధులు, వికలాంగులకు మినీ బస్సుల ద్వారా ప్రత్యేక రవాణా, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో 300 మంది శానిటేషన్ వర్కర్లు, సూపర్వైజర్లు నియమించి పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. ఈ నెల 19 నుండి 23 వరకు ప్రధానమంత్రి, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు సహా అనేక మంది ప్రముఖులు పుట్టపర్తి చేరుకునే అవకాశముందని చెప్పారు. వారి రాకపోకల కోసం ప్రత్యేక మార్గాలు, ప్రత్యేక రవాణా సౌకర్యాలు సిద్ధం చేశామని తెలిపారు.

### 5,000 మంది పోలీసుల నియామకం

పుట్టపర్తి మొత్తం ప్రాంతంలో రద్దీ తగ్గేందుకు, భద్రత బలోపేతం చేసేందుకు 5 వేల మంది పోలీసులు షిఫ్టుల వారీగా విధుల్లో నియమించారని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితిని వేగంగా ఎదుర్కొనేందుకు ప్రత్యేక యంత్రాంగం సిద్ధం ఉందన్నారు. ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ద్వారా 24/7 ప్రకారం పర్యవేక్షణ చేస్తారని, అదేవిధంగా పట్టణం చుట్టుప్రక్కల 250 నిఘా కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యాత్రికులు ఏదైనా సమాచారానికి లేదా సహాయానికి 1800 233 5598 టోల్ ఫ్రీ నంబరుకు కాల్ చేయవచ్చన్నారు.



కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సూచనలిస్తున్న జిల్లా కలెక్టర్

### ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీ

ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పుట్టపర్తి పట్టణ పరిధిలోని ఏర్పాట్లను స్వయంగా క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించారు. శుక్రవారం ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్‌ను కలెక్టర్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. రైల్వే స్టేషన్ నుంచి పుట్టపర్తికి ఉచిత బస్సులు ఏర్పాటు, కార్లు, బస్సుల పార్కింగ్, త్రాగు నీటి వసతి, ఉచిత వైద్య శిబిరం తదితరాలను పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. అనంతరం కమాండ్ కంట్రోల్ రూమ్ సందర్శించి విధులలో ఉన్న సిబ్బంది నిర్వహిస్తున్న పనిని పరిశీలించి, తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు ఆర్టీసీ, మున్సిపల్, పంచాయతీ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగులీనుతున్న పుట్టపర్తి

### నిరంతరాయ కరెంట్ సరఫరానే ఎస్పిడిసిఎల్ లక్ష్యం



అనంతపురం, నవంబరు 14 ప్రభాతవార్త బ్యూరో: శ్రీసత్యసాయి బాబా జయంతి వేడుకల సందర్భంగా నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేసేందుకు ఎపిఎస్పిడిసిఎల్ నడుం బిగించింది. లక్షలాది మంది భక్తులు తరలివచ్చే పుట్టపర్తిలో విద్యుత్ వెలుగులను విరజిమ్మేందుకు విద్యుత్ శాఖ ముందస్తు ప్రణాళికతో మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసింది. జయంత్యోత్సవాలు-1 సమయంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతుందని అంచనావేసిన ఎపిఎస్పిడిసిఎల్ అందుకనుగుణంగా విద్యుత్ సబ్‌స్టేషన్, ట్రాన్స్ ఫార్మర్లు, లైన్ల వంటి విద్యుత్ వ్యవస్థను అభివృద్ధి చేసింది. నిరంతరాయ విద్యుత్ సరఫరాను కొనసాగించేందుకు పవర్ బ్యాకప్ సౌకర్యాన్ని కూడా అందుబాటులో ఉంచింది. సరఫరాలో అంతరాయం తలెత్తితే సరఫరా పునరుద్ధరణ కోసం 24 గంటలూ పనిచేసే కంట్రోల్ రూమ్‌లను కూడా ఏర్పాటు చేసింది. శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు(ఎస్ఎస్ఎస్సిటీ) కోసం ప్రత్యేకంగా వెంగలామచెరువు వద్ద 33/11 కెవి సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేసింది. లోడ్‌ను సమర్ధవంతంగా భరించేందుకు వీలుగా సబ్‌స్టేషన్‌లో 28 ఎంవిఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్ను ఏర్పాటు చేశారు. పోలీస్ శాఖ విధులకు ఆటంకం ఏర్పడకుండా పోలీస్ కార్యాలయం వద్ద ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని 100 కెవిఏ నుంచి 160 కెవిఏకి పెంచారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద 100 కెవిఏ ట్రాన్స్ ఫార్మర్, సందీప్ బెల్ వ్యూ లేఅవుట్, వెస్ట్ గేట్, ఇతర పోలీసు వసతి ప్రాంతాల్లో కూడా కొత్త ట్రాన్స్ ఫార్మర్లను, లైన్లను ఏర్పాటు చేయడం జరిగింది.

### రూ. 7.20 కోట్ల వ్యయంతో పుట్టపర్తి విద్యుత్ వ్యవస్థ బలోపేతం

పుట్టపర్తిలో విద్యుత్ సరఫరా పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు వీలుగా ముందస్తు ప్రణాళికను రూపొందించి, కట్టుదిట్టంగా అమలు చేశాం. ఈ ప్రణాళికలో భాగంగానే రూ.7.20 కోట్ల వ్యయంతో పుట్టపర్తి విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేశాం. శ్రీసత్యసాయి బాబా జయంతోత్సవాలకు ముందే కీలక విద్యుత్ పనులను పూర్తి చేశాం. ఈ ఉత్సవాలకు తరలివచ్చే లక్షలాది మంది భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో వుంచుకుని, నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరానే ధ్యేయంగా 150 మంది డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సిబ్బందిని నియమించడంతోపాటు 60 మంది కాంట్రాక్టు సిబ్బందిని సేవలకు అందుబాటులో వుంచాం. ఈ కృషి వినియోగదారుల పట్ల అంచలంచలమైన సంస్థ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని గట్టిగా విశ్వసిస్తున్నాం.

- ఎపిఎస్ పిడిసిఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి

## ఏనుగు జాడకై 'డ్రోన్'తో జల్లెడ

కుప్పం, నవంబరు 14 ప్రభాతవార్త: కుప్పం మండలం కూర్మానిపల్లి మల్లకుంట వద్ద రైతు కిట్టప్పను హతమార్చిన ఏనుగు జాడను కనుగొనేందుకు అటవీ అధికారులు సరిహద్దు అటవీ ప్రాంతాన్ని డ్రోన్ సాయంతో జల్లెడ పట్టారు. కుప్పం సరిహద్దుతో పాటు తమిళనాడు అటవీ ప్రాంతంలో సైతం డ్రోన్ ఎగరవేయించారు.అయితే ఏనుగు జాడ తెలియరాలేదు. అయితే ఏనుగు తమిళనాడులోని హోసూరు వైపు వెళ్లి ఉంటుందని అటవీ అధికారులు పేర్కొంటున్నారు. మరలా ఏనుగు తిరిగి ఇటువైపు రాకుండా ఇరు రాష్ట్రాల అటవీ అధికారులు అప్రమత్తమైనట్లు తెలిసింది. ఏనుగును దట్టమైన అటవీ ప్రాంతంలో తరిమేందుకు తమిళనాడు అధికారులతో మాట్లాడినట్లు ఎఫ్ఆర్వో జయశంకర్ తెలిపారు.

## నర్సింగ్ ప్రవేశాల నిబంధనల సవరణ

విజయవాడ, నవంబరు 14 పభాతవార్త ప్రతినిధి: భారత నర్సింగ్ కౌన్సిల్ (ఐఎన్‌సీ) మార్గదర్శకాలకు అనుగుణంటీ అనుగుణంగా ప్రైవేటు నర్సింగ్ కళాశాలల్లో బీఎస్సీ నర్సింగ్ ప్రవేశాల నిబంధనలను సవరిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. 2025-26 నుంచి నీట్ నర్సింగ్ ప్రవేశపెట్టేవరకు ఏపీ నర్సింగ్ సెట్-2025 ర్యాంకు, స్కోరు ఆధారంగా ప్రవేశాలు జరుగుతాయని పేర్కొంది. జనరల్ విద్యార్థులకు 50 పర్సంటైల్, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు 40, జనరల్-పిడబ్ల్యూడీలకు 45, ఎస్సీ, ఎస్టీ, ఎబీసీ క్యాటగిరీలకు చెందిన పిడబ్ల్యూడీలకు 40 పర్సంటైల్‌ను అర్హతగా నిర్ణయించింది. కన్వీనర్ కోటా 60 శాతానికి రిజర్వేషన్ వర్తిస్తుందని, మేనేజ్‌మెంట్ కోటా 40 శాతం వెబ్ కౌన్సెలింగ్ ద్వారా మెరిట్ ఆధారంగా ఎంపికచేస్తామని పేర్కొంది. ఈ రెండు కోటాల ప్రవేశాలను డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య యూనివర్సిటీ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించి, వెబ్ కౌన్సెలింగ్ నిర్వహిస్తుందని పేర్కొంది. మైనార్టీ కళాశాలల్లో సీట్లు ముందుగా ఆ వర్గం అభ్యర్థులతో నింపాలని, వారు లేకపోతే మెరిట్ ఆధారంగా ఇతరులకు కేటాయించాలని పేర్కొంది. ఎంపిక భాధ్యతను వీసీ నేతృత్వంలోని కమిటీకి అప్పగించింది.

## ఓఎంసీ గనుల సరిహద్దుల నిర్ధారణ కమిటీ పునర్నియామకం

విజయవాడ, నవంబరు 14 పభాతవార్త ప్రతినిధి: ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి చెందిన గనుల హద్దులను క్షేత్రస్థాయిలో ఖరారు చేసేందుకు సుప్రీం కోర్టు ఆదేశాలతో ఏర్పాటు చేసిన కమిటీని పునర్నియమిస్తూ ప్రభుత్వం ఉత్త ర్వులు జారీ చేసింది. తొలుత ఈ కమిటలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుధాంశు దులియా ఛైర్మన్‌గా, కేంద్ర సాధికార కమిటీ తరపున చంద్రప్రకాశ్ గోయల్, గనుల శాఖ సంయుక్త సంచాలకుడు డి.శ్రీనివాసరావు, అనంతపురం డీఎఫ్ఓ గురుప్రభాకర్, కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ తరపున డాక్టర్ జి.త్రినాథ్‌కుమార్ సభ్యులుగా సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖ సంచాలకుడిని కన్వీనర్‌గా నియమించారు. వీరితో పాటు అనంతపురం కలెక్టర్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖకు చెందిన కర్నూలు ఆర్‌జెడీ, గనుల శాఖ డీడీ కమిటీకి సహకారం అందిస్తానని గతంలో ఇచ్చిన ఉత్తర్వుల్లో పేర్కొ న్నారు. తాజాగా వీరిని కమిటీ నుంచి తొలగించి, సుప్రీం కోర్టు సూచించిన శాఖ అధికారులనే సభ్యులుగా కొనసాగేలా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు షురూ!

విజయవాడ, నవంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. విజయవాడలోని ఠాగూర్ లైబ్రరీలో స్థానిక శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజాభివృద్ధికి వ్యక్తి అభివృద్ధికి పుస్తక పఠనం ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు ఆధునిక దేవాలయాలు అయిన గ్రంథాలయాల ఆవశ్యకతను ఆధునిక తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా రచయితల సంఘ కార్యదర్శి డాక్టర్ జీవి పూర్ణచంద్ర, కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి, చంద్రిక యుపిఎస్సి ట్రైనర్, గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి, సిబ్బంది జి ఉమారాణి, వై.ధనలక్ష్మి, డి.నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, ఫణిబాబు, దుర్గమ్మ, సునీత, బ్రైట్ మైండ్స్ అధ్యక్షురాలు స్వాతి పూర్ణిమ, వివిధ స్కూల్స్ విద్యార్థులు తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయులు టీచర్స్ పాల్గొన్నారు.






విసిని సత్కరిస్తున్న దృశ్యం

## విలువలతో కూడిన విద్య విద్యార్థులకు అవసరం

### ద్రవిడ వర్సిటీ వి.సి. ఆచార్య దొరస్వామి

కుప్పం, నవంబరు 14 ప్రభాతవార్త: ప్రస్తుత తరుణంలో విద్యార్థులకు విలువలతో కూడిన విద్య ఎంతో అవసరం అని ఇందుకు తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలని ద్రవిడ వర్సిటీ వైస్ ఛాన ్సలర్ ఆచార్య ఎం.దొరస్వామి సూచించారు. శు క్రవారం స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో భారత రత్న దివంగత నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి విసి ఆచార్య దొరస్వామి, ఎస్వీ గ్రూప్స్ ఛైర్మన్ బిఎం దయానిధి, డైరెక్టర్ లోహిత కృష్ణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విసి మాట్లాడుఎతూ నేటి బాలలే రేపటి నవభారత రత్నాలు అని వారి బంగారు భవితకు అందరూ కలసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. పిల్లలు ఇష్టపడి చదవడం అలవర్చుకోవాలన్నారు. చిన్నతనం నుంచే అ ందరితో సోదరభావంతో మెలగాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### విజయవాడ భవానీ దీపంలో

## అడ్వెంచర్ థ్రిల్ సిటీ

విజయవాడ, నవంబరు 14 పభాతవార్త ప్రతినిధి: విజయవాడ లోని భవానీ ద్వీపంలో 'అడ్వెంచర్ థ్రిల్ సిటీ' ఏర్పాటుకు విశ్వనాథ్ ఎవెన్యూ సంస్థకు పది ఎకరాల భూమి కేటాయింపుతో పాటు రాష్ట్ర పర్యాటక విధానంలో భాగంగా ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలు ప్రకటించింది. ఈ నెల 7న రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస ఐపీబీ) సమావేశంలో నిర్ణయించిన మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని పర్యాటక శాఖను ఆదేశించింది. పర్యాటకులను ఆకట్టుకునేలా ప్రాజెక్ట్ ఏర్పాటుకు రూ.51.48 కోట్లు వెచ్చించనున్నారు. దీంతో 250 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించింది.

### తాళ్ళపాలెంలో వినోదాల ఉద్యానం

విజయవాడ, నవంబరు 14 పభాతవార్త ప్రతినిధి: కృష్ణాజిల్లా మచిలీపట్నం వద్ద తాళ్ళపాలెంలో రూ.157.53 కోట్లతో వినోదాల ఉద్యానం, రిసార్ట్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన మైరా బేసైడ్ రిసార్ట్స్‌కు 20 ఎకరాల భూమి కేటాయించడంతో పాటు పలు రాయితీలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాజెక్ట్ ఏర్పాటుతో 380 మందికి ఉపాధి లభించ నుంది. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని పర్యాటక సంస్థను ఆదే శిస్తూ, ఆ శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి అజయ్‌జైన్ ఉత్తర్వులు జారీ చేశారు.

# మగువ మెచ్చిన పిఛ్‌వాయిూ!

ఫ్యాషన్ ఫ్యాషన్

టీనేజీ అమ్మాయిలయినా, పాతికేళ్ల పడుచులయినా పదహారణాల తెలుగుదనం ఉట్టిపడేది లంగాఓణీ కడితేనే కదా! అందుకే అమ్మాయిలు ఇప్పుడు వాటికే ఓటేస్తున్నారు. పెళ్లి కూతుర్ని చేసినప్పుడు, స్నేహితురాలి రిసెప్షన్.. అంటూ వేడుకలకి సంప్రదాయ దుస్తుల్లో సందడి చేస్తున్నారు. ఇంత మది మెచ్చే పరికిణీఓణీ ఎప్పుడూ ఒకే తరహా డిజైన్‌లో ఉంటే ఏం బాగుంటుదనుకున్నారేమో డిజైనర్లు.. సంప్రదాయ దుస్తులకి చారిత్రక కళల్ని జోడిస్తున్నారు. అలా ఇప్పుడు ట్రెండ్ అవుతున్నాయ్ ఈ 'పిఛ్‌వాయి లంగాఓణీ'లు పిచ్‌వాది.. దాదాపు నాలుగువదల ఏళ్ల చరిత్ర. రాజస్థాన్‌లోని నాథ్‌ద్వారాకి చెందిన ప్రాచీన కళ ఇది.



# దివ్యాంగ విద్యార్థుల కోసం ..



అలా **చూపు పోయింది!....**19 ఏళ్ల వయసులో లుధియానాలోని ఓ కాలేజీలో బీఎస్సీ నర్సింగ్ రెండో సంవత్సరం చదువుతున్న ప్పుడు మెనింజైటిస్ (బ్రెయిన్ ఫీవర్)కి లోనయ్యారు కిరణ్. ఈ సమస్య కారణంగా నేను కంటి చూపు పూర్తిగా కోల్పోయా. ఒకానొక సమయంలో నా జీవితమే ముగిసిందన్నకున్నా. కానీ నా కుటుంబం, స్నేహితులు

శారీరక, మానసిక రుగ్మత లలో ముందు కెళ్ల కుండా అడ్డు కుంటా యను కుంటారు. చాలామంది. కానీ పట్టుదల, అంకితభావంతో ఈ లోపాల్ని జయించినప్పుడే మనమేంటో నిరూపించుకోగలమంటున్నారు డాక్టర్ కిరణ్ కుమారి. 19 ఏళ్ల వయసులో ఓ అరుదైన ఆరోగ్య సమస్య కారణంగా కంటి చూపును కోల్పోయిన ఆమె జీవితం ఒక్క సారిగా చీకటైంది. అయినా ఆ చీకట్లోనే జీవితాంతం మగ్గాలను కోలేదు. సానుకూల దృక్పథంతో అడుగు ముందుకేసి ఉన్నత చదువులు చదివారు. ప్రస్తుతం పంజాబీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆమె.. మరోవైపు దివ్యాంగులు, దృష్టిలోపం ఉన్న వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు. ఇలా ఆమె చొరవను గుర్తించిన 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐసీఎస్ఎస్ఆర్)' ఇటీవలే ఓ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ఆమెకు అప్పగించింది. ఇందులో భాగంగా రూ.15 లక్షల గ్రాంట్‌ను కూడా అందించింది. దీంతో ఈ మహిళా ప్రొఫెసర్ కథ నెట్టింట్లో వైరల్‌గా మారింది. ఉన్నట్లుండి కంటి చూపు కోల్పోతే.. ఇక జీవితమే వ్యర్థమను కుంటారు చాలామంది. కానీ కిరణ్ అలా అనుకోలేదు. పంజాబ్‌లోని పటియాలలో పుట్టిపెరిగిన ఆమె చిన్నతనం నుంచి తెలివైన విద్యార్థిని. డాక్టర్ కావాలని, సమాజానికి సేవలందించా లని ఎన్నో కలలుకన్నారు. ఈ లక్ష్యంతోనే ఇంటర్ పూర్తిచేసి మెడికల్ ఎంట్రన్స్ పరీక్ష రాశారు. కానీ పాసవ్వకున్నారు బీఎస్సీ వైద్యుడు ఎంపిక చేయాలని నిర్ణయించుకున్నారు.

ప్రోత్సాహంతో ఈ చీకటి దశ నుంచి బయటపడాలని నిర్ణయించుకున్నా. మూడేళ్లు ఉండి స్థానిక పునరావాస పర్యటన.. చూపు లేకపోయినా నా పనులు నేను సొంతంగా చేసుకోవడం, ఎవరి సహాయం లేకుండా నడవడం, బయటికి వెళ్లడం నేర్చుకున్నా. బ్రెయిలీ, టైపింగ్.. వంటి నైపుణ్యాలూ నాకు అక్కడ నేర్పించారు. దీంతో నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. జీవితంలో ఏదైనా సాధించగలననిపించింది. ఆపై 'ఇంగ్లీష్ బ్రెయిలీ స్టెనోగ్రఫీ' ఏడాది కోర్సు పూర్తిచేసి.. స్థానికంగా ఉన్న ఓ ఎడ్యుకేషన్ సెంటర్‌లో 'స్టెనోగ్రఫీ ఇన్‌స్ట్రక్టర్‌గా' చేరారు. అక్కడ అంధ విద్యార్థులకు స్టెనోగ్రఫీ పాఠాలు చెప్పా.. అంటోన్న కిరణ్.. దృష్టి లోపం ఉన్న విద్యార్థుల సంక్షేమం కోసం పలు విద్యా సంస్థలతో కలిసి పనిచేశారు.

**వాళ్ల కోసం.. ...** ఓ సెంటర్! ఇలా దృష్టిలోపం ఉన్న విద్యార్థుల సంక్షేమం కోసం పాటుపడేదే తనకూ ఉన్నత చదువులు చదవాలన్న ఆలోచన వచ్చిందంటున్నారు కిరణ్. ఆపై అదే విశ్వవిద్యాలయంలో సోషియాలజీ చదివారు. ఇలా పీజీలో ప్రతిభ కనబరిచి యూనివర్సిటీలోనే రెండో స్థానంలో నిలిచిన యూజీసీనెట్‌లో అర్హత సాధించి.. పంజాబీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఇలా ఓ ఉపాధ్యాయురాలుగా అటు విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే.. ఇటు 'దృష్టి లోతుగా అధ్యయనాలు చేసి పీహెచ్‌డి పట్టా కూడా అందుకున్నారు. 'ఓ ప్రొఫెసర్‌గా విద్యార్థులకు పాఠాలు బోధించడమే కాదు.. దివ్యాంగులుదృష్టి లోప విద్యార్థుల సంక్షేమం కోసం యూనివర్సిటీలో ఓ ప్రత్యేక కేంద్రం పంజాబ్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన సలహా బోర్డులో 2018లో సభ నామినేట్ అయినప్పుడు ఈ ప్రతిపాదనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. 2021లో అది వచ్చింది.. అం టోన్న కిరణ్.. ఈ సెంటర్ ద్వారా ఈ యూని వర్సిటీ దివ్యాంగ విద్యార్థుల కోసం పాటుపడుతున్నారు.

# నీ వెనకే నేనుంటా !



అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, సకల దేవాధిదేవుడు శ్రీమన్నారాయణుడు. జగన్నాథుడైన ఆ మహివిష్ణువు ధరించిన దశావతారాల్లో ప్రతి ఒక్కటీ ప్రత్యేకమే. ఓం నమో నారాయణాయ' అన్న అష్టాక్షరీ మంత్ర పూర్ణ స్వరూపం శ్రీకృష్ణ భగవానుడు. 'కృష్ణస్తు భగవాన్ స్వయమ్' అన్న మహర్షుల వాక్కుకు ప్రతిగా శిష్టరక్షకుడిగా, దుష్టశిక్షకుడిగా, ధర్మపరిరక్షకుడిగా ఆయన అవతరించాడు. 'కృష్ణ' అన్న పేరు పరమ పవిత్రమైంది. అతి విశిష్టమైంది. కృష్ణ అన్న పదంలోని 'క' కారం బ్రహ్మ =చకం. 'ఋ'కారం విష్ణు వాచకం. 'ష'కారం శివ వాచకం. 'ణ' కారం ధర్మవాచకం. ఆ పేరులో కల దేవతలూ నిక్షిప్తమై ఉన్నారు. ఒక్క కృష్ణ నామస్మరణం సర్వదేవతా ప్రార్థనా పుణ్య పాదితమై, ధర్మమార్గ ప్రబోధితమై, సకల పాపహరణమై నిలిచి, తలచిన వారికి ముక్తిని పాదిస్తుంది. తయుగంలో ధ్యానం వల్ల, త్రేతాయుగంలో యజ్ఞం వల్ల, ద్వాపరయుగంలో పూజలు, వ్రతాల వల్ల అదే ఫలితాలన్నీ కలియుగంలో కేవలం హరేరామ హరేరామ రామరామ హరేహరే, హరేకృష్ణ కృష్ణ కృష్ణకృష్ణ హరేహరే అన్న నామమంత్ర స్మరణతో పొందగలుగుతారు. దీన్ని స్వయంగా మ్మదేవుడు నారదుడికి వివరించాడని పురాణ వచనం. హావిష్ణువు మహోన్నత అవతారమైన శ్రీకృష్ణుడు... అసంఖ్యాక రాక్షసుల అరాచకాలను వెంచలేక, ఆ దుష్టుల భారాన్ని మోయలేక, శరణు కోరిన భూదేవి కోరికను మన్నించాడు. మిపై అవతరించాడు. శ్రీముఖ నామ సంవత్సరం, శ్రావణమాసం, బహుళ అష్టమి తిథి, రోహిణీ వృషభ లగ్నంలో జన్మించిన అత్యంత శుభ ముహూర్తం. కంసుడి బారినపడకుండా దేవుణ్ణి గోకులంలో దించాడు వసుదేవుడు. అక్కడ పూతన, శకటాసుర, వృత్రాసుర, ధేనుకాసుర, సురాది ఎందరో రాక్షసులను బాల్యంలోనే సంహరించాడు మాధవుడు. బాలకృష్ణుడిగా, చిలిపి అడిగా, రాధాకృష్ణుడిగా దర్శనమిచ్చాడు. శ్రీకృష్ణ లీలంటే ఇష్టపడని వాళ్లుండరు. కానీ ఆ లీలు వివరించే కథలు కేవలం కాలక్షేపం కోసం కాదు. జ్ఞాన వైరాగ్యాలతో కూడకుని, భక్తి శ్రద్ధలకు నెలవైనవి. అందులో నివృత్తి మార్గం వివరించడం విశేషం.

# నవ్వుల విందు



ఎదుటి వ్యక్తి ప్రేమగా పలకరించి.. ఓ చిరునవ్వు చిందిస్తే చాలు మనసుకు హాయిగా ఆహ్లాదంగా ఉంటుంది. నవ్వుల గొప్పతనం తెలిసిన పాకశాస్త్ర ప్రవీణులు కేకుల్నీ, కుకీకస్‌నీ స్మైలీలుగా రూపొందించారు. విరబూసిన ఈ నవ్వుల్ని చూస్తే మన ముఖాల్లో వెలుగులు పూయడం ఖాయం.



# చుక్కకూర ప్రయోజనం- 2

ఆరోగ్య భాగ్యం

**జీర్ణక్రియ:** చుక్కకూరలోని అధిక ఫైబర్ తిన్న తర్వాత భోజనం అరుగుదలకి, కడుపుబ్బరానికి మంచిది. ఆహారం తేలికగా జీర్ణమై శరీరానికి ఆరోగ్యానిస్తుంది. నోటిలో అధిక లాలాజలం ఊరేవారికి మంచిది. ఆకలిని కల్గిస్తుంది. వాంతులు, వికారం, ఎసిడిటీ, మొలలు, ఫిస్టులా, నీళ్ళ విరేచనాలు, అల్సర్స్, స్కర్వీ వంటి జీర్ణకోశ సమస్యల్ని వేడిని, మంటని తగ్గిస్తుంది. ఆ రుచిని తొలగించి రుచిని పుట్టిస్తుంది. అనారోగ్యాలతో బాధపడి కోలుకునే వారికిది పథ్యంగా పనిచేస్తుంది. **ఎముకలు :** చుక్క కూరలోని కాల్షియం వల్ల ఎముకలు పటిష్టంగా తయారవుతాయి. ఇది ఎదిగే పిల్లలకి చాలా మంచిది. పిప్పిపళ్ళు రావు. పాలదంతాలు, శాశ్వత దంతాలు వచ్చేటప్పుడు పిల్లలకి మంచిది. ఎత్తు పెరుగుతారు. వయస్సు పెరిగే కొద్దీ వచ్చే సమస్యల్ని కీళ్ళ నొప్పులు మెడ, నడుంనొప్పి, ఎముకల పెళుసుదనాన్ని తగ్గించి ఆస్టియొపోరోసిస్ వ్యాధి రాకుండా కాపాడుతుంది. **గుండె:** చుక్కకూరలోని పాలీఫినాల్స్ వల్ల గుండెలో బ్లాక్స్ రాకుండా చేస్తుంది. రక్తనాళాల్లో క్రొవ్వు పేరుకోకుండా బి.పి.ని కంట్రోల్ చేస్తుంది రక్త నాళాల్లో నైట్రిక్ ఆక్సైడ్ సెల్ బాగా పెరిగేటట్లు చేస్తుంది. దీని వల్ల రక్తనాళాలు వ్యాకోచం చెందుతాయి. హార్ట్ఎటాక్, స్ట్రోక్ పక్షవాతం, గుండె జబ్బులు రావు. రక్తప్రసరణ మెరుగవుతుంది. ఎనర్జీ లెవల్స్ పెరుగుతాయి. **జుట్టు:** జుట్టు రాలడం, చుండ్రు, తెల్లవెంట్రుకలు రావడం వంటి సమస్యలు రాకుండా జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. స్కాల్ప్‌కి మంచిది. కేశ సౌందర్యం మెరుగుపడుతుంది. **చర్మం :** చుక్కకూరలోని విటమిన్ ఎ,సి వల్ల గజ్జి, తామర, పొక్కులు, గుల్లలు, పుండ్లు, చర్మసమస్యలు తగ్గిపోతాయి. గాయాలు, పుండ్లపై చుక్కాకు రసం రాస్తే త్వరగా మానుతుంది. **ఇమ్యూనిటీ :** చుక్కకూలోని విటమిన్ సి, ఆంటీ ఆక్సిడెంట్స్ వల్ల తరుచు రోగాల బారిన పడకుండా చేస్తుంది. జ్వరాల ఎలర్జీలు, వైరల్ ఇన్ఫెక్షన్స్ రావు. వాపులు తగ్గుతాయి. **ఔకేన్సర్లు:** చుక్కకూరలోని ఆంటి కేన్సర్ గుణం వల్ల శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ని తగ్గించి రొమ్ము కేన్సర్, సర్విక్స్ కేన్సర్, మలాశయ కేన్సర్, రెక్టల్ కేన్సర్ల్ని తగ్గిస్తాయి. **స్త్రీలు:** బహిష్టు సమస్యలని అధిక రక్తస్రావాన్ని **స్త్రీలు:** బహిష్టు సమస్యలని అధిక రక్తస్రావాన్ని నిరోధిస్తుంది. రక్తహీనత లేకుండా చేస్తుంది. ఇది గర్భిణీలకి, బాలంతలకి మంచిది. బాలింతలకి పాలు పడతాయి. **పురుషులు :** చుక్కకూరలోని జింక్, విటమిన్ వల్ల వీర్యవృద్ధి, వీర్యకణాల చలనం, లైంగిక సామర్థ్యం పెరుగుతుంది. సంతానలేమి ఉన్న వారు దీన్ని వాడడం మంచిది. **కన్ను :** చుక్క కూరలోని ఎ విటమిన్ వల్ల రేచీకటి, దృష్టిలోపాలు తగ్గుతాయి. కంటిచూపు మెరుగవుతుంది. ఎదిగే పిల్లలకి చుక్కకూరని ఇవ్వడం వల్ల కంటి అద్దాలు వాడనవసం లేదు. **యూరిన్ :** మూత్రంలో మంట, నొప్పి, చీము రావడాన్ని తగ్గించి మూత్ర విసర్జన సాఫీగా జారీ అయ్యేలా చేస్తుంది. మూత్రమార్గంలో ఏర్పడు ఇన్ఫెక్షన్స్‌ని తగ్గిస్తుంది. డయాబెటిస్: రక్తంలో చక్కెరస్థాయిల్ని తగ్గించి డయాబెటిస్‌ని కంట్రోల్ ఉంచుతుంది. శంకకీర భాగాలకి ఆక్సిజన్ సరఫరా బాగా జరిగేలా చేసి అదనపు క్రొవ్వు, బరువుని తగ్గిస్తుంది.



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**చెలి చిట్కా**

- మాదీఫలకాయ, గోరింటాకు, నారింజలవేరు చెక్కనూరి రాసిన అరికాళ్లమంటలు తగ్గును.
- కాల్చిన అల్లపుముక్కను ఉప్పుతో అద్ది తింటున్న అరుచి తగ్గును.
- కృష్ణతులసి ఆకురసమును కర్పూయలగంధముతీసి (రెండూకలిపి రాయచుండిన తెల్లమచ్చలు పోవును

తెర

# 'బైకర్' సాంగ్ రిలీజ్



చార్మింగ్ స్టార్ శర్వా, మాళవిక నాయర్, అభిలాష్ రెడ్డి కంకర, యువి క్రియేషన్స్ 'బైకర్' నుంచి ప్రెట్టీ బేబీ సాంగ్ రిలీజ్‌చార్మింగ్ స్టార్ శర్వా తన అప్ కమింగ్ మూవీ 'బైకర్' లో మోటార్‌సైకిల్ రేసర్‌గా ప్రేక్షకులను థ్రిల్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో యువి క్రియేషన్స్ ఈ సినిమాని నిర్మించింది. ఫస్ట్ లుక్, ఫస్ట్ ల్యాప్ గ్లింప్స్‌తో ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసింది.'ప్రెట్టీ బేబీ' వీడియో సాంగ్ ని రిలీజ్ చేసిన మేకర్స్ బైకర్ మ్యూజిక్ ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేశారు. జిబ్రాన్ ఈ పాటని అదిరిపోయే బీట్స్ తో డ్యాన్సింగ్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. ఈ సాంగ్ లో శర్వా, మాళవిక నాయర్ కెమిస్ట్రీ అదిరిపోయింది. 1990, 2000 బ్యాక్ డ్రాప్ లో సాగే"బైకర్" రేసింగ్ యాక్షన్‌తో పాటు ఎమోషనల్, మల్టీ జనరేషనల్ ఫ్యామిలీ డ్రామా. ఈ సినిమాకి సినిమాటోగ్రఫీ జె.యువరాజ్, అనిల్ కుమార్ పి ఎడిటర్. రాజీవన్ ప్రొడక్షన్ డిజైనర్. ఎ పన్నీర్ సెల్వం ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు, ఎన్ సందీప్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. బైకర్ డిసెంబర్ 6న థియేటర్లలో రిలీజ్ కానుంది.

# "మాస్టర్ సంకల్ప్" ట్రైలర్ లాంచ్



పలు ప్రతిష్టాత్మక అవార్డ్ లు పొందిన చిల్డ్రన్ ఫిలింస్ రూపొందించి దర్శక నిర్మాతగా తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు డా. భీమగాని సుధాకర్ గౌడ్. ఆయన శ్రీలక్ష్మి ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్, సంతోష్ ఫిలింస్ బ్యానర్స్ పై ఆదిత్య, క్రియేటివ్ జీనియస్, విక్కీస్ డ్రీమ్, డాక్టర్ గౌతమ్, అభినవ్ వంటి బాలల చిత్రాలను ప్రేక్షకులకు అందించారు. హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ప్రముఖ నటులు శివాజీ రాజా మాస్టర్ సంకల్ప్ చిత్ర ట్రైలర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దర్శక నిర్మాత డా. భీమగాని సుధాకర్ గౌడ్, శ్రీ మిత్ర చౌదరి, పెంచల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగానటుడు శివాజీ రాజా మాట్లాడుతూ పిల్లలు బాగుంటేనే సమాజం బాగుంటుంది. శ్రీ మిత్ర చౌదరి మాట్లాడుతూ ఫిలింమేకర్‌గా సుధాకర్ గౌడ్ గారు కమర్షియల్ సినిమాలు చేసి డబ్బులు సంపాదించుకోవచ్చు. కానీ ఆయన ఒక విద్యావేత్తగా బాలలను దగ్గరగా చూసిన అనుభవంతో వారు అన్ని విధాలా అభివృద్ధి చెందాలని, మంచి పౌరులుగా ఎదగాలని సినిమాల ద్వారా తన వంతు ప్రయత్నం చేస్తున్నారు. అన్నారు.పెంచల్ రెడ్డి మాట్లాడుతూ సుధాకర్ గౌడ్ గారు గతంలో ఆదిత్య, క్రియేటివ్ జీనియస్, విక్కీస్ డ్రీమ్, డాక్టర్ గౌతమ్, అభినవ్ వంటి బాలల చిత్రాలను మనకు అందించారు. ఆయన చేస్తున్న ఆరవ బాలల చిత్రం మాస్టర్ సంకల్ప్ ట్రైలర్ చాలా బాగుంది. యోగ, ధ్యానం వంటి మన ప్రాచీన సాధన మార్గాల ద్వారా పిల్లల్లో మానసిక రుగ్మతలను ఎలా తొలగించవచ్చో ఈ చిత్రం ద్వారా సుధాకర్ గౌడ్ గారు చక్కగా చూపించారు. అన్నారు.

# 'కనకం లిరికల్' సాంగ్ రిలీజ్



మెట్రో శిరీష్ , శ్రియ శరణ్ ఏకే పిక్చర్స్ నాన్‌వయొలెన్స్ నుంచి కనకం లిరికల్ సాంగ్ రిలీజ్ మెట్రో శిరీష్ , శ్రియ శరణ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం నాన్‌వయొలెన్స్. ఆనంద కృష్ణన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఏకే పిక్చర్స్ నిర్మిస్తుంది.ఈ సినిమా నుంచి యువన్ శంకర్ రాజా కంపోజ్ చేసిన కనకం సాంగ్ ని రిలీజ్ చేశారు. భాష్య శ్రీ అర్థవంతమైన సాహిత్యంతో అలరించారు. మెట్రో శిరీష్ , శ్రియ శరణ్ ఎనర్జిటిక్ మూవ్స్‌తో ఆకట్టుకున్నారు.ఈ చిత్రంలో బాబీ సింహా, యోగి బాబు, అదితి బాలన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.యువన్ శంకర్ రాజా మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ ఎన్ ఎస్ ఉతయకుమార్, ఎడిటర్ శ్రీకాంత్.నటీనటులు: మెట్రో శిరీష్, బాబీ సింహా, యోగి బాబు, అదితి బాలన్ .

# 'దేవగుడి' రియల్ స్టోరీ

వేడుకలో హీరో శ్రీకాంత్ కంటెంట్‌ను నమ్ముకుని చెబుతున్నా.. 'దేవగుడి'తో సక్సెస్ కొడుతున్నాం నిర్మాత బెల్లం రామకృష్ణా రెడ్డిపుష్యమి ఫిలిం మేకర్స్ బ్యానర్ పై బెల్లం సుధారెడ్డి సమర్పణలో బెల్లం రామకృష్ణా రెడ్డి రచనా, స్వీయ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న చిత్రం 'దేవగుడి'. ఈ చిత్రానికి లక్ష్మీ మ్రకాంత్ కనికే డిఓపిగా పని చేస్తుండగా షేక్ మదీన్, రఘు కుంచె సంగీతాన్ని అందించారు. నాగిరెడ్డి ఎడిటింగ్ బాధ్యతలను నిర్వర్తించారు. అభినవ శౌర్య, నరసింహా, అనుశ్రీ ప్రధాన పాత్రలు పోషించగా పలువురు నటీనటులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు. హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ.. 2013లో రామకృష్ణా రెడ్డి నిర్మాతగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టారు. ఎంతో ప్యాషన్‌తో ఇండస్ట్రీలోకి వచ్చిన ఆయన ఎక్కడా కాంప్రమైజ్ అవకుండా సినిమాలు నిర్మించి సక్సెస్ అయ్యారు. అప్పట్లో . మీరే డైరెక్షన్ చేయవచ్చు కదా అని అనేవాడిని. వెంటనే డైరెక్టర్‌గా మారారు. ఆయన దర్శకత్వంలో వస్తున్న ఈ 'దేవగుడి' చిత్రం మంచి సక్సెస్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. దర్శకనిర్మాత బెల్లం రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. ఈ వేడుకకు వచ్చిన మీడియా మిత్రులకు, బంధుమిత్రులకు ధన్యవాదాలు. 2013లో శ్రీకాంత్‌గారితో పుష్యమి ఫిలిం మేకర్స్ శ్రీకారం చుట్టాము. శ్రీకాంత్‌గారు ఏ నోటితో అన్నారో ఆ రోజు.. భయ్యా నువ్వు డైరెక్టర్ అయిపోవచ్చుగా అన్నీ.. ఆ తర్వాత నేను డైరెక్టర్‌గా మారాను.దృశ్యకావ్యం చేశాను. అప్పుడు కూడా ఆయన అభినందించారు. ఇప్పుడు మళ్లీ మా 'దేవగుడి' కోసం వచ్చారు. డిసెంబర్ 19న 'దేవగుడి' ఫైర్ ఉంటుంది.



# 'అనంత' టీజర్ లాంచ్



జగపతిబాబు, సుహాసిని ప్రధాన పాత్రల్లో వెటరన్ డైరెక్టర్ సురేష్ కృష్ణ దర్శకత్వంలో రూపొందిన డిఫైన్ ఫిల్మ్ 'అనంత' ఇన్నర్ వ్యూ బ్యానర్ పై గిరీష్ కృష్ణమూర్తి నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఆడియో టీజర్ లాంచ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. డైరెక్టర్ సురేష్ కృష్ణ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా నేను సినిమాలు చేస్తున్నాను. ఎంతో మంది ఎన్నో రకాలుగా నన్ను గుర్తిస్తున్నారు. గౌరవిస్తున్నారు. ఇంతకాలం నేను ఏం పొందాను తమ్మారెడ్డి భరద్వాజ్ మాట్లాడుతూ.. సురేష్ కృష్ణ గారు గొప్ప దర్శకులు. సినిమా అంటే ఎంతో ప్రేమ. ఆయన ఎప్పుడూ కూడా వర్క్ చేస్తూనే ఉన్నారు. ఇప్పుడు అనంత సినిమాతో వస్తున్నారు. సాయి మాధవ్ బుర్ర మాట్లాడుతూ.. సురేష్ కృష్ణగారి వేడుకలో నేను భాగం అవ్వడం చాలా గర్వంగా ఫీల్ అవుతున్నాను. డైరెక్టర్ వీర శంకర్ మాట్లాడుతూ.. సురేష్ కృష్ణ గారు ఐకానిక్ డైరెక్టర్. ఆయన అన్ని భాషల్లో సినిమాలు చేశారు అని అన్నారు.

# "రాజు వెడ్స్ రాంబాయి" అందమైన ప్రేమ కథ - అడివి శేషు

అఖిల్, తేజస్విని జంటగా నటిస్తున్న సినిమా "రాజు వెడ్స్ రాంబాయి". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్స్ ప్రొడక్షన్ ప్రేక్షకుల ముందుకు తీసు కొస్తోంది. "రాజు వెడ్స్ రాంబాయి" చిత్రాన్ని డా.నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాముఖి సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్ పై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మిస్తున్నారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహిస్తున్నారు. నవంబర్ 21న "రాజు వెడ్స్ రాంబాయి" సినిమాను వంశీ నందిపాటి ఎంటర్‌టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నారు. గురువారం హైదరాబాద్ లో హీరో అడివి శేష్ అతిథిగా ఈ చిత్ర ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి మాట్లాడుతూ రాంబాయి టైటిల్ సాంగ్ ను సోషల్ మీడియాలో ఇండియా వైడ్ టాప్ 2 లో ట్రెండ్ అయ్యేలా చేసిన ప్రేక్షకులు అందరికీ థ్యాంక్స్.నటుడు చైతు జొన్నలగడ్డ మాట్లాడుతూ మా సినిమా ఎలా ఉంటుందో ట్రైలర్ లో చిన్న శాంపిల్ మాత్రమే చూపించాం అన్నారు. నటుడు శివాజీ రాజా మాట్లాడుతూ ఇది చిన్న సినిమా కాదు. ఈ మూవీ వెనక ఈటీవీ విన్, బన్నీ వాస్, వంశీ నందిపాటి లాంటి వాళ్లున్నారు. రాంబాయి నీ మీద నాకు అనే పాట పెద్ద హిట్ అయ్యింది. అన్నారు.నిర్మాత బన్నీ వాస్ మాట్లాడుతూ "రాజు వెడ్స్ రాంబాయి" సినిమాను సపోర్ట్ చేసేందుకు హీరో అడివి శేష్ గారు రావడం సంతోషంగా ఉంది. నిర్మాత రాహుల్ మోపిదేవి మాట్లాడుతూ రకరకాల ప్రేమ కథల్ని మనం తెరపై చూసి మర్చిపోతాం. వాటిలో కొన్ని నిజంగా జరిగినవి కూడా ఉంటాయి. రాజు వెడ్స్ రాంబాయి సినిమా చూస్తే ప్రేమికులు తప్పుల్ని ఎలా సరిదిద్దుకోవాలి, తెలుస్తుంది. డైరెక్టర్ సాయిలు కంపాటి మాట్లాడుతూ "రాజు వెడ్స్ రాంబాయి" కథను వేణు అన్న దగ్గరకు తీసుకువెళ్లినప్పుడు స్క్రిప్ట్ కావాల్సిన ఫార్మేట్‌లో లేదు అన్నారు.



# 'వై నాట్ 300' స్టార్స్‌కు గుడ్ బై



## సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్రక్షాళన

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటతో ఫ్యాన్స్ చాలా అప్‌సెట్ అయ్యారు. వైనాట్ 300 అంటూ భారీ అంచనాలతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ ప్లే ఆఫ్స్ కూడా చేరకుండానే ఇంటి దారిపట్టింది. ఇక ప్రస్తుతం వచ్చే 2026 సీజన్ కోసం డిసెంబరులో వేలం జరగనున్న దృష్ట్యా హైదరాబాద్ ఫ్రాంచైజీ దృష్టి పెట్టింది. ఈ నెల 15లోపు రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాలను ఫ్రాంచైజీలు ప్రకటించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో తమకు అవసరం లేని ప్లేయర్లను వదులుకునేందుకు వై నాట్ 300 సిద్ధమైంది. సన్‌రైజర్స్ తమకు భారంగా మారిన ఆటగాళ్లను వదిలేయనుంది. ముఖ్యంగా టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీతో పాటు, హెన్రిచ్ క్లాసెన్, అభినవ్ మనోహర్, రాహుల్ చాహర్, ఆడమ్ జంపా తదితరులను వదులుకోవాలని నిర్ణయించింది. షమీని రూ.10 కోట్లు పెట్టి కొన్నప్పటికీ, కనీసం 10 వికెట్లు కూడా తీయలేదు. 9 మ్యాచ్‌లు ఆడి 11.23 ఎకానమీతో 6 వికెట్లు మాత్రమే తీసాడు. రూ.3.20 కోట్లుపెట్టి కొనుగోలు చేసిన రాహుల్ చాహర్ కూడా అంతే. ఇక రూ.2.40 కోట్లకు తీసుకున్న ఆడమ్ జంపా రెండు మ్యాచ్‌లు ఆడేసరికి గాయం బారిన పడి ఇంటికి వెళ్లిపోయాడు. అలాగే రూ.3.20 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన అభినవ్ మనోహర్ కూడా తీవ్రంగా నిరాశర్చాడు. 8 మ్యాచ్‌ల్లో 12.20 స్ట్రైక్‌రేట్‌తో 61 పరుగులు చేశాడు. ఇక హెన్రిచ్ క్లాసెన్‌ను వదిలించుకోవాలనే దిశగా హైదరాబాద్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం హెన్రిచ్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పి కేవలం టి20 లీగ్స్ మాత్రమే ఆడుతున్నాడు. పెద్దగా ఫామ్‌లో కూడా లేడు. దీంతో క్లాసెన్‌ను వదిలేసి రూ.23 కోట్లను అకౌంట్‌లో వేసుకోవాలనే ఉద్దేశంలో సన్‌రైజర్స్ ఉంది. ఒక వేళ మళ్లీ వేలంలో క్లాసెన్‌ను రూ.15 కోట్లకు సొంతం చేసుకున్నా రూ.8 కోట్లు మిగులుతాయి. వీరితో పాటు, వేలంలోకి వదిలేసే జాబితాలో హర్షల్ పటేల్ (రూ.8 కోట్లు), జీషన్ అన్సారీ (రూ.40 లక్షలు), ప్యాట్ కమిన్స్ (రూ.18 కోట్లు), ట్రావిస్ హెడ్ (రూ.14 కోట్లు), అభిషేక్ శర్మ (రూ.14 కోట్లు), నితీష్ కుమార్ రెడ్డి(రూ.6 కోట్లు), హర్షల్ పటేల్ (రూ.8 కోట్లు), ఇషాన్ కిషన్ (రూ.11.25 కోట్లు), సిమర్‌జీత్ సింగ్ (రూ.1.50 కోట్లు), అథర్వ టైడ్ (రూ.30 లక్షలు), జయదేవ్ ఉనాద్కత్ (రూ.1 కోటి), కమిందు మెండీస్ (రూ.75 లక్షలు), అనికేత్ వర్మ (రూ.30 లక్షలు), బ్రైడన్ కార్స్(రూ.కోటి), అనికేత్ వర్మ (రూ.30 లక్షలు), ఇషాన్ మలింగా (రూ.1.20 కోట్లు), సచిన్ బేబీ (రూ.30 లక్షలు) ఉన్నారు.



## అనుపమకు వరల్డ్ స్నూకర్ కిరీటం

**న్యూఢిల్లీ:** ఐబిఎస్ఎఫ్ ప్రపంచ స్నూకర్ కిరీటాన్ని దక్కించుకున్న తొలి భారతీయ మహిళగా అనుపమ రామచంద్రన్ నిలిచింది. దోహాలో శుక్రవారం జరిగిన ఉత్కంఠభరితమైన ఫైనల్లో అనుపమ రామచంద్రన్ 3-2తో హాంకాంగ్‌కు చెందిన ఎన్‌జి ఆన్ యీని ఓడించి భారతదేశపు మొట్టమొదటి మహిళల ఐబిఎస్ఎఫ్ ప్రపంచ స్నూకర్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. మూడుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన ఈమెతో జరిగిన పోటీలో 23 ఏళ్ల అనుపమ ఒత్తిడిలో కూడా ఖచ్చితత్వాన్ని ప్రదర్శించింది. నిర్ణయాత్మక ఫ్రేమ్ 60-61 వద్ద బ్యాలెన్స్ చేయబడినప్పుడు, ఆన్ యీ ఒక బ్లాక్‌ను మిస్ చేసింది. దీంతో ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని అనుపమ చివరి లైఫ్‌లైన్‌ను సాధించింది. ప్రారంభ ఫ్రేమ్‌లో ఓడిపోయిన తర్వాత, ఆమె మ్యాచ్‌ను 1-1తో సమం చేసింది, కానీ త్వరలోనే ఆమె మళ్లీ వెనుకబడి పోయింది. నాల్గవ ఫ్రేమ్‌లో ఆమె 29 బ్రేక్‌తో నిర్ణీత స్కోరు సాధించింది. అనుపమ మూడుసార్లు తనను తాను స్నూకర్ చేసింది. ప్రత్యర్థి అవకాశాలను తిరిగి నియంత్రణలోకి తెచ్చుకుంది. ఆన్ యీ పాట్‌లో ఆకుపచ్చ, గోధుమ, నీలం మరియు గులాబీ రంగులతో 25 పాయింట్లు మిగిలి ఉండగా 61-42తో ఆధిక్యంలో ఉంది. కానీ చివరి బ్లాక్‌లో ఊహించని మిస్ మ్యాచ్‌ను మలుపు తిప్పి అనుపమ చారిత్రాత్మక విజయాన్ని పూర్తి చేసింది. అంతకుముందు జరిగిన సెమీఫైనల్లో అనుపమ 3-1తో స్వదేశీయురాలు కీర్తన పాండియన్‌ను ఓడించగా, ఆన్ యీ హాంకాంగ్‌కు చెందిన సో మాన్ యాన్‌ను 3-0తో ఓడించింది.

## ఆసియన్ ఆర్చరీ ఛాంపియన్‌గా అంకిత
### ధీరజ్‌కు పురుషుల రికర్వ్ టైటిల్



**న్యూఢిల్లీ:** భారత్‌కు చెందిన అంకిత భకత్ ఆసియన్ ఆర్చరీ ఛాంపియన్‌గా నిలిచింది. అలాగే ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల రికర్వ్ జట్టు స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. కోసం భారత పురుష ఆర్చర్లు 18 సంవత్సరాల నిరీక్షణకు ముగింపు పలికారు. బంగ్లాదేశ్‌లో శుక్రవారం జరిగిన ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్-2025లో రికర్వ్ ఆర్చరీలో భారతదేశపు తొలి వ్యక్తిగత ఆసియా ఛాంపియన్‌గా అంకితా భకత్ ఢాకాలో చరిత్ర సృష్టించింది. ఆమె ఫైనల్లో పారిస్ ఒలింపిక్స్ రజత పతక విజేత దక్షిణ కొరియాకు చెందిన నామ్ సుహ్యోన్‌ను 7-3 తేడాతో ఓడించి, మహిళల రికర్వ్ వ్యక్తిగత స్వర్ణ పతకాన్ని సాధించింది. ఇక కాంస్య పతక పోరులో దీపికా కుమారికి ఇది మరో ఎదురుదెబ్బ, తోటి దేశస్థురాలు సంగీత చేతిలో షూట్‌ఆఫ్‌లో మరో మ్యాచ్ ఓడిపోయింది, దీంతో సంగీత కాంస్య పతకాన్ని సాధించింది. మరోవైపు, పురుషుల రికర్వ్ ఫైనల్‌లో రాహుల్‌ను ఓడించి, ధీరజ్ బొమ్మదేవేరా మొట్టమొదటి పురుష రికర్వ్ వ్యక్తిగత ఆసియా ఛాంపియన్‌గా టైలిల్‌ను కైవసం చేసుకున్నాడు. ఇక పురుషుల రికర్వ్ జట్టు దక్షిణ కొరియాపై చారిత్రాత్మక విజయం సాధించి బంగారు పతకాన్ని గెలుచుకుంది. యశ్‌దీప్ భోగే, అతాను దాస్‌చ రాహుల్ త్రయం షూటాఫ్‌లో టాప్ సీడ్ దక్షిణ కొరియాను 54 తేడాతో ఓడించి, భారత్‌కు 18 ఏళ్ల పురుషుల రికర్వ్ టీమ్ స్వర్ణ పతక కరువును అధిగమించింది..

## 159కే కుప్పకూలిన సౌతాఫ్రికా
### తొలి రోజు 37 రన్స్‌తో టీమిండియా



**న్యూఢిల్లీ:** రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా తొలి రోజు సౌతాఫ్రికా స్వల్ప స్కోరుకే ఆలౌటైంది. భారత బౌలర్ల దెబ్బకు 159 పరుగులకు సౌతాఫ్రికా కుప్పకూలింది. ఇక తొలి రోజు ముగిసే సమయానికి టీమిండియా ఒక వికెట్ నష్టపోయి 37 పరుగులు చేసింది. కోల్‌కతా వేదికగా తొలి టెస్ట్ మొదటి రోజు శుక్రవారం భారత్ బౌలర్లు చెలరేగడంతో సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో స్వల్ప స్కోరుకే పరిమితమైంది. టాస్ గెలిచిన బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికాకు ఓపెనర్లు ఎయిడెన్ మార్క్‌రమ్, ర్యాన్ రికెల్టర్ వన్డే తరహా బ్యాటింగ్‌తో దూకుడుగా ఆడటంతో తొలి వికెట్‌కు 57 పరుగులు జోడించింది. క్రీజులో సెట్ అయిన ఈజోడీని జస్‌ప్రీత్ బుమ్రా విడదీసాడు. ర్యాన్ రికెల్టన్‌ను క్లీన్ బౌల్డ్ చేయగా, మరుసటి ఓవర్‌లో మార్క్‌రమ్‌ను కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. కెప్టెన్ టెంబా బవుమా(3)ను కుల్దీప్ యాదవ్ పెవిలియన్ చేర్చగా, టోనీ డీ జోర్జితో కలిసి వియాన్ మల్డర్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశాడు. దాంతో సౌతాఫ్రికా 105/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో వియాన్ మల్డర్‌ను కుల్దీప్ యాదవ్ బోల్తా కొట్టించడంతో 4 వికెట్‌కు నమోదైన 43 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కైల్ వెర్రెన్(16), మార్కో జాన్సెన్(0)లను సిరాజ్ ఒకే ఓవర్‌లో ఔట్ చేయడంతో సౌతాఫ్రికాకు కోలుకోలేని దెబ్బ తగిలింది. కార్బిన్ బోచ్(5)ను అక్షర్ పటేల్ వికెట్ల ముందు బోల్తా కొట్టించగా సౌతాఫ్రికా 154/8తో టీ బ్రేక్ వెళ్లింది. మూడో సెషన్ తొలుతే 3 బంతుల వ్యవధిలో సిమన్ హార్మర్(5), కేశవ్ మహరాజ్(0)లను బుమ్రా ఔట్ చేసి సౌతాఫ్రికా ఇన్నింగ్స్‌కు తెరదించాడు. దీంతో మార్క్‌రమ్ (31), వియాన్ మల్డర్ (24), ర్యాన్ రికెల్టన్ 23), టోనీ డీ జోర్జి (24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. తదుపరి టీమిండియా బ్యాటింగ్‌లో ఎడమచేతివాటం పేసర్ మార్కో జాన్సెన్‌పై ఓపెనర్ చెలరేగడంతో, ప్రారంభంలోనే భారత్ యశస్వి జైస్వాల్‌ను కోల్పోయింది. యశస్వి(12) విఫలమైనా, రాహుల్ 59 బంతుల్లో 2 ఫోర్లతో 13 బ్యాటింగ్), వాషింగ్టన్ సుందర్(38 బంతుల్లో 6 నాటౌట్) క్రీజులోఉన్నారు. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో జాన్సెన్ ఒక వికెట్ తీసాడు.

## మాస్టర్స్ జపాన్‌లో.. సెమీఫైనల్స్‌కు లక్ష్య



**న్యూఢిల్లీ:** భారత్ షట్లర్ లక్ష్యసేన్ కుమామోటో మాస్టర్స్ జపాన్‌లో సత్తా చాటుతున్నాడు. అతను మాజీ ప్రపంచ ఛాంపియన్ లోహ్ కీన్ యూను వరుస గేమ్‌లలో ఓడించాడు. జపాన్‌లోని కుమా మోటో మాస్టర్స్ సూపర్ 500 టోర్నమెంట్‌లో భారత ఏస్ లక్ష్యసేన్ శుక్రవారం సెమీఫైనల్‌కు దూసుకెళ్లాడు. లక్ష్య సింగపూర్‌కు చెందిన మాజీ ప్రపంచ ఛాంపియన్ లోహ్ కీన్ యూను కేవలం 40 నిమిషాల వరుస గేమ్‌లో 21-13, 21-17 తేడాతో ఓడించాడు. రెండు నెలల తర్వాత అతడు టూర్‌లో తన తొలి సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. లక్ష్య ఈ మ్యాచ్ ప్రారంభంలో ఆధిపత్యం చెలాయించాడు. తన దూకుడు ఆటతో ర్యాలీలను శాసిస్తూ ప్రారంభ ఆటను 21-13తో సునాయాసంగా ముగించాడు. కానీ రెండవ గేమ్ ఆట మధ్యలో విరామం కావడానికి ముందు స్కోర్లు 9-9తో సమమయ్యాయి. ఆ తర్వాత అతడు వరుసగా 6 పాయింట్లు గెలుచుకుని భారీ ఆధిక్యాన్ని సంపాదించాడు. అయితే, లోహ్ తన ఆశలను కోల్పోకుండా, కొన్ని కఠినమైన పాయింట్లను సాధించి 17-18 వద్ద లోటును ఒకే పాయింట్‌కు తగ్గించాడు. కానీ ఆ తర్వాత లక్ష్య మళ్లీ ఊపును మార్చుకుని చివరి మూడు పాయింట్లను లాక్కొని మ్యాచ్‌ను గెలిచాడు. ప్రస్తుతం వరల్డ్ టూర్ ర్యాంకింగ్స్‌లో 13వస్థానంలో ఉన్న లక్ష్య ఈ ఫలితంద్వారా కొన్ని స్థానాలు ఎదగడానికి సహాయ పడుతుంది. లక్ష్య 3-2 తేడాతో హెడ్ టు హెడ్ ఆధిక్యంలో ఉన్నాడు. కాగా తదుపరి ఈ నెల 15న జరిగే సెమీఫైనల్‌లో హోమ్ ఫేవరెట్ కెంటా నిషిమోటోతో తలపడతాడు, ఇది ఇద్దరు ఆటగాళ్ల మధ్య ఆరవ సమావేశం అవుతుంది.

# ఈక్విటీ సూచీలకు బీహార్ ఎన్నికల జోష్
## లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

వాణిజ్యం



**ముంబయి, నవంబరు 14:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించడంతో ఈక్విటీ సూచీలు లాభాలతో ముగిశాయి. ఓట్ల లెక్కింపు రోజంతా కొనసాగడంతో, సూచీలు తీవ్రమైన ఒడుదొడుకులకు లోనయ్యాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 84.11 పాయింట్లు లాభపడి 84,562.78 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 30.90 పాయింట్లు పెరిగి 25,910.05 వద్ద ముగిసింది. ఉదయం ట్రేడింగ్ ప్రారంభమైనప్పుడు, బీహార్ ఎన్నికల ఫలితాలపై నెలకొన్న అనిశ్చితితో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ముందురోజు ముగింపు 84,478.67తో పోలిస్తే, సెన్సెక్స్ 84,060.14 వద్ద నష్టాలతో మొదలై, ఒక దశలో 400 పాయింట్లకు పైగా పడిపోయింది. ఎన్డీఏ భారీ మెజారిటీ సాధిస్తుందన్న అంచనాలు బలపడటంతో మార్కెట్లలో సానుకూల వాతావరణం ఏర్పడింది. రోజు కనిష్ఠ స్థాయి నుంచి సూచీ ఏకంగా 550 పాయింట్లకు పైగా పుంజుకుని లాభాల్లోకి మళ్లింది. భారత మార్కెట్లు ఈరోజు రోలర్‌కోస్టర్ సెషన్‌ను చవిచూశాయి. బెంచ్‌మార్క్ సూచీ నిఫ్టీ పదునైన కదలికలను ప్రదర్శించింది. మొదటి అర్ధభాగంలో కీలకమైన 26,000 స్థాయిని పరీక్షించినప్పటికీ, ఆ తర్వాత ఒత్తిడికి గురైందని మార్కెట్ నిపుణులు అంచనాలు వేసారు. రాజకీయంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన బీహార్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో రోజంతా మార్కెట్లలో అస్థిరత కొనసాగింది. రంగాలవారీగా చూస్తే మిశ్రమ స్పందన కనిపించింది. ఐటీ, ఆటో రంగాల్లో అమ్మకాల ఒత్తిడి నెలకొనగా, ఎఫ్ఎంసీజీ, బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాల షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. నిఫ్టీ బ్యాంక్ 135 పాయింట్లు, నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ 95 పాయింట్లు, నిఫ్టీ ఎఫ్ఎంసీజీ 317 పాయింట్లు లాభపడ్డాయి. మరోవైపు, నిఫ్టీ ఐటీ 378 పాయింట్లు, నిఫ్టీ ఆటో 143 పాయింట్లు నష్టపోయాయి. సెన్సెక్స్ షేర్లలో టాటా మోటార్స్, ఎటర్నల్, యాక్సిస్ బ్యాంక్, బీఈఎల్, ట్రెంట్, ఎస్‌బీఐ, సన్ ఫార్మా, బజాజ్ ఫైనాన్స్, అదానీ ఎయిర్‌పోర్ట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏషియన్ పెయింట్స్, ఐటీసీ, ఎన్టీపీసీ ప్రధాన లాభాల్లో నిలిచాయి. కాగా, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, టాటా మోటార్స్ పీవీ, ఐసీఐసీఐ బ్యాంక్, మారుతీ సుజుకీ, టెక్ మహీంద్రా నష్టాలను చవిచూశాయి. బ్రాడర్ మార్కెట్లలో నిఫ్టీ మిడ్ క్యాప్ 100 ఫ్లాట్‌గా ముగియగా, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 సూచీ 68 పాయింట్లు లాభపడింది. కరెన్సీ మార్కెట్‌లో, డాలర్‌తో రూపాయి మారకం విలువ పరిమిత శ్రేణిలోనే కదలాడింది. డాలర్ ఇండెక్స్ 99.20 వద్ద స్థిరంగా ఉండటంతో రూపాయికి స్పష్టమైన దిశానిర్దేశం లభించలేదు. అమెరికాలో షట్‌డౌన్ కారణంగా కీలక డేటా విడుదల కాకపోవడం, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల మిశ్రమ కార్యకలాపాలు, దేశీయ సంస్థల నిరంతర కొనుగోళ్ల కారణంగా రూపాయి ఒకేశ్రేణిలో కదలాడింది. ముడిచమురు ధరలు మళ్లీ పుంజుకుంటున్నాయి. డబ్ల్యూటీఐ ధర 60 డాలర్లపైన నిలదొక్కుకుంటే, రానున్న రోజుల్లో రూపాయిపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం రూపాయి 88.45-88.95 శ్రేణిలో కదలాడొచ్చని ఎల్‌కేపీ సెక్యూరిటీస్‌కు చెందిన జతిన్ త్రివేది విశ్లేషించారు.

## దిగివచ్చిన టోకు ధరల సూచీ, ద్రవ్యోల్బణం



**న్యూఢిల్లీ, నవంబరు 14:** టోకుధరలసూచీ ద్రవ్యోల్బణం అక్టోబరునెలలో మైనస్ 1.21శాతానికి దిగివచ్చింది. ఆహార ఉత్పత్తులు, పప్పుదినుసులు, కూరగాయల ధరలు దిగిరావడంతో ద్రవ్యోల్బణం మొత్తం దిగివచ్చింది. వీటికితోడు తక్కువ ఇంధన ధరలు,తయారీ రంగ ఉత్పత్తులధరలు తగ్గడం కూడా ఇందుకు తోడయింది. టోకుధరలసూచీ ద్రవ్యోల్బణం సెప్టెంబరులో 0.13శాతంగా ఉంది. గత ఏడాది అక్టోబరులో 2.75శాతంగా నమోదయింది. ముడి చమురు, సహజవాయువు, విద్యుత్, ఖనిజ వనరులు నూనెలు, తయారీరంగ బేసిక్ మెటల్స్ వంటి వాటిధరలు భారీగా దిగివచ్చాయి. టోకుధరల సూచీ ప్రకారం ఆహార ఉత్పత్తుల ధరలు అక్టోబరులో 8.31 శాతానికి చేరాయి. సెప్టెంబరులో 5.22శాతం ఉన్నవి అక్టోబరులో పెరిగాయి. ఉల్లిపాయలు, ఆలు గడ్డలు, కూరగాయలు, పప్పుదినుసులు వంటివి కొంత ధరలు తగ్గాయి. కూరగాయలు ధరలు అక్టో బరులో 34.97శాతంగా ఉన్నాయి.

సెప్టెంబరులో 24.41శాతం ఉంటే అక్టోబరులో 34.97శాతం గా ఉన్నాయి. పప్పుదినుసుల పరంగా 16.50 శాతం, ఆలుగడ్డలు, ఉల్లిపాయలపరంగా 39.88శాతం, 65.43శాతంగా ఉన్నాయి. ఇక తయారీ రంగ ఉత్పత్తులపరంగా 1.54శాతానికి దిగివచ్చింది. ఇంధనం విద్యుత్‌ల పరంగాచూస్తే ప్రతికూల ద్రవ్యోల్బణం ఉంది. 2.55 శాతంగా ఉంది. అంతకుముందునెలలో 2.58శాతం ఉంది. జిఎస్టీరేట్ల హేతుబద్ధీకరణ తర్వాతనే ద్రవ్యోల్బణం దిగివస్తోందని చెపుతున్నారు. రిటైల్, టోకు ధరల ద్రవ్యో ల్బణాలు తగ్గడంతో ఇపుడు ఆర్బీఐ వడ్డీరేట్లు తగ్గించాల్సిన తప్పనిసరి పరిస్థితులు అలుముకున్నాయి.

## క్షీణించిన విదేశీ కరెన్సీ ఖజానా

**ముంబయి, నవంబరు 14:** భారత విదేశీకరెన్సీ నిల్వల ఖజానా వరుసగా మూడో వారంలో కూడా స్వల్పంగా క్షీణించింది. 2.699 బిలియన్ డాలర్లు తగ్గి 687.034 బిలియన్ డాలర్లకు చేరింది. ఈనెల ఏడో తేదీతో ముగిసిన వారానికి సంబంధించి ఆర్బీఐ ఫారెక్స్ నివేదిక విడుదల చేసింది. అంతకుముందు వారంలోనే 5.623 బిలియన్ డాలర్లుక్షీణించి 689.733 బిలియన్ డాలర్లకు చేరింది. ప్రస్తుత వారంలోకూడా అదే తీరు కనిపించింది. విదేశీ కరెన్సీ ఆస్తుల పరంగా 2.454 బిలియన్ డాలర్లు క్షీణించి 562.137 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. విదేశీ కరెన్సీ ఆస్తుల విలువలంటే విదేశీ కరెన్సీలు యూరో, పౌండ్, యెన్ వంటివి అమెరికా డాలర్లతో మారకం విలువలను గమనిస్తారు. ఇక బంగారం నిల్వలు కూడా 195 మిలియన్ డాలర్లు క్షీణించి 101.531 బిలియన్ డాలర్లకు చేరింది. అలాగే స్పెషల్ డ్రాయింగ్‌రైట్స్ (ఎస్‌డిఆర్)కూడా 51 మిలియన్ డాలర్లు క్షీణించి 18.594 బిలియన్ డాలర్లకు చేరింది. ఐఎంఎఫ్‌వద్ద భారత్ రిజర్వు స్థాయి స్థిరంగా 4.772 బిలియన్ డాలర్లవద్దనే కొనసాగిందని ఆర్బీఐ వెల్లడించింది.




## టోల్‌ప్లాజా రోడ్డు కేసులో అనిల్ అంబానికి మరోసారి ఇడి సమన్లు



**న్యూఢిల్లీ,నవంబరు 14:**ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు రిలయన్స్‌గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానికి మరోసారి సమన్లు జారీచేసారు. ఈనెల 17వ తేదీ ఫెమా కేసుకు సంబంధించి మళ్లీ ఈడీ అధికారులముందు హాజరుకావాలని ఆదేశించారు. వాస్తవానికి శుక్రవారం ఆయన హాజరుకావాల్సి ఉండగా ఈడీ కార్యాలయానికి వెళ్లలేకపోయారు. అయితే వర్చువల్‌గా వాంగ్మూలం ఇస్తామన్న అనిల్ అభ్యర్థనను ఈడీ తిరస్కరించింది. 66 ఏళ్ల అనిల్ అంబాని ఈడీ దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని చెపుతున్నారు. విదేశీ కరెన్సీ నిర్వహణ చట్టం పరిధిలో ఆయన నిధులు దుర్వినియోగం చేసారన్న అభియోగాలు ఎదుర్కొంటున్నారు. జైపూర్ రీన్‌గస్ హైవేప్రాజెక్టుకు సంబంధించి ఈ దర్యాప్తు సాగుతోంది. అంతకుముందు ఈడి ఈకేసులో 7500 కోట్ల విలువైన అనిల్ అంబాని ఆస్తులును జప్తుచేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టంపరిదిలోజప్తుచేసింది. రిలయన్స్ ఇన్‌ఫ్రా ఈ ప్రాజెక్టులో 40 కోట్లు నిధులు బదలాయించిందన్న ఆరోపణలతో ఉంది. నిధులు సూరత్ కేంద్రంగా ఉన్న డొల్లకంపెనీలకు బదలాయించి ఆపై దుబాయికి వెళ్లాయి. ఈ దర్యాప్తులోనే అంతర్జాతీయంగా హవాలా నెట్‌వర్క్ 600 కోట్లకుపైగా మళ్లింపు జరిగిందని ఆరోపణలునానయి. వివిధ వ్యక్తులను అరెస్టు చేసిన ఈడీ వారినుంచి సాక్ష్యాలు సేకరించింది. ఈ ఫెమాకేసు 15 ఏళ్లనాటిది. ఈ అంశం ఒక రోడునడ కాంట్రాక్టరుకు చెందినదిగా తెలుస్తోంది. 2010లో రిలయన్స్ ఇన్‌ఫ్రా ఇపిసి కింద జెఆర్‌టోల్‌రోడ్డు నిర్మాణానికి కాంట్రాక్టుపొందింది. దేశీయ కాంట్రాక్టు, ఎలాంటి విదేశీ కరెన్సీ నిధులు ఇందులోలేవు. జెఆర్‌టోల్‌రోడ్డు 2021 కే పూర్తి అయింది. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాతోనే ఉంది. రిలయన్స్ ఇన్‌ఫ్రాలో అంబాని బోర్డుసభ్యుడు కూడా కాదు. 15 ఏళ్లపాటు కంపెనీలో ఉన్నా ఆయన నాన్‌ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గామాత్రమే ఉన్నారు. 17వేల కోట్ల బ్యాంకు మోసాలకు సంబంధించి ముందు ఒకసారి ఈడీ ముందుకు హాజరయిన సంగతి తెలిసిందే.

## వెయ్యిలోపు ఉత్పత్తులపై ఫ్లిప్‌కార్ట్‌కు జీరో కమిషన్




**ముంబయి, నవంబరు 14:** ఈకామర్స్ రెండో అతిపెద్దసంస్థ ఫ్లిప్‌కార్ట్ సెల్లర్ రేట్‌కార్డ్‌ను సవ రించింది. మరిన్ని ఉత్పత్తులను తమ ప్లాట్ ఫామ్‌పైకి తెచ్చేందుకుగాను వెయ్యి రూపాయల విలువలోపు ఉన్న ఉత్పత్తులకు ఎలాంటి కమిషన్ తీసుకోవడంలేదని ప్రకటించింది. 1000 లోపు ఉత్పత్తులపై జీరోకమిషన్ విధానం అమలుచేస్తామని ఫ్లిప్‌కార్ట్ వెల్లడించింది. అంతేకాకుండా వ్యయ నిర్మాణక్రమాన్ని కూడా మరింత సరళీకృతం చేస్తామని, చిన్న మధ్యతరహా పరిశ్రమలు తమ ఉత్పత్తులను మరిన్ని ఈ ప్లాట్ ఫామ్‌పైకి తెచ్చుకునేదిశగా ఈ ఏర్పాట్లు చేసినట్లు సంస్థ ప్రక టించింది. తన పరిధిలోని షాప్సీ విభాగానికి కూడా ఈ సడలింపులు వర్తిస్తాయని వెల్ల డించింది. అన్ని శ్రేణుల్లోని ధరల ఉత్పత్తులకు వెయ్యిలోపు వాటికి హైపర్ వాల్యూ సెగ్మెంట్‌లో కూడా వీటిని పరిగణన లోనికి తీసుకుని విక్రేతలకు సడలింపులు ఇచ్చినట్లుతేలింది. ఈ విధానం వల్ల ఇటు బయ్య ర్లు, ఇటుఉత్పత్తిదారులకు కూడా ఎంతోమేలు జరుగుతుందని, 30శాతం వరకూ ఆదా అవు తుందని ఫ్లిప్‌కార్ట్ సీనియర్ ఉపాధ్యక్షుడు సాకైత్ చౌదరి తెలిపారు.

## ఇన్ఫీ బైబాక్ రిటైల్ ఇన్వెస్టర్లకు పండగే..




**బెంగళూరు, నవంబరు 14:** దేశంలోని రెండో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ ఇన్ఫోసిస్ ప్రకటించిన రూ. 18,000 కోట్ల షేర్ బైబ్యాక్ రికార్డుతేదీ తేదీ క్రమంలో ఇన్ఫోసిస్ షేరు నష్టాల్లోకి వెళ్లింది. ఇన్ఫీఒక్కో షేరుకు 18 శాతం మేర అధికంగా చెల్లించి రూ.1800చొప్పున కొనుగోలు చేస్తోంది. ఇన్ఫోసిస్ చరిత్రలోనే అతిపెద్ద షేర్ బైబ్యాక్ కావడంతో ఇన్వెస్టర్లు ఎలాంటి వ్యూహాన్ని అనుసరించాలనే దానిపై నిపుణులు కీలక సూచనలు చేశారు. ఇన్ఫోసిస్ బైబ్యాక్ కోసం నవంబర్ 14ను రికార్డ్ తేదీగా నిర్ణయించారు. అంటే టిప్లస్‌వన్ సెటిల్‌మెంట్ నిబంధన ప్రకారం నవంబర్ 13 లోపు కొనుగోలు చేసిన వారికి మాత్రమే ఈ బైబ్యాక్ ఆఫర్‌లో పాల్గొనడానికి అర్హత ఉంటుంది. నవంబర్ 14 లేదా ఆ తర్వాత కొనుగోలు చేసిన షేర్లు బైబ్యాక్‌కు అర్హత ఉండదు. మొత్తం రూ.18,000 కోట్లు విలువైన 10 కోట్ల షేర్లను ఒక్కో షేరుకు రూ. 1,800 చొప్పున వెచ్చించి కొనుగోలు చేస్తోంది. ప్రస్తుత మార్కెట్ ధరపై సుమారు 18 శాతం అధికంగా చెల్లిస్తోంది. ఈ బైబ్యాక్ అనేది టెండర్ ఆఫర్ పద్ధతిలో జరుగుతుంది. అర్హులైన వాటాదారులు తమ షేర్లను కంపెనీకి విక్రయించడానికి అవకాశం ఉంటుంది. బైబ్యాక్ షేర్లలో 15 శాతం రిటైల్ ఇన్వెస్టర్లు అంటే రూ.2 లక్షల కంటే తక్కువ విలువైన షేర్లు ఉన్నవారి కోసం రిజర్వ్ చేశారు. రిటైల్ ఇన్వెస్టర్లలకు యాక్సెప్టెన్సీ నిష్పత్తి, ఇతర కేటగిరీల కంటే ఎక్కువగా ఉంటుంది. ప్రమోటర్ల నాన్‌పార్టిసిపేషన్. నందన్ నీలేకని, నారాయణ మూర్తి, సుధామూర్తి వంటి ప్రమోటర్లు ఈ బైబ్యాక్‌లో పాల్గొనకూడదని నిర్ణయించుకున్నారు. దీని వల్ల కూడా రిటైల్ ఇన్వెస్టర్ల యాక్సెప్టెన్సీ నిష్పత్తి మెరుగ్గా ఉండే అవకాశం ఉంది. బైబ్యాక్ ధర మార్కెట్ ధర కంటే 18 శాతం అధికంగా ఉండటం వలన బైబ్యాక్‌లో అంగీకరించిన షేర్ల వరకు రిటైల్ ఇన్వెస్టర్లకు తక్షణ ప్రీమియం లభిస్తుంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.